ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 132 పేజీలు: 12 వెల: 6.50



మోడీ సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు 5లో

షేక్ హసీనాతో సోనియా కుటుంబం భేటీ


## 13 నుంచి మళ్లీ స్కూళ్లు

**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈనెల 13న పాఠశాలల్ని పునఃప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం వేసవి సెలవులు ఈ నెల 11న ముగుస్తాయి.ఈ నెల 12వ తేదీనే పాఠశాలలు తిరిగి తెరుచుకోవాల్సి ఉంది. సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెసులుబాటు కల్పించాలని ఉపాధ్యాయసంఘాలు కోరాయి. దీంతో తేదీని పొడిగిస్తూ పాఠశాల విద్యాశాఖ విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని పాఠశా లల సెలవు తేదిల్లో మార్పు చేసింది.గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభమవుతాయి.ఈ ఉత్తర్వులు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు వర్తిస్తాయి.




## సిఐడి 'సిట్' కార్యాలయం సీజ్

### ఫైబర్ నెట్, బెవరేజెస్ కూడా పోలీసులు స్వాధీనం

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శివారు తాడేపల్లిలోని ఎపి సిఐడి సిట్ కార్యాలయం మూతపడింది.ఈ కార్యాలయాన్ని ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాలను అనుసరించి పోలీసులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. విలువైన డాక్యుమెంట్లు తరలిపోకుండా కార్యాలయాన్ని సీజ్ చేసారు.ప్రభుత్వం మారుతున్న సమయంలో కార్యాలయంలోని డాక్యుమెంట్లు భద్రత,కీలక అంశాల గోప్యత తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ శాఖకు, కార్యాలయానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు,ముఖ్య కార్యదర్శులకు.విభాగాదిపతి కార్యాలయంలోని కీలక డాక్యుమెంటు,కంప్యూటర్ డిస్కులు భద్రపర్చాలని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదేశాలు జారీ చేసారు.గతంలో స్కిల్ డెవలప్‌మెంటు కేసులో అప్పటి విపక్షనేతగా ఉన్న చంద్రబాబునాయుడిని ఇదే కార్యాలయంలో సిఐడి విచారించింది.ఎన్నికలకు ముందు సిఐడి కార్యాలయం వద్ద కొన్ని డాక్యుమెంట్లను దగ్ధం చేసారు.దాంతో ఈ ఘటనలో హెరిటేజ్‌కు చెందిన కీలక డాక్యుమెంట్లును తగలబెట్టారనే అభియోగాలు వచ్చాయి.చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసారనే అభియోగాలున్న ఇంటిజెన్స్ మాజీ చీఫ్ ఆంజనేయులు, ఐపీఎస్ కొల్లిరఘురామిరెడ్డి,స్కిల్ కేసులో కీలకంగావ్యవహరించిన సంజయ్‌లపై చర్యలను ఇప్పటికే ప్రభుత్వం తీసు >>2


సోమవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్

# దేశంలో అదనంగా 3 కోట్ల పక్కా ఇళ్లు

## కొత్త కేబినెట్ ఆమోదం

### కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాగా 1,39,751 కోట్లు విడుదల

### ప్రధాని మోడీ 3.0 మంత్రివర్గం తొలి భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాన మంత్రిగా మూడోసారి పాలనపగ్గాలు చేపట్టిన తర్వాత తొలిఫైలు పిఎంకిసాన్ సమ్మాన్‌నిధిపై సంతకం చేసిన మోడీ అనంతరం మొట్టమొదటి కేబినెట్‌సమావేశం నిర్వహించారు. 20 వేల కోట్లరూపాయలు 18వ విడత పిఎంకిసాన్‌కింద రైతులకు చెల్లించేందుకు విడుదలచేసారు. తర్వాత జరిగిన కేబినెట్ సమీక్షలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద అదనంగా మూడుకోట్లగ్రామీణ,పట్టణస్థాయిలో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. అందుబాటులో పక్కా గృహాలను సామాన్య ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యంగా మోడీ చెప్పారు. అర్హత కలిగిన కుటుంబాలు పెరుగుతున్నందున అదనంగా మరో మూడు కోట్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రికి లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఉన్న నివాసంలో తొలికేబినెట్ భేటీ జరిగింది. 2015-16 నుంచి కేంద్రం పక్కాగృహనిర్మాణ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. అర్హత కలిగిన పట్టణ గ్రామీణ కుటుంబాలకు ఇళ్లను నిర్మించి కనీసవసతులు వారికికల్పించే లక్ష్యంతో ఈపథకం >>2

## 'పిఎం కిసాన్ నిధి'పై మోడీ తొలి సంతకం

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ తొలిసంతకం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలు పెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్‌నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది.

'మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంది' అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి,కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంది' అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు.


ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మోడీ

## కిషన్‌రెడ్డికి బొగ్గు గనులు, రామ్మోహన్‌కు పౌరవిమానయానం 2లో

### కొత్త మంత్రులకు శాఖలు కేటాయించిన మోడీ


రాజ్‌నాథ్ రక్షణ మంత్రి


అమిత్‌షా కేంద్ర హోం శాఖ


నిర్మల కేంద్ర ఆర్థిక శాఖ


గడ్కరీ కేంద్ర రోడ్డు, రవాణ


జయశంకర్ విదేశీ వ్యవహారాలు

**సీనియర్స్‌కు మళ్లీ అవే!**

కొందరికి మారిన శాఖలు 6లో

## జులై 10న 13 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన రోజుల వ్యవధిలోనే మరోసారి ఎలక్షన్‌కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జులై 10న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 10 చోట్ల ఎమ్మెల్యేల రాజీనామాలు, మూడు చోట్ల ప్రజాప్రతినిధుల మృతితో బైపోల్స్ అనివార్యమయ్యాయి. జులై 15 లోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉందని ఇసి వెల్లడించింది.

రుపౌలీ, రాయ్‌గంజ్, రాణాఘాట్‌దక్షిణ, బాగ్దా, మానిక్‌తలా, విక్రవాండీ, అమర్‌వాడా, బద్రీనాథ్, మంగ్లౌర్, జలంధర్ వెస్ట్, డెహ్రా హామీర్‌పుర్, నాలాగఢ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మానిల్‌తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతిచెందగా మిగతా చోట్ల రాజీనామా చేశారు. నోటిఫికేషన్ విడుదల: జూన్ 14. నామినేషన్లకు చివరి తేదీ జూన్ 21. నామినేషన్ల పరిశీలనః జూన్ 24. ఉపసంహరణ గడువు జూన్ 26. పోలింగ్ తేదీ జులై 10. ఓట్ల లెక్కింపు జులై 13.

# కేబినెట్‌లో జనసేనకు ఎన్ని?

### పవన్‌తో పాటు నాదెండ్ల, మండలి, కొణతాలకు అవకాశం!

### బిజెపి నుంచి సుజనా చౌదరి/ సత్యకుమార్‌కు బెర్తులు!

### టిడిపి నుంచి సీనియర్ నేతలు అచ్చెన్న, గోరంట్లతో పాటు 18 మంది కొత్తవారు!





**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గం ఏర్పాటుపై టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కసరత్తు ప్రారంభించారు.మంత్రి వర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్ ,సినిమాటోగ్రఫి మంత్రిత్వశాఖలతో పాటు ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తారనే కథనాలు బలీయంగా ప్రచారంలో ఉన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగాను, పవన్ ఉపముఖ్యమంత్రిగాను మంత్రి వర్గంలో ఉంటే మంత్రివర్గంలో మరో 24మందికి అవకాశం ఉంది. మిగిలిన పదవుల్లో టిడిపితో పాటుగా జనసేన,బిజెపిలకు అవకాశం కల్పించాల్సిన నేపథ్యంలో నేపథ్యంతో చంద్రబాబు ఆయా పార్టీల నాయకత్వంతో చర్చిస్తూ, అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తూ కేబినెట్ కూర్పు చేయనున్నారు.

ప్రధాని మోడీ, కేంద్రమంత్రివర్గ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు సోమవారం నేరుగా విజయవాడ నగర సమీపంలోని ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. బుధవారం ఆయన విజయవాడ (గన్నవరం) >>6



## రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

### నిరంతరం పర్యవేక్షిస్తున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు

### కేసరపల్లి ఐటి పార్కువద్ద అతిపెద్ద బహిరంగ సభ

### రానున్న ప్రధాని మోడీ, పలు రాష్ట్రాల సిఎంలు

**గన్నవరం(కృష్ణా), జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ తగు సూచనలిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి,జనసేన, బిజేపికూటమి ఎన్నడూ లేని రీతిలో క్లీన్‌స్వీప్ చేసి భారీమెజార్టీ సీట్లు సాధించటంతోపాటు, ప్రత్యర్థులకు ప్రతిపక్షహోదా కూడా లేకుండాచేసింది. ఈమేరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాల్గవ సారి ఈనెల 12న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందు >>2

## నెల్లూరు మేయర్ వైఎస్సార్సీకి రాజీనామా


సోమవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతున్న మేయర్ దంపతులు

**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 10,ప్రభాతవార్త:** నెల్లూరు నగరమేయర్ పొట్లూరి స్రవంతి,ఆమె భర్త జయవర్ధన్‌లు సోమవారం ఉదయం మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైయస్సార్సీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్న, కార్పొరేటర్ టికెట్‌ను ఇచ్చి,మా గెలుపుకోసం ఏకగ్రీవం చేసేందుకు రూరల్ శాసన >>2


అమరావతిలో పనుల కోసం తెప్పించిన జెసిబిలు

# ఊపిరి పోసుకుంటున్న అమరావతి

- మళ్లీ ప్రారంభమైన పనులు
- వంద జెసిబిలు, ప్రొక్లైన్లతో జోరుగా పనులు
- రాయిపూడి వద్ద రిజర్వాయర్ నిర్మాణం
- 2 వేల విద్యుత్ దీపాలు ఏర్పాటు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

అయిదేళ్ల పాటు మరుగున పడిపోయిన అమరావతి రాజధాని పనులు మళ్లీ ఊపందుకున్నాయి. గత ప్రభుత్వం నిర్ణయంతో చెట్లు, ముళ్ల కంపలు, పొదలతో ఎందుకూ పనికిరాని ప్రాంతంగా మారిన అమరావతి ప్రస్తుతం రాజధానిగా అలరారేందుకు ముస్తాబు అవుతోంది. గత రెండు రోజులుగా ఉన్నతాధికారులు ఈ ప్రాంతానికి తరలివచ్చి పర్యవేక్షించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ పర్యవేక్షణలో అమరావతి ప్రాంత అభివృద్ధి కమిటీ (సిఆర్‌డిఏ) కమిషనర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. వంద జెసిబిలు, ప్రొక్లైన్లను రప్పించి రేయింబవళ్లు ముళ్లకంపలు, పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. సగంలో నిలిచియిన భవనాల ఆవరణలో గత నాలుగేళ్లలో చెట్లు, ముళ్లపొదలు నిండిపోయాయి. ఒకపక్క వీటిని తొలగించే పనులు చేస్తూనే మరోపక్క అమరావతి నీటి అవసరాల కోసం రాయిపూడి వద్ద 10 ఎంఎల్‌డి రిజర్వాయర్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఉండవల్లి నుంచి వెంకటాయపాలెం వరకు కరకట్ట రోడ్డును వెడల్పు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. సుమారు రెండు వేల విద్యుత్ దీపాలు గతంలో ఏర్పాటుచేయగా ఈ నాలుగేళ్లలో అవి పనిచేయకుండా పోయాయి. దీనితో అన్ని స్థంబాలకు దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు విరజిమ్మేలా >>6


జెసిబిలతో ముళ్లకంపలను తొలగిస్తున్న దృశ్యం

## సిఎం హోదాలో రేపు తిరుమలకు చంద్రబాబు

**తిరుమల,జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రిగా బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయనున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం (రేపు) సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం కులదైవమ్, ఇష్టదైవమ్ అయిన కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. బుధవారం సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు రానున్న చంద్రబాబు ఆ రాత్రికి ఇక్కడే బసచేస్తారు.గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబసభ్యులతో కలసి వెంకన్నను దర్శించుకోనున్నారు. తిరుమల దేవుని దర్శనం అనంతరం ఇక్కడ నుండి ఆయన లాంఛనంగా పాలన మొదలు పెట్టడం ఆనవాయితీ. అదే సంప్రదాయాన్ని ఆయన పాటిస్తున్నారు. సిఎం హోదాలో తిరుమలకు రానుండటంతో అటు టిటిడి అధికారులు ఇటు తిరుపతి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో తలమునకలైంది.



సోమవారం అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

# నూకాంబికను దర్శించుకున్న పవన్

**అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కల్యాణ్ సోమవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పార్టీ అధికారం లోకి వస్తే అమ్మవారిని దర్శించుకుంటానని అనకాపల్లి రోడ్‌షోలో చెప్పిన మాట ప్రకారం పవన్ కల్యాణ్ నూకాంబికను దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. కాగా ఆయన అనకాపల్లి పర్యటన సమాచారాన్ని ఎంతో గోప్యంగా ఉంచారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పార్టీ నేతలకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. దీంతో చాలా మందికి ఆయన రాక సమాచారం తెలియలేదు. కొద్ది మందికి మాత్రం విషయంతెలిసి ఆలయానికి చేరుకున్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర బిసి సాధికారక సమితి, కన్వీనర్ మళ్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు విషయం తెలుసుకుని హుటాహుటిన ఆలయానికి తరలివచ్చారు. పవన్‌కు సాదరంగా స్వాగతంపలికారు. దుశ్శాలువాకప్పి ఘనంగాసత్కరించారు. అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు. శ్రీనూకాంబికను దర్శించుకున్న వెంటనే పవన్ కల్యాణ్ ప్రత్యేక వాహనంలో వైజాగ్‌వెళ్లారు. అక్కడినుంచి ప్రత్యేకవిమానంలో పిఠాపురంవెళ్తానని సమాచారం.

# 3 కోట్ల పక్కా ఇళ్లు

>> అమలవుతోంది. గడిచిన దశాబ్దకాలంగా 4.21 కోట్ల పక్కాగృహాలను నిర్మించామని, వివిధ పథకాలకింద వీటిని నిర్మించి పంపిణీచేసినట్లు గృహనిర్మాణశాఖ వెల్లడించింది. ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకింద నిర్మించే ఇంటికి ఎల్పీజీ కనెక్షన్లు, విద్యుత్, ఇంటివద్దనే టాయిలెట్లు వంటి అన్ని వసతులతో నిర్మిసున్నారు. అలాగే కేంద్రం రాష్ట్రాలకు పన్నుల్లో వాటాగా కొత్తప్రభుత్వం 1,39,750 కోట్లరూపాయలు విడుదలచేసింది. 2024-25 తాత్కాలిక బడ్జెట్‌లో 12,19,783 కోట్లరూపాయలు విడుదలచేసారు.
ఈ మొత్తంతో 2024 జూన్ పదో తేదీనాటికి మొత్తం 2,79,500 కోట్లు విడుదలచేసినట్లయింది ఆర్థికశాఖ వివరించింది. ఈ పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు 5655.72 కోట్లు, అరుణాచల్‌ప్రదేశ్‌కు 2455.44 కోట్లు, అస్సాంకు 4371.38, బీహార్‌కు 14,056.12కోట్లు ఛత్తీస్‌ఘర్‌కు 4761.309 కోట్లు, గోవాకు 539.42కోట్లు, గుజరాత్‌కు 4860.56 కోట్లు, హర్యానాకు 1527.48 కోట్లు, హిమాచల్‌కు 1159.92 కోట్లు, జార్ఖండ్‌కు 4621.58 కోట్లు, కర్నాటకకు 5096.72క ఓట్లు, కేరళకు 2690.20 కోట్లు, మధ్యప్రదేశ్‌కు 10970.44 కోట్లు, మహారాష్ట్రకు 8828.08 కోట్లు, మణిపూర్‌కు 1000.60 కోట్లు, మేఘాలయకు 1071.99=0కోట్లు, మిజోరమ్‌కు 698.78 కోట్లు, నాగాలాండ్‌కు 795.20 కోట్లు, ఒడిశాకు 6327.92 కోట్లు, పంజాబ్‌కు 2525.32 కోట్లు, రాజస్థాన్‌కు 8421.32కోట్లు, సిక్కింకు 542.22 కోట్లు, తమిళనాడుకు 5700.44 కోట్లు, తెలంగాణకు 2937.58 కోట్లు, త్రిపురకు 989.44కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 50,069.88 కోట్లు, ఉత్తరాఖండ్‌కు 1562.44కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు 10,513.46 కోట్లు విడుదలచేసారు. మొత్తం 139750.92 కోట్లు రూపాయలు విడుదలచేసినట్లుకేంద్రం ప్రకటించింది.

# కిషన్‌రెడ్డికి బొగ్గుగనులు, రామ్మోహన్‌కు పౌర విమానయానం

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి దేశప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ సోమవారం ప్రధాని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు పిఎంఒ సిబ్బందితో సమావేశం అయిన మోడీ తదనంతరం మొట్టమొదటి కేబినెట్ సమావేశం నిర్వహించారు. రైతులకు ఇచ్చే 18వ విడత పిఎం కిసాన్ నిధులను విడుదలచేసే ఫైలుపై సంతకం చేసారు. ఆ తర్వాత కేబినెట్ పోర్టుఫోలియోలు, మార్పులుచేర్పులు కూర్పులు వంటివాటిపై విస్తృత చర్చలు జరిగిన తర్వాత సీనియర్లు పాత కేబినెట్‌లో పనిచేసిన మంత్రులకు ఈ కేబినెట్‌లో కూడా అవే మంత్రిత్వ శాఖలను కేటాయించారు. పాతమంత్రులు ప్రాతినిధ్యం వహించిన శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రధానంగా కేబినెట్‌లోన ంబర్‌టూగా వ్యవహరించిన అమిత్‌షాకు మళ్లీ అదేశాఖనుకేటాయించారు. పాత కేబినెట్‌లో ఉన్న శాఖల మంత్రుల వివరాలిలా ఉన్నాయి.

| | |
|---|---|
| నరేంద్ర దామోదర్‌దాస్‌మోడీ | ప్రధానమంత్రి, వ్యక్తిత్వ నియామకాలు, ప్రజాఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధనశాఖ, అంతరిక్ష వ్యవహారాలు, అన్ని కీలక పాలసీ అంశాలు, మంత్రులకు కేటాయించని ఇతర పోర్టుఫోలియోలు |
| అమిత్‌షా | హోంశాఖ |
| రాజ్‌నాథ్‌సింగ్ | రక్షణశాఖ |
| నిర్మలా సీతారామన్ | ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలశాఖ |
| ధర్మేంద్రప్రధాన్ | విద్యాశాఖ |
| ఎస్.జైశంకర్ | విదేశాంగ శాఖ |
| నితిన్‌జైరామ్ గడ్కరీ | రోడ్డురవాణా హైవేలు మంత్రిత్వశాఖ |
| జగత్‌ప్రకాష్ నడ్డా | వైద్య ఆరోగ్యశాఖ |
| శివరాజ్‌సింగ్ చౌహాన్ | వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి |
| మనోహర్‌లాల్‌ఖట్టర్ | విద్యుత్, గృహనిర్మాణం పట్టణాభివృద్ధిశాఖ, |
| పియూష్ వేద్‌ప్రకాష్ గోయల్ | వాణిజ్య మంత్రిత్వశాఖ |
| అశ్వినివైష్ణవ్ | రైల్వేలు, సమాచార ప్రసారాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలమంత్రి |
| భూపేంద్రయాదవ్ | పర్యావరణం |
| జితన్‌రామ్ మాంఝీ | సూక్ష్మమధ్యచిన్నతరహా పరిశ్రమలు |
| గజేంద్రసింగ్ శకావత్ | సాంస్కృతికం |
| చిరాగ్‌పాశ్వాన్ | ఆహారశుద్ధిపరిశ్రమశాఖ |
| శరబానందసోనోవాల్ | ఓడరేవులు, షిప్పింగ్ |
| కింజరాపు రామ్మోహన్‌నాయుడు | పౌరవిమానయానశాఖ |
| కిరణ్ రిజిజు | పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ వ్యవహారాలు |
| హర్‌దీప్‌సింగ్ పూరి | పెట్రోలియం శాఖ |
| సిఆర్‌పాటిల్ | జలశక్తి |
| మన్సుక్ మాండవీయ | కార్మికశాఖ, |
| హెచ్‌డి కుమారస్వామి(జెడిఎస్) | భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ |
| రాజీవ్‌రంజన్‌సింగ్ | పంచాయతీరాజ్, మత్స్య, పశుసంర్ధక, డైయిరీ పరిశ్రమలు |
| డాక్టర్ వీరేంద్రకుమాం | సామాజికన్యాయం, సాధికారత శాఖలు |
| ప్రహ్లాద్‌జోషి | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్‌శాఖ |
| జువల్ ఓరామ్ | గిరిజన వ్యవహారాలు |
| గిరిరాజ్‌సింగ్ | చేనేత వస్త్రపరిశ్రమ |
| జ్యోతిరాదిత్య సింధియా | కమ్యూనికేషన్స్, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిశాఖ |
| అన్నపూర్ణాదేవి | మహిళా శిశు అభివృద్ధిశాఖ |
| జి.కిషన్‌రెడ్డి | బొగ్గు, గనులశాఖ మంత్రి |
| **సహాయ మంత్రులు స్వతంత్ర ప్రతిపత్తి** | |
| డాక్టర్ జితేంద్రసింగ్ | సైన్స్ టెక్నాలజీ, ఎర్త్‌సైన్స్, పిఎంఒ, పింఛన్లు, ప్రజాఫిర్యాదులు అణు ఇంధనశాఖ, అంతరిక్ష పరిశోధన వ్యవహారాలు |
| రావ్ ఇంద్రజీత్‌సింగ్ | అర్థగణాంకశాఖ, పథక అమలు కార్యాచరణశాఖలు |
| అర్జున్‌రామ్ మేఘవాల్ | కేంద్ర న్యాయశాఖ, పార్లమెంటరీ వ్యవహారాలు |
| జాదవ్ ప్రతాప్‌రావ్ గణపతిరావ్ | ఆయుష్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ |
| జయంత్ చౌదరి | వృత్తినైపుణ్యం ఔత్సాహిక పారిశ్రామిక మంత్రిత్వశాఖ విద్యాశాఖలో సహాయ మంత్రి |
| **సహాయ మంత్రులు** | |
| జితిన్‌ప్రసాద | వాణిజ్యశాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖలు |
| శ్రీపాద్ యశోనాయక్ | విద్యుత్, సాంప్రదాయేతర ఇంధన వనరులశాఖ |
| పంకజ్ చౌదరి | ఆర్థికశాఖ |
| కృషన్‌పాల్ | సహకారశాఖ |
| రామ్‌దాస్ అథవాలే | సామాజిక న్యాయం, సాధికారత |
| రామ్‌నాథ్ ఠాకూర్ | వ్యవసాయం రైతు సంక్షేమం |
| నిత్యానంద్‌రాయ్ | హోంశాఖ |
| అనుప్రియ పటేల్ | ఆరోగ్య కుటుంబ సంక్షేమం రసాయనాలు ఎరువులు |
| వి.సోమన్న | జలశక్తి, రైల్వేలు |
| డా.చంద్రశేఖర్ పెమ్మసాని | గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖలు |
| ప్రొఫెసర్ ఎస్‌పి సింగ్ బాఘెల్ | మత్స్యపశుసంవర్ధకశాఖలు, డైయిరీ, పంచాయితీరాజ్ |
| సుశ్రీ శోభా కరాండ్లజే | ఎంఎస్‌ఎంఇశాఖ, కార్మిక ఉపాధి కల్పన |
| కీర్తివర్ధన్‌సింగ్ | పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ వ్యవహారాలు |
| బి.ఎల్.వర్మ | వినియోగ వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, సామాజిక న్యాయం, సాధికారత |
| శంతను ఠాకూర్ | ఓడరేవులు, షిప్పింగ్ జలవనరులు |
| సురేష్‌గోపి | పెట్రోలియం సహజవాయువు, పర్యాటకశాఖ |
| డా.ఎల్.మురుగన్ | సమాచార ప్రసారశాఖలు, పార్లమెంటరీ వ్యవహారాలు |
| అజయ్ తంటా | రోడ్డురవాణా, హైవేలు |
| బండి సంజయ్‌కుమార్ | హోంశాఖ సహాయ మంత్రి |
| కమలేష్ పాశ్వాన్ | గ్రామీణాభివృద్ధిశాఖ |
| భగీరథ్‌చౌదరి | వ్యవసాయం రైతు సంక్షేమం |
| సతీష్‌చంద్రదూబే | బొగ్గు, గనులశాఖ |
| సంజయ్‌సేథ్ | రక్షణశాఖ |
| రవ్‌నీత్‌సింగ్ | ఆహారశుద్ధి, రైల్వేలు |
| దుర్గాదాస్ ఉయికే | గిరిజన వ్యవహారాలు |
| రక్షా నిఖిల్ ఖడ్సే | యువజన వ్యవహారాలు క్రీడలు |
| సుకాంత మజుందార్ | విద్య, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి |
| సావిత్రి ఠాకూర్ | మహిళాశిశుసంక్షేమం అభివృద్ధి |
| తోకన్‌సాహు | గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాలు |
| రాజ్‌భూషణ్ చౌదరి | జలశక్తి |
| భూపతిరాజు శ్రీనివాస వర్మ | భారీపరిశ్రమలు, ఉక్కు శాఖ |
| హర్ష్‌మల్హోత్రా | కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డురవాణా, హైవేలు |
| నిముబాయ్‌జయంతిబాయ్ బంబానియా | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ |
| మురళీధర్ మహోల్ | సహకార, పౌరవిమానయానశాఖ |
| జార్జికురియన్ | మైనార్టీ వ్యవహారాలు, మత్స్యశాఖ, పశుసంవర్థక, డైయిరీ |
| పవిత్ర మార్గరీటా | విదేశాంగ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్ |



సోమవారం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు

# కార్యాలయం సీజ్

>> కుంది. వారిని అన్ని విధులకు దూరం పెట్టింది. మరో వైపు విజయవాడలోని ఎపి ఫైబరు ఆఫీస్‌ను విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులుందరికి బయటకు పంపించి ఆఫీస్‌ను సీజ్ చేసారు. ఫైబర్ నెట్ ఆఫీసులో ఇప్పటికే పోలీసులు సోదా చేసారు. పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ఎపి బెవరజెస్ కార్యాలయాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని బయటకు పంపించారు. వారంతా ఎక్కువ మంది జౌట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:10/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 487988
2nd Prize Rs.7000/- 07504
3rd Prize Rs.3500/-
00601 04713 18908 29087 31544
53076 55278 78663 84972 95720
4th Prize Rs.200/-
1065 1161 1432 1455 1719 2638 5104
5922 7313 9105
5th Prize Rs.100/-
2068 4016 5804 6497 6644 8199 8503
8563 9161 9414
6th Prize Rs.50/-
0005 1002 2084 3385 5885 6884 8423
0069 1145 2097 3416 5963 6942 8429
0123 1213 2098 3525 5991 7082 8783
0135 1343 2544 4013 6050 7116 8822
0348 1501 2623 4102 6124 7195 9095
0384 1511 2649 4109 6186 7349 9096
0410 1551 2813 4303 6272 7397 9181
0449 1612 2838 4321 6442 7472 9321
0519 1708 2926 4766 6456 7490 9538
0554 1807 3026 4883 6485 7825 9991
0662 1817 3080 5195 6532 7992
0665 1850 3096 5331 6571 8210
0791 1863 3136 5523 6641 8352
0812 1914 3265 5553 6709 8406
0824 2006 3282 5647 6808 8417

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 979712
2nd Prize Rs.7000/- 59281
3rd Prize Rs.3500/-
01159 01505 10409 19420 25715
36736 56412 60197 63018 76690
4th Prize Rs.200/-
1107 2561 3675 4491 5177 6210 6509
7486 8456 9443
5th Prize Rs.100/-
0989 1468 2025 2105 3979 5286 6508
6842 7951 9566
6th Prize Rs.50/-
0217 1257 3022 4977 6609 7901 9394
0232 1263 3088 5087 6684 7987 9410
0353 1800 3139 5101 6703 8023 9439
0464 1924 3299 5307 6825 8421 9680
0595 1949 3464 5532 6932 8534 9771
0721 1984 3481 5753 6936 8622 9823
0735 2214 3524 5902 6940 8635 9838
0752 2221 3551 6027 6979 8743 9842
0779 2305 3667 6144 7180 8843 9881
0806 2437 4100 6172 7198 8861 9963
0817 2536 4133 6207 7275 8878
0921 2541 4174 6243 7497 8884
1102 2619 4352 6296 7536 8956
1201 2630 4499 6378 7637 9063
1219 2923 4546 6393 7801 9186

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:10/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 455655
2nd Prize Rs.7000/- 88545
3rd Prize Rs.3500/-
04898 07598 09262 27255 40086
41657 53330 64525 71942 77070
4th Prize Rs.200/-
0703 0856 3178 5528 6263 6270 6430
6503 6717 6948
5th Prize Rs.100/-
2316 3417 5103 7004 7172 7877 8019
9009 9383 9800
6th Prize Rs.50/-
0179 2618 4254 5879 6998 8346 9267
0211 2637 4402 5967 7050 8348 9354
0292 2800 4419 5975 7106 8487 9454
0395 2846 4503 6030 7118 8754 9689
0399 3042 4564 6059 7470 8834 9752
0622 3379 4632 6236 7512 8865 9827
0717 3435 4651 6413 7522 8875 9841
0919 3464 4763 6591 7750 8986 9881
1149 3554 4880 6613 7811 9039 9904
1418 3560 4919 6638 7989 9077 9959
1473 3567 5356 6690 7996 9122
1714 3782 5464 6700 8026 9152
2415 3985 5519 6711 8064 9161
2610 4001 5630 6726 8179 9205
2616 4179 5709 6793 8328 9253

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 833864
2nd Prize Rs.7000/- 65425
3rd Prize Rs.3500/-
31367 35348 42873 43221 47614
54255 65924 79233 82729 84805
4th Prize Rs.200/-
0602 1974 3671 4472 4708 4751 5844
6110 6378 6477
5th Prize Rs.100/-
0830 1699 3500 4089 4185 4305 7273
7401 9132 9875
6th Prize Rs.50/-
0121 1803 3930 5535 6696 8068 9229
0218 1892 4201 5558 6805 8162 9362
0277 2056 4345 5580 6930 8195 9406
0312 2220 4499 5612 6941 8256 9467
0489 2229 4573 5723 6962 8486 9497
0504 2296 4644 5756 7180 8497 9656
0576 2534 4657 5896 7185 8543 9659
0596 2752 4739 6138 7238 8580 9695
0611 2797 4777 6205 7381 8589 9748
0668 3194 4819 6210 7432 8848 9874
1083 3249 4937 6266 7554 8859
1400 3280 5236 6335 7816 8949
1458 3372 5453 6433 7873 9044
1464 3578 5468 6497 8028 9065
1503 3656 5528 6624 8052 9185

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:10/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 261311
2nd Prize Rs.7000/- 33226
3rd Prize Rs.3500/-
08858 10514 11275 17704 18896
52643 55122 58708 80518 99273
4th Prize Rs.200/-
0923 1468 4361 4982 5099 5658 6278
6512 7382 8823
5th Prize Rs.100/-
0817 3061 3132 4922 5513 6035 6236
6776 8929 9545
6th Prize Rs.50/-
0024 1962 3574 4738 6636 7772 9233
0072 2142 3610 4899 6685 7912 9448
0172 2196 3725 5023 6769 7961 9490
0244 2248 3931 5231 6772 7990 9492
0526 2334 3987 5298 6963 8103 9528
0577 2521 4034 5551 7106 8215 9547
0801 2553 4056 5578 7173 8259 9635
0963 2798 4089 6020 7186 8561 9834
1013 2846 4150 6031 7331 8602 9878
1135 2871 4191 6033 7586 8731 9963
1146 3107 4209 6096 7631 8810
1201 3124 4256 6116 7663 8813
1728 3323 4426 6526 7672 8818
1833 3483 4430 6546 7692 8841
1955 3506 4687 6633 7765 9164

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 386534
2nd Prize Rs.7000/- 51140
3rd Prize Rs.3500/-
44856 47691 66401 73173 77751
79397 81237 83204 84691 88761
4th Prize Rs.200/-
0123 0250 0420 2673 2881 4522 4531
5807 6764 9401
5th Prize Rs.100/-
2273 2337 4651 4703 6563 8242 8277
8324 8505 8533
6th Prize Rs.50/-
0079 1470 2869 4213 5921 7194 9019
0112 1604 3026 4361 5930 7320 9231
0193 1920 3078 4485 5938 7439 9270
0219 1973 3283 4549 6156 7465 9288
0294 2113 3443 5008 6277 7762 9307
0335 2157 3454 5017 6357 7918 9358
0377 2370 3463 5175 6429 7950 9512
0437 2491 3573 5350 6458 8027 9601
0497 2553 3578 5424 6459 8087 9617
0625 2653 3643 5472 6460 8470 9883
0722 2681 3671 5540 6589 8484
0770 2711 3721 5553 6643 8602
0950 2767 3758 5767 6782 8609
1116 2813 4117 5828 6880 8708
1216 2853 4206 5894 6989 8995

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:10/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 116969
2nd Prize Rs.7000/- 27742
3rd Prize Rs.3500/-
14320 17916 25931 43035 53310
58270 62076 80994 83628 92555
4th Prize Rs.200/-
0281 1761 2898 3858 4018 5623 6159
6244 6309 9148
5th Prize Rs.100/-
0059 0189 0287 0806 1406 1475 1556
4914 7519 8673
6th Prize Rs.50/-
0084 2048 3797 5105 6601 7679 9279
0472 2080 3849 5245 6664 7805 9368
0572 2154 3879 5281 6681 7853 9401
0627 2186 3924 5334 6689 7860 9473
0774 2209 3941 5472 6762 7891 9534
0791 2219 4021 5488 6775 7929 9884
1241 2549 4171 5542 6861 8094 9918
1256 2845 4273 5577 7167 8101 9922
1292 2866 4296 5774 7168 8207 9974
1409 3050 4610 5922 7195 8238 9995
1455 3168 4871 6011 7268 8443
1538 3350 4909 6061 7283 8707
1722 3507 4923 6192 7292 8900
1934 3565 4974 6307 7315 8960
1955 3670 5002 6424 7357 9096

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 697382
2nd Prize Rs.7000/- 05489
3rd Prize Rs.3500/-
08178 17789 21919 39952 70083
83570 83657 85258 93615 98482
4th Prize Rs.200/-
0113 1090 2299 2568 3434 4952 5238
6211 7870 9521
5th Prize Rs.100/-
0815 2161 3226 4115 5275 5708 6183
7626 8201 8956
6th Prize Rs.50/-
0010 1142 2590 4297 5321 7173 8774
0087 1269 2685 4348 5439 7486 8804
0198 1400 2728 4387 5498 7680 8855
0210 1522 2761 4424 5542 7801 9122
0227 1526 2868 4474 5582 7973 9343
0293 1645 2902 4520 5795 8105 9472
0388 1783 3008 4567 5934 8106 9633
0397 1820 3117 4599 6212 8161 9659
0471 1858 3267 4772 6312 8400 9757
0567 1872 3525 4935 6874 8414 9963
0576 1940 3646 5068 7041 8509
0685 1970 3820 5136 7128 8638
0750 2000 3861 5228 7133 8639
0915 2280 4197 5252 7151 8694
0943 2514 4243 5301 7165 8767

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:10/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 544178
2nd Prize Rs.7000/- 33652
3rd Prize Rs.3500/-
04284 06356 10405 16677 29206
33988 65297 65486 81897 93766
4th Prize Rs.200/-
1024 2560 3927 3951 4551 5293 6179
6639 8989 9851
5th Prize Rs.100/-
3268 4351 5152 5175 5272 6110 6382
7385 7573 7976
6th Prize Rs.50/-
0064 1771 2772 4138 5281 6744 8496
0108 1830 2811 4279 5333 6989 8527
0150 1852 2917 4376 5640 7044 8911
0305 1888 3143 4382 5728 7070 8949
0444 1913 3194 4412 5780 7202 9175
0506 2061 3301 4498 5911 7531 9198
0544 2154 3330 4575 6050 7650 9211
0651 2302 3420 4594 6173 7889 9525
0928 2308 3433 4686 6214 7926 9782
0964 2337 3472 4735 6238 8118 9808
0985 2382 3714 4797 6315 8135
0999 2399 3832 4818 6344 8155
1301 2461 3929 4864 6522 8188
1497 2498 3959 5059 6591 8253
1744 2577 4076 5228 6739 8421

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 762930
2nd Prize Rs.7000/- 45815
3rd Prize Rs.3500/-
22378 27991 39904 47339 48702
75294 84898 84983 86646 96926
4th Prize Rs.200/-
0333 1481 3760 5137 5650 5709 6562
7674 7807 8792
5th Prize Rs.100/-
1266 2377 2614 3439 3586 5004 5344
5469 6780 8556
6th Prize Rs.50/-
0025 0904 2638 4185 5143 6217 8395
0038 1086 2820 4235 5158 6260 8405
0258 1087 2914 4333 5167 6570 8487
0338 1128 2948 4451 5291 6597 8668
0349 1240 3013 4452 5432 6857 8874
0350 1380 3095 4454 5465 7140 9151
0379 1396 3244 4462 5534 7405 9380
0402 1544 3350 4501 5572 7537 9599
0435 1810 3393 4589 5597 7693 9684
0436 1869 3397 4596 5720 7764 9838
0512 1926 3683 4622 5721 7775
0539 2002 3727 4802 5839 8038
0541 2202 3970 4847 5991 8137
0584 2376 4136 5031 6020 8290
0771 2522 4158 5061 6022 8376

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:10/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 965231
2nd Prize Rs.7000/- 98834
3rd Prize Rs.3500/-
19189 19850 21326 21803 32759
43169 54654 65976 76841 87423
4th Prize Rs.200/-
0589 1641 2150 3019 4344 4871 5767
7151 8580 9440
5th Prize Rs.100/-
1132 2462 2795 2893 3074 4935 6707
6825 6891 7318
6th Prize Rs.50/-
0170 1078 2986 4215 5817 7690 9049
0215 1152 3180 4248 6184 7707 9235
0231 1696 3191 4265 6202 7791 9381
0314 1738 3320 4370 6225 7931 9424
0316 1896 3406 4496 6268 7975 9488
0319 1914 3415 4630 6423 8083 9629
0479 2053 3444 4776 6490 8238 9660
0515 2066 4000 4835 6710 8242 9735
0586 2295 4001 4895 6740 8284 9840
0590 2309 4004 4972 6912 8296 9967
0622 2411 4024 5067 6991 8343
0827 2500 4031 5102 7048 8581
0960 2576 4062 5419 7433 8655
0979 2735 4071 5509 7498 8760
1057 2985 4079 5555 7550 8877

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 153154
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
18942 29229 31553 42232 53888
64733 75521 86110 86912 97677
4th Prize Rs.200/-
2363 2571 2869 3081 3540 4200 5118
5649 5752 6435
5th Prize Rs.100/-
0121 0596 0747 5472 6156 6505 7103
7821 8213 9516
6th Prize Rs.50/-
0311 2395 3751 5052 6250 7512 8806
0354 2539 3818 5105 6425 7624 9124
0531 2645 3831 5213 6483 7685 9307
0814 2653 3892 5462 6574 7728 9550
1295 2715 3923 5570 6590 7920 9616
1309 2876 4074 5596 6679 7935 9747
1325 3014 4108 5655 6894 7989 9748
1376 3016 4205 5865 6970 8064 9759
1384 3026 4257 5904 6997 8147 9860
1455 3211 4362 6010 7016 8305 9903
1760 3234 4407 6119 7182 8327
1796 3324 4681 6151 7208 8351
1889 3509 4704 6153 7362 8475
1985 3630 4773 6223 7369 8744
2385 3640 4848 6236 7467 8785

# భారీగా ఏర్పాట్లు

>> కోసం గన్నవరం మండలం కేసరపల్లి ఐటిపార్కు సమీపంలో ప్రమాణస్వీకారోత్సవానికి అధికారులు గత మూడురోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమానికి దేశప్రధాని మోడీతోపాటు, పలురాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు హాజరుకానుండటంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. బహిరంగసభకు వేదిక, గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను రోడ్లభవనాలశాఖ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమం సమన్వయకర్త పి.ఎస్.ప్రద్యుమ్న పర్యవేక్షిస్తు న్నారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన వేదికవద్ద ఏర్పాట్లపైరాష్ట్ర ఉన్నతాధికారులు వీరపాండ్యన్, ఉద్యానకమీషనర్ ఎస్ఎస్.శ్రీధర్, జిల్లాకలెక్టర్ డికె.బాలాజీ, పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో సమీక్షించి చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై పలు సూచనలిచ్చారు. వివిఐపిలు హాజరుకానున్న దృష్ట్యా ప్రత్యేక భద్రతాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు వసతి, పాస్‌లుజారీ చేయాలని, విద్యుత్‌సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రముఖులకు, మీడియా, ప్రజలకు పాస్‌లు జారీచేయాలని అవసరమైన సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానవేదిక పుష్పాలంకరణ పక్కాగా అందంగా ఉండాలని ఉద్యాన అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సరిపడా పోలీసులను కేటాయించాలని, ప్రధాని, గవర్నర్, సిఎంలు ప్రయాణించే మార్గాల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన భద్రతఏర్పాటు చేయటం తోపాటు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానవేదికతోపాటు, వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలన్నారు. బహిరంగసభ వద్ద ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సియం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు అన్ని జిల్లాల్లో ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీశర్మ, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు :**
సిఎం ప్రమాణస్వీకార బహిరంగసభ ఏర్పాట్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌లు సోమవారం ఉదయం పరిశీలించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్రమంతా ఎదురు చూస్తున్నదని ఈసందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. కొంతమంది వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు సైతం రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి మొన్న జరిగిన ఎన్నికల్లో తమ కూటమి అభ్యర్థులకు భారీమెజార్టీ ఇచ్చారని తెలిపారు.

# వైఎస్సార్సీకి రాజీనామా

>> సభ్యులు శ్రీధరన్న, వారి సోదరులు గిరిధర్ రెడ్డిలు కృషి చేశారని తెలిపారు. ఎందరో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, రాజకీయ పలుకుబడి కలిగిన పెద్ద నాయకులు డబ్బు సంచులతో తిరిగి మేయర్ అవకాశం మాకు కల్పించాలని శ్రీధరన్న చుట్టూ తిరిగిన సందర్భంలో నేను ప్రత్యేక సాక్షి అని అన్నారు, శ్రీధరన్న మాత్రము మమ్ములను నమ్ముకున్న వారికే మేయర్ పదవి ఇవ్వాలని ఖచ్చితంగా వారికి చెప్పారు. వారు వెను తిరిగి వెళ్లిపోయారు. 15 సంవత్సరాలు ఆయన్నే నమ్ముకుని ఉన్న మాకు మేయర్ అవకాశం కల్పించారు. అలాగే మాలాంటి ఎందరో కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పించారని వివరించారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధరన్న వైఎస్సార్సీని వీడినప్పుడు కూడా ఆయనతోనే ఉంటానని స్పష్టం చేశామన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో అప్పట్లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో వైఎస్సార్సీలోకి వెళ్ళాల్సి వచ్చిందన్నారు. శ్రీధరన్నపై ఐ ప్యాక్ టీమ్ ఒక స్క్రిప్ట్ రాసి రోజు మా ఛాంబర్‌కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి తిట్టాలని డిమాండ్‌తో మాపై ఒత్తిడి తెచ్చినా మేము శ్రీధరన్న పై ఎటువంటి విమర్శలు చేయలేదని చెప్పారు.
శ్రీధరన్నతో ఉన్నప్పుడు కౌన్సిల్ హాల్ మేయర్‌ను ఇబ్బందులకు గురిచేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే అన్నారు. మేము వైఎస్సార్సీలో చేరిన నాలుగు రోజులకే అక్కడ పరిస్థితులు అర్థమైపోయాయని ఆదాల ప్రభాకర్ రెడ్డి పెద్ద మనిషికాదని, ఆయన పెద్ద మనిషి ముసుగులో ఉన్న వారన్న విషయాన్ని కూడ తెలుసుకోలేకపోయామని బాధను వ్యక్త పరిచారు. ఆయన కూడా కనీసం నాలుగు రోజులు కూడా మమ్ములను గౌరవించలేదని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 11-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి సా.5.27,
ఆశ్లేష రా.11.38,
వర్జ్యం ఉ.11.30-1.14,
దు.ఉ.8.19-9.12, 2) రా.12.06-12.59
శుభ సమయం : ఉ.10.30-11.18,
సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** దూరపుబంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వివాహ ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు వుంటాయి. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. శ్రమకు తగిన ఫలితం పొందుతారు.

**వృశ్చికం:** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** ఋణాలు తీరుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** పయణాలు లాభసాటిగా సాగుతాయి. దూరపు బంధువులను కీలక సమాచారం, అందుతుంది.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అసత్యాలతో నమ్మించి అధికారంలోకి రాలేదు

## గత ఎన్నికల్లో చెప్పినవన్నీ చేశాం: వైఎస్‌జగన్



**విజయవాడ, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** అసత్యాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి రావాలనే ఆలోచనతో తామెప్పుడు వ్యవహరించలేదని ఏపీ అపధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో చెప్పింది దాదాపు పూర్తి స్థాయిలో చేసామన్నారు. ఈ ఎన్నికల్లో అంతకన్నా మెరుగ్గా సంక్షేమాన్ని అందిస్తామని, తాము చేయగలిగింది మాత్రమే చేస్తామని స్పష్టం చేసారు. అమలు చేయలేని వాగ్దానాలు చేయలేమని తెలిపామన్నారు. మనం పనిచేస్తామని విశ్వసించిన ప్రతి ఒక్క లబ్దిదారు మనతోనే ఉన్నారు. మనం పనిచేస్తేనే ఓటు వేయమని అడిగాం, చేసామని నమ్మిన వారు ఓటువేసరు. రాష్ట్రంలో ఒక్కరిగా పోరాటం తాము పోటీ చేసామన్నారు. ప్రజలు అయినప్పటికి తమకు అండగా ప్రజలు నిలిచారన్నారు. ఏపీ అపధర మ్రముఖ్యమంత్రి సోమవారం అందు బాటులో పలువురు పార్టీనేతలు, గెలిచిన అభ్యర్దులు, ముఖ్యులతో మాట్లాడారు. 40శాతం మంది ప్రజలు మనతో ఉన్నారు. పోరాట స్పూర్తితో ముందుకు వెళ్ళాలనుకునే మనకు ఎన్ని సీట్లు లభించాయన్నది ముఖ్యం కాదు. మనం ఇప్పుడు విపక్షంలో నిలిచి ప్రజల తరుపున పోరాడానికి సిద్దపడద్దామన్నారు. టీడీపీ అరాచకాలు ఎన్నికల ముందు నుంచి ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఎన్నికల పోలింగ్ రోజున, తరువాత వారి దాడులు జరిగాయి. వీటిలో ఇద్దరు కీలక కార్యకర్తలు మరణించారు. మనకు నష్టం కలిగించి, వారు ఇబ్బంది పడినట్లు వాళ్ళ మాధ్యమాల ద్వారా నమ్మించారు. చేయలేని అనేక పనులు చేస్తామన్నారు. దేశంలో విద్యా. వైద్యం, స్త్రీసంక్షేమం., ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేసారు. విద్యాసంస్థల్లో మార్పులు తెచ్చామన్నారు. వీటి అమలుకు అడ్డంకులు సృష్టించిన వారే అధికారంలోకి వచ్చారు. అయినప్పటికి మనం చలించ వద్దు, ప్రజలకు మంచి చేసే పనులు అడ్డుకుంటే పోరాటం చేసైనా వాటిని అమలు చేద్దాం. అయిదేళ్ళు విపక్షంలో, అంతకు కాలంలో ఎన్నో ఇబ్బందులు వాటన్నింటి ఎదుర్కొం దామన్నారు. ఎప్పటికి దేవుని దయ ప్రజల దీవెనలు మన కుంటాయని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.



## లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌ను సోమవారం పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలు కలిసి అభినందనలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లోకేష్ అభినందించారు. ఉండవల్లి నివాసంలో తనను కలవటానికి వచ్చిన కార్యకర్తలను లోకేష్ ఆప్యాయంగా పలకరించి, అందరితో ఫొటోలు దిగారు.

# తిరుమల సమాచారం

## భక్తజనసంద్రంగా తిరుమల

### - సర్వదర్శనానికి 20గంటలుపైనే

**తిరుమల, జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం... వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత నెలరోజులుగా పరిస్థితి ఇలాగే కొనసాగుతున్నా సోమవారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల భక్తుల క్యూలైన్లు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 20గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే వారంరోజుల వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా.

సోమవారం సాయంత్రానికి 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# చట్టబద్ధంగా వ్యవహరిస్తాం.. చట్టం పవరేంటో చూపిస్తాం

## చంద్రబాబు పాలనలోనే పోలీసుకు నిజమైన స్వేచ్ఛ

### మీడియా సమావేశంలో టిడిపి నేత పట్టాభి



**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు మక్కెలు విరగొట్టి 11 సీట్లతో మోకాళ్లపై వైఎస్సార్సీని కూర్చొబెట్టినా.. ఆపార్టీ పిల్ల సైకోల అరాచకాలు ఆగటం లేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. కర్నూలుజిల్లాలో టిడిపి నేత గిరినాథ్‌ను వైఎస్సార్సీ సైకో మూకలు దారుణంగా హతమార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హింసకు వైఎస్సార్సీ పిల్లసైకోలే కారణమని అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ అల్లరిమూకల ఆగడాలు ఆగటం లేదన్నారు. ఈ పిల్ల సైకోలకు ఐపిసి సెక్షన్ల పవర్‌ఏంటో చూపిస్తామని అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. చట్టం ప్రకారం తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. దాడులు చేయటం టిడిపి సంస్కృతి కాదని అన్నారు. హింసను చంద్రబాబు ప్రోత్సహించరని, ప్రజాస్వామ్య పరిరక్షణకు టిడిపి, కూటమి నేతలు కట్టుబడి ఉన్నారని అన్నారు. గత అయిదేళ్లుగా సైకోలుగా ముద్రవేయించుకున్న వైఎస్సార్సీ నాయకులు మీడియా ముందుకు వచ్చి నంగనాచులుగా మాట్లాడుతున్నారని అన్నారు. ఏ పాపం ఎరుగనన్నట్టు మాట్లాడుంటే రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు. జూన్ 4 ..జగన్ నియంత పాలనకు ముగింపు పలికిన రోజని అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రజలు దీపావళి జరుపుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా నారా చంద్రబాబునాయుడు అను నేను..అనే వ్యాఖ్యలు వినటానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో తమపై దాడులు జరుగుతున్నాయని పిల్లసైకోలు అపుడే ఏడవటం, రకరాలుగా డ్రామాలు మొదలుపెట్టారన్నారు. బొమ్మిరెడ్డిపల్లిలో టిడిపి నాయకులు గిరినాథ్‌చౌదరిని అత్యంత కిరాతంగా నడిరోడ్డుపై వైఎస్సార్సీ మూకలు హతమార్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి కుటుంబ సభ్యులు, అనుచరలు ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. హింసను ప్రేరేపిస్తున్నది ఎవరు? ఈ దారుణ హత్యకు ఏం సమాధానం చెబుతారని అన్నారు. మీడియా ముందుకు వచ్చి నంగనాచి కబుర్లు చెబుతున్న గుడివాడ నాని, పేర్ని నానిలు ఇపుడు ఏం చెబుతారు? అంటూ నిలదీశారు. ఒకపక్క ప్రజలు 11 సీట్లతో మిమ్మల్ని మోకాళ్లపై కూర్చొబెట్టినా ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా దారుణాలు, హత్యలు, సైకో చేష్టలు కొనసాగిస్తూ, గవర్నర్‌కు వద్దకు వెళ్లి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ విన్నపాలు చేస్తున్నారని అన్నారు. టిడిపి నేతలను దారుణంగా హతమార్చుడమా? ప్రజాస్వామ్యాన్ని రక్షించటం అంటే ..అని ప్రశ్నించారు. పిల్ల సైకోలకు టిడిపి తరపున హామీ ఇస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా కూడ భౌతిక దాడులు జరగవని, మీ ఇళ్లపై దాడులకు తెగబడరని అన్నారు.

## నేటి నుంచి సీమలో ఇరవై రోజుల పాటు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 10 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో, రైలు మార్గానికి సంబంధించిన రోలింగ్ బ్లాక్‌పనులు జరుగుతున్నందున పలు రైలు సర్వీసులను ఇరవై రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డివిజన్ పరిధిలోని తిరుపతి–కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 07659 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్, కాట్పాడి నుంచి తిరుపతిల మధ్య తిరిగే నెంబర్07582 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 11 నుంచి 30 వరకు ఇరవై రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు.

# ఇక ప్రత్యక్ష రాజకీయాలకు దూరం

### మాజీ ఎంపి కేశినేని నాని కీలక నిర్ణయం



**విజయవాడ, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. 2014, 2019లో తెలుగుదేశం పార్టీని లోక్‌సభకు ఎన్నికైన నాని 2024 ఎలక్షన్స్‌లో వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. స్వయనా తమ్ముడు కేశినేని శివనాథ్(చిన్ని) ఆయనపై తెలుగుదేశం పార్టీ అభ్యర్దిగా పోటీ చేసి రెండు లక్షల ఓట్లు పైచిలుకు మేజార్టీతో గెలుపొందారు. తాను రాజకీయాల నుంచి దూరంగా ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉంటానని, విజయవాడ అభివృద్ధిలో అంతర్భాగంగా ఉంటానని ఆయన ఎక్స్‌సామాజిక మాధ్యమం(ట్వీటర్లు)లో ట్వీట్ చేసారు. ఎంపీగా విజయవాడ అభివృద్ధి శక్తివంచన లేకుండా పనిచేసాను. ఫ్లైవోవర్ల నిర్మాణం, ఎన్నో కీలక అభివృద్ధి పనులు చేసానన్నారు.," జాగ్రత్తగా ఆలోచించి, ఆలోచించిన తరువాత నేను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను, నా రాజకీయ ప్రయాణాన్ని ముగించాను. రెండు పర్యాయాలు విజయవాడ ప్రజలకుపార్లమెంటు సభ్యునిగా విజయవాడ ప్రజలకకు సేవ చేయడం అపురూపమైన గౌరవమన్నానరు. విజయవాడ ప్రజల స్థైర్యం, దృఢ సంకల్పం నాకు ఎంతో స్పూర్తినిచ్చాయి. వారి తిరుగులేని మద్దతకు కృతజ్ఞతలని" నాని ట్వీట్‌లో పేర్కొన్నారు. నేను కొత్త అధ్యాయానికి వెళుతున్నప్పుడు, నేను ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను ,అమూల్యమైన అనుభవాలను నాతో తీసుకుని వెళ్తున్నారు.

# హోటళ్లపై కొరవడిన అధికారుల నిఘా!

### - నాణ్యత పాటించని ఫుడ్ సెంటర్‌లు - రోగాలపాలవుతున్న వినియోగదారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 10, ప్రభాతవార్త :** కొత్తపేట మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు ఈ మధ్య ఎక్కువయ్యాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారం హోటల్స్ నిర్వాహకులు టిఫిన్లు, బిర్యానీలు తయారు చేసి అమ్ముతున్నారు. కల్తీ నూనెలు, రంగులు, కెమికల్స్ వేసి బిర్యానీ తయారు చేస్తున్నారు. అలాగే మటన్ బిర్యానీకి సంబంధించి ప్రభుత్వం అమనుతి ఉన్న కబేలా నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని కాకుండా ఇతరత్రా ద్వారా సేకరించిన వాటితో బిర్యానీ వండుతున్నారు. అలాగే కొన్ని రోజుల పాటు ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన మాంసాన్ని సైతం వాడుతున్నారు. దీంతో ఆయా పదార్థాలను తిన్న ప్రజలకు అనేక ఉదర సంబంధిత వ్యాధులు వసు_న్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలకు లేదా ఫ్యాక్టరీల్లో వర్క్ చేసేందుకు వెళ్లడం తదితర కారణాల రీత్యా ఆహారాన్ని ఇంట్లో తయారు చేసుకునే తీరిక చాలా మందికి ఉండటం లేదు. ఇలాంటి వాళ్లు బయట ఫుడ్ సెంటర్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావిసు_న్న హోటళ్ల నిర్వాహకులు ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా బిర్యానీలు, టిఫిన్లను తయారు చేసి విక్రయిసు_న్నారు. టిఫిన్ సెంటర్లలో పూరీలు బజ్జీలు వేసే ఆయిల్ ఎప్పటికప్పుడు మార్చాల్సి ఉంటుంది. కానీ హోటల్స్ నిర్వాహకులు ఆయిల్స్ మార్చకుండా పదేపదే వాడటంతో హానికర రసాయనాలు అందులో ఏర్పడతాయని సైంటిస్టులు, డాక్టర్లు చెబుతూ వస్తున్నారు. అలాగే టిఫిన్స్ తయారు చేసే మాస్టర్స్ సైతం కనీస శుభ్రత పాటించకుండా వాటిని తయారు చేస్తున్నారు. అయినా సరే ప్రజలు రుచినే చూసు_న్నారు గాని ఆరోగ్యాన్ని పట్టి_ంచుకోవడం లేదు. కెమికల్_స కలిసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల చిన్న వయసులోనే చాలా మంది యువకులు గ్యాస్ ట్రబుల్_స పేగు సంబంధిత క్యాన్సర_్లకు గురవుతున్నారు. ఇదంతా తెలిసిన హోటల్ నిర్వాహకులు మాత్రం శానిటేషన్, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ, పంచాయతీ, వెటర్నరీ అధికారులు గాని హోటల్స్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు హోటల్స్‌లో తనిఖీలు చేసి నిబంధనలను పాటించని, వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధానిగా మూడవ పర్యాయం ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్రమోడీకి ఏపీ అపధర్మ సీఎం జగన్ కూడా మోదీకి విషెస్ తెలియజేశారు. ఎక్ వేదికగా "వరుసగా మూడో పర్యాయం భారత ప్రధానమంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక శుభాభినందనలు" అంటూ ట్వీట్ చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నరేంద్ర మోదీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. తన కార్యాలయంలో పలు ప్రాధాన్యతత్తో కూడిన ఫైల్స్ పై సంతకాలు చేసారు. ముఖ్యంగా సంక్షేమపథకాల లబ్దిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే ఫైల్స్ పై సంతకాలు చేసారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మంత్రివర్గ సభ్యులు కూడా ప్రమాణం చేశారు. ఏపీ నుంచి కేంద్ర మంత్రి వర్గంలో స్దానం పొందిన కింజరపు రామమ్మోహన్‌నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మను అభినందించారు.

## బాలకృష్ణ సేవాకార్యక్రమాలు ప్రశంసనీయం

### - టిడిపి జాతీయ కార్యాలయంలో బాలయ్య జన్మదిన వేడుకల్లో నేతలు



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో గుమ్మడిగోపాలకృష్ణ, కాట్రగడ్డ ప్రసాద్, వర్ల రామయ్య తదితరులు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ పురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బాలయ్య బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సినీనిర్మాత, దక్షిణభారత నిర్మాతల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ, బాలకృష్ణ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. బాలకృష్ణ ఎమ్మెల్యేగా హిందూపురం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజ హితమైన సినిమాలతో బాలకృష్ణ మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ సేవలు చిరస్థాయి కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ అధ్యక్షురాలు నన్నపనేని రాజకుమారి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, కాపు మల్లికార్జున యాదవ్‌తోపాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యాలయం సందడిగా మారింది.

# తొలకరి ప్రారంభమైనా పూడిక తీయని పంట కాలువలు

### చెత్తాచెదారంతో నిండిన వైనం - పట్టించుకోని అధికారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జూన్ 10:** తొలకరికి వరినాట్లు వేసే దిశగా రైతాంగం సిద్ధపడుతున్నారు... అయితే ఈ వరినాట్లు సందర్భంగా వ్యవసాయ భూముల్లో ప్రధాన పంట కాలువలు పూడిక, చెత్తా చెదారంతో నిండి దర్శనమిస్తున్నాయి.. ఇవన్నీ ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకున్న దాఖలాలు ఉండటం లేదు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. కడియం మండలంలోని వివిధ గ్రామాలకు వ్యవసాయ భూములకు అవసరమైన ప్రధాన పంట కాలువ మడికి నుండి దుళ్ళ మీదుగా ఏడిద వరకు విస్తరించి ఉంది. అయితే ఈ కాల్వ గత కొన్ని సంవత్సరాలుగా మట్టి చెదారాలతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. ఈ కాలువ మీద ఆధారపడి అనేక వందల మంది వరి సాగు చేయడం కూడా జరుగుతోంది. గతంలో అనేకమార్లు కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకుని వెళ్లడం జరిగింది. అయినా ఉన్నతాధికారులు వీటిని ప్రక్షాళన చేసే విధంగా చర్యలు తీసుకోలేదు. ఈ సమస్య వల్ల తొలకరి వరిసాగుకు నీరు అందకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు పట్టించుకుని తక్షణమే కాలువ పూడిక తీసి తొలకరి సాగుకు నీరు అందేలా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## రక్తచరిత్ర రాస్తూనే ఉన్న జగన్

### - వైఎస్సార్సీ ఫ్యాక్షన్ దాడులకు చెక్‌పెడతాం: లోకేష్

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఓడిపోయినా జగన్ రక్తచరిత్ర రాస్తూనే ఉన్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లెకు చెందిన టిడిపి నేత గౌరీనాథ్ చౌదరిని దారుణంగా హత్యచేయించారని ఆరోపించారు. వైఎస్సార్సీ ఫ్యాక్షన్ పాలన వద్దని జనం ఛీకొట్టినా, బాబాయ్‌ని చంపినట్టే జనాన్ని చంపుతూ ఉన్నారన్నారు. హత్యా రాజకీయాలు ఇకనైనా జగన్‌రెడ్డి ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. గౌరీనాథ్ చౌదరి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు.

నిందితులను వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. వైఎస్సార్సీ ఫ్యాక్షన్ దాడులకు చెక్‌పెడతామని అన్నారు.



## పోలీసు కస్టడీలో నాపై హత్యాయత్నం

### - గుంటూరుజిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని మాజీ ఎంపి, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పోలీసు కస్టడీలో ఉన్నప్పుడు తనపై హత్యాయత్నం జరిగిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఘటనకు ప్రధానంగా సిఐడి మాజీ చీఫ్ సునీల్‌కుమార్, ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, అప్పటి సిఐడి అదనపు ఎస్పీ విజయ్ పాల్ ముఖ్యబాధ్యులని తన ఫిర్యాదులో తెలిపారు.

తన ఒంటిపై ఉన్న గాయాలపై గుంటూరు జిజిహెచ్ సూపరింటెండ్ డాక్టర్ ప్రభావతి తప్పుడు నివేదిక ఇచ్చారని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. అంతే కాకుండా అప్పటి సిఎం జగన్‌ను విమర్శిస్తే తనను లేపేస్తానని సిఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ బెదిరించారని తెలిపారు. కావున తన ఫిర్యాదుపై పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీని కోరారు.

# మా పొట్టకొట్టొద్దంటూ మద్యం దుకాణ ఉద్యోగులు సిఎంకు లేఖ

**విజయవాడ, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మద్యం విక్రయాల్లో నూతన విధానాన్ని తీసుకువచే_ందుకు రాష్ట్రప్రభుత్వం యోచిస్తుండటంతో గత ఐదేళ్ళుగా మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న మా పొట్టకొట్టొద్దు అంటూ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు లేఖ రాసారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పోరేషన్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళ క్రిందట మద్యం విక్రయాల్లో మార్పులు చేస్తూ ప్రభుత్వం ద్వారా మద్యం విక్రయాలు జరిపేలా రాష్ట్రవ్యాప్తంగా 3600 దుకాణాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో పనిచేసేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో 12వేలమంది డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులను ఎంపిక చేసి అవుట్‌సోర్సింగ్ పద్దతిలో సూపర్‌వైజర్లు, సేల్స్‌మోన్‌లుగా ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. వీరందరికీ ఉద్యోగభద్రత కల్పిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించటంతో కొత్తప్రభుత్వం ఏర్పాటు అవుతుండగా, మద్యం విక్రయాల్లో మార్పులు చేసి ప్రభుత్వ దుకాణాలను తీసివేసి వేలం ద్వారా దుకాణాలను ప్రయివేటు వ్యక్తులకు కేటాయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని ఇదే జరిగితే ఐదేళ్ళుగా పనిచేస్తున్న తమ పరిస్థితి ఏమిటని, తామంతా ఉపాధికోల్పోయి రోడ్డున పడతామని ఆందోళన వ్యక్తం చేసారు. మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలో ఏనిర్ణయం తీసుకున్నా తమకు సమ్మతమేనని, కాని ఐదేళ్ళుగా పనిచేస్తున్న తమకు ఉపాధి లేకుండా చేయవద్దని విజ్ఞప్తిచేసారు. తమను ప్రభుత్వశాఖల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖద్వారా విన్నవించారు. ఈకార్యక్రమంలో డి.రాంబాబు, కె.రామకృష్ణ, జే.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం కొత్త కాన్వాయ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు - టిడిపి స్పష్టీకరణ

**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో, ఆయన కోసం కొత్త కాన్వాయ్ వాహనాలు కొనుగోలు చేశారంటూ వార్తలు వచ్చాయి. తాడేపల్లిలోని ఇంటెలిజెన్స్ ఆఫీసులో 11 వాహనాలు సిద్ధంగా ఉన్నాయని, అందులో రెండు జామర్ వాహనాలు ఉన్నాయని, అవి 393 నెంబర్ ప్లేట్లతో ఉన్న నలుపు రంగు టయోటా వాహనాలు అని ఆ వార్తల్లో పేర్కొన్నారు. అయితే, ఈ వార్తలను తెలుగుదేశం పార్టీ ఖండించింది. ‘ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కోసం కొత్త కాన్వాయ్ కొనుగోలు అంటూ సర్క్యులేట్ అవుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవం’ అని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో దీనికి సంబంధించి చక్కర్లు కొడుతున్న వార్తలను అధికారులు ఖండించారని టీడీపీ వెల్లడించింది. చంద్రబాబు కాన్వాయ్ కోసం పాత వాహనాలనే వినియోగిస్తారని, అవి ఎప్పటి నుంచో ఉపయోగిస్తున్నవేనని వివరించింది.

ఇక ఈ నెల 12న సీఎంగా ప్రమాణం స్వీకారం చేసిన తరువాత చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి అదే రోజు రాత్రి తిరుపతి చేరు కుంటారు. అక్కడే బసచేసి తిరుమల శ్రీవెంకటేశ్వరున్ని 13వ తేదిన కుటుంబ సమేతం దర్శించుకుంటారు. పూజలు నిర్వహిస్తారు. మొక్కులు తీర్చుకుంటారు



## అంబరాన్ని దాటిన అవినీతి

### కీలక డాక్యుమెంట్లు గల్లంతుపై విచారణ జరపాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జగన్ ప్రభుత్వ హయంలో అవినీతి. అక్రమాలపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ డిమాండ్ చేసారు. జగన్ ప్రభుత్వ అవినీతి అంబరాన్ని దాటి సాగిందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో రామకృష్ణ జగన్ ప్రభుత్వ అక్రమాలపై ధ్వజమెత్తారు. అన్ని వర్గాలపై పెత్తనం సాగించిన జగన్ పేదలకు తీరని అన్యాయం చేసాడన్నారు. మద్యం విధానంలో మార్పు పేరుతో రూ.వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇసుక, మైనింగ్, ఎక్సైజ్ తదితర శాఖల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. అవినీతి, అక్రమాలతో ప్రజాధనం దుర్వినియోగమైందన్నారు. సీఎం జగన్ ప్రత్యక్షంగా అవినీతి, అక్రమాలో ఇన్‌వాల్వ అయ్యారన్నారు. వీటిని ఆయన సమర్దించే ప్రయత్నం చేసారన్నారు. నూతన ప్రభుత్వ ఏర్పాటు సమయంలో ఫైళ్ళు మాయం ఆందోళనకరమన్నారు. దీనిపై తక్షణమే స్పందించాలన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ అంశాలను నూతన ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా న్యాయం చేయాలన్నారు.

రాష్టానికి రావాల్సిన నిధులు, విభజన హామీలు, ప్రత్యేక హోదా తదితరంశాలపై గురిపెట్టి పనిచేయాలన్నారు.

పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్


# 'ధర'ల మంటలు!

అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెప్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏపార్టీ అధికారంలోఉన్నా మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరో నగరంలో ఉండడం లేదు. ధరలు కొండెక్కడానికి గలకారణాలు, కారకులెవరో ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోని పంటల దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయన్నంటు కూడా లేదు. గత ఐదారేళ్లుగా సకాలంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. దిగుబడులు పెరుగుతూనే ఉన్నాయి. నిత్యం అవసరమయ్యే బియ్యం సంగతినే తీసుకుందాం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా వరి ధాన్యం దిగుబడులు విపరీతంగా పెరిగాయి. నిల్వలు చేసుకునేందుకే గోదాములు సరిపోవడం లేదు. కానీ బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా ఈసారి నాణ్యత కలిగిన బియ్యం ప్రస్తుతం మార్కెట్లో గతంలో ఎప్పుడూలేని విధంగా అరవై రూపాయలకుపైగా ఎగబాకింది. ఒక్క బియ్యమే కాదు. ఉప్పు, పప్పు లాంటి సరుకులు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. కందిపప్పు కిలో రెండువందలకుపైగా పెరిగిపోయింది. ఇదిఅది అనికాదు. అన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. ఈ వ్యత్యాసం పెరిగి గిట్టుబాటుకాక అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్కా ఆత్మాభిమానం చంపుకోలేక బలవన్మరణాలకు గురవుతున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు వాటిధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి గోదాముకు చేరుకో గానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతసృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారస్తుల కీలకపాత్ర ఉందన్న విషయం అధికారులతో సహా పాలకులకు కూడా తెలియందికాదు. కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటుధర ఇప్పించి వినియోగదారులకు సరైనధరలకు నిత్యావసర వస్తువుల ను అందించడంలో కీలకపాత్ర వహించాల్సి న మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు తిరగబడ్డారు. ధర్నాలు చేశారు. కొన్నిచోట్ల దాడులు కూడా జరిగాయి. అయినా ఏమాత్రం ఫలితాలు ఉండడం లేదు. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదిక లెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సి న రైతుల ప్రతినిధులకు బదులు బంధుమిత్రులనో, అనుచరులనో రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు ఇలారాజకీయ పునరావాసకేంద్రాలుగా రూపాంతరం చెందాయి. నేతల దయాదాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్లు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతులవద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకులు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకుల హెచ్చరికలు కమిటీలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకొని అక్రమ నిల్వలపై దాడులు చేయించడంతో ఒక్కసారిగా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఏదిఏమైనా అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు, మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గల వారి పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్పసంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులుధరల నియంత్రణ విషయంలో ప్రత్యేకదృష్టిపెట్టాల్సి న అవసరముంది.



నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

తిరువల్లువర్



మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.

ఫ్రాన్సిస్ బేకన్

## ప్రజావాక్కు



### ప్రాణాలు తీస్తున్న ర్యాగింగ్

**కళాశాలలు,** విశ్వవిద్యాలయాలు కోర్సులకు నోటిఫికేషన్లు చూడగానే, తల్లిదండ్రులు వారికుమార్తెలను కొన్ని విద్యా సంస్థల్లో ర్యాంక్ వచ్చినా అక్కడహాస్టల్‌లో చేర్పించేందుకు భయపడుతున్నారు. గతంలో ఏదో చిన్న తమాషాగా ఉన్న ర్యాగింగ్ ప్రస్తుతం ప్రాణాలుతీసుకునే దుస్థితికి వచ్చింది. విద్యార్థులకు ఎక్కువగా డబ్బు ఇవ్వడం, వారు చేసిన తప్పులను వెనకేసుకు రావడం పెద్ద కారణం. సినిమాల్లో విలన్ మాదిరి తోటి విద్యార్థినులను వేధించడం, వికృత చేష్టలతో పైశాచిక ఆనందం పొందడం అలవాటైంది. మెడికల్ కాలేజీమెట్లెకి ఎదురుగా ర్యాగింగ్ నిషేధించబడింది అన్న సూచన ఉన్నా జూనియర్ విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘాలు ఏమి కట్టడి చేయలేక వాటి నుండి తప్పించుకొని మెలగండి అని చెప్తున్నారు. ఈ విషయంలో ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ఇవిఎంల ట్యాంపరింగ్

**ఎలక్షన్** కమిషన్‌వారు ఈ ఇవిఎంలను ప్రవేశపెట్టినప్పటి నుంచి కూడా ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఈ ఇవిఎంలా ట్యాంపరింగ్ అనేది ఓ హాట్‌టాపిక్‌లా ప్రజల హృదయాల్లో నానుతూనే ఉంది అనేది పచ్చినిజం. ఒకవిధంగా చెప్పాలంటే మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం ఈ ఇవిఎంలా పుణ్యమా అని ఒక పార్టీకి ఓటు వేస్తే మరో పార్టీకి ఓటు పడుతుందని వారంతా గగ్గోలు పెడుతున్నప్పటికీ నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తూనే ఉన్నారు ఎలక్షన్ కమిషన్‌వారు. ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో వైస్సార్సీపీపార్టీ కనీవినీ ఎరుగని రీతిలో ఘోర ఓటమి చవిచూడడం వెనుక ఈవిఎంల పాత్ర కచ్చితంగా ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### విశ్వ రహస్యాల అన్వేషణలో భారత్

**భారత** సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మూడవ సారిరోదసీ ప్రయాణం చేయడం స్ఫూర్తిదాయకమైన విషయం. రోదసియానంచేసేలా మనప్రభుత్వాలుఉన్నత చదువులు చదివినవారిని, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి. హైస్కూలు, స్థాయినుంచే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధించాలి. మనదేశంలో కూడా విద్యార్థినిలు అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదగాలి.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

### ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి అవకాశం

**కేంద్ర** మాజీ మంత్రి, దివంగత ఎర్రన్నాయుడి కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన రామ్మోహన్‌నాయుడు వరుసగా మూడోసారిశ్రీకాకుళం నుంచి ఎపిగాఎన్నికయ్యారు. ఉత్తరాంధ్ర నుంచి వరుసగాగెలుస్తున్న యువనేతగా, పార్లమెంటరీ వ్యవహా రాల్లో అనుభవం ఉన్న నాయకుడిగా, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యంతో రాష్ట్రానికిసంబంధించిన ప్రత్యేక హోదా, విభజన సమస్యలు, రైల్వేజోన్ ఏర్పాటు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా పార్లమెంట్ చర్చల్లో పాల్గొన్న ఆయన ఇప్పటికే తనదైన ముద్రవేశారు. వీటన్నింటిని పరిగణనలోకితీసుకుని చంద్రబాబు రామ్మోహన్‌నాయుడికి కేంద్రకేబినెట్ బెర్తు ఖరారు చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల నుండి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా చాలా సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశం లభించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### నిరుద్యోగాన్ని రూపుమాపాలి

**ప్రపంచంలోనే** ఇప్పుడు అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ అవతరించడం సంతోషకరం. అయితే మనదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు పెరగడం లేదు. ప్రజల సంఖ్యపెరుగుతోంది కానీ వారికి ఉద్యోగ ఉపాధులు ఉండడం లేదు. దీంతో నిరుపేద, పేద, మధ్యతరగతి దిగువ మధ్యతరగతి జీవుల జీవనం ఏరోజుకారోజు అస్తవ్యస్తంగానే ఉంటున్నది. ప్రభుత్వబడ్జెట్‌లో ఆరోగ్యం, విద్యవంటి ప్రాధాన్యత గల రంగాలకు నిధులు కేటాయింపు నామమాత్రంగా ఉండడం వల్ల మానవ వనరులపై ప్రభావం చూపుతుందని మేధావుల విశ్లేషణ. వ్యవసాయరంగం కూడా కుదేలైపోయింది. ప్రభుత్వాలు తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

**చాలా చోట్ల** రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో కంకర పైకి రావడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తోలు వలుస్తున్న టోల్‌టాక్స్!

**ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎస్. టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచిఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకు లు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్‌ఎస్ విధా నాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్‌ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఇటీవల మళ్లీ టోల్‌గేట్ ధరలు పెంచారు. ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం అవుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వం నిసిగ్గుగా టోల్‌టాక్స్‌లు, ధరలు పెంచుకొంటూ పోతోంది. టోల్ ధరలు పెంచక ముందు వరకు కేంద్రప్రభుత్వానికి యేడాదికి దాదాపు 80వేల కోట్ల రూపాయల ఆదాయం లభించేది. రానున్న అయిదేళ్లలో టోల్‌టాక్స్ పరిధిలోకి 27వేల కిలోమీటర్లను తీసుకురావడంతోపాటు యేడాదికి లక్ష కోట్ల రూపాయల ఆదాయం పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికలకు ముందు కేంద్ర ఉపరితల రవాణా మంత్రివర్యులు గడ్కారీ స్వయంగా పార్లమెంటులో ప్రకటించారు. నిజానికి 2004 సంవత్సరానికి ముందు వరకు భారతదేశంలో టోక్‌విధానం లేదు. 2004లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణచతుర్భుజి పేరిట జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమం చేపట్టిన నాటి నుండి ఈ టోల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.4లక్షల కి.మీ. జాతీయ రహదారులు ఉండగా, ఇందులో 24,996 కి.మీకు కిలోమీటరకు ఏడు రూపాయలు (గతంలో ఏడు రూపాయలు ఉండేది, ఇటీవల ఎనిమిది రూపాయలకు పెంచారు) వంతున వాహనాల నుంచి టోల్‌టాక్స్ వసూలు చేస్తున్నారు. కొన్ని రహదారుల్లో కేంద్రప్రభుత్వానికి చెందిన నేషనల్ హైవే ఆథారిటీ సంస్థ వసూలు చేస్తుండగా, మరికొన్ని చోట్ల బిఓటి పద్ధతిలో రహదారులు నిర్మించిన సంస్థలు టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. టోల్‌టాక్స్ విధానం అమల్లోకి వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేయగా, కొత్తగా నిర్మించిన రహదారులలో రహదారుల నిర్మాణం కోసం చేసిన అప్పు తీరేంత వరకు అంటే 10-15 ఏళ్లు మాత్రమే వసూలు చేస్తామని ఆ తర్వాత టోల్‌టాక్స్ ఉండదని కేంద్రప్రభుత్వం నచ్చ చెప్పింది. కాని వాస్తవంలో 15ఏళ్లు దాటిన తర్వాత కూడా వసూలు చేస్తూనే ఉన్నారు. టోల్‌టాక్స్ కేంద్రప్రభుత్వానికి మంచి ఆదాయ వనరుగా మారడం టోల్ ఆదాయంపై మరింత ఆశపెరిగింది. రెండేళ్ల క్రితం వరకు నాలుగు లైన్లు అంతకుమించి లైన్లు ఉన్న రహదారులకు మాత్రమే టోల్ గేట్‌లు ఏర్పాటు చేసి రుసుము వసూలు చేసేవారు. గాని తాజాగా కేవలం రెండు లైన్ల రహదారులకు కూడా టోల్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. టోల్‌గేట్ల కారణంగా రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతోందని, కావాలంటే టోల్‌గేట్ల వల్ల ప్రభుత్వానికి లభించే ఆదాయాన్ని డీజిల్, పెట్రోల్‌పై టోల్ సెస్ విధించి టోల్ కేంద్రాలు తొలగించాలని లారీ యజమానుల సంఘం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. విచిత్రం ఏమిటంటే ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలు గమనించాల్సిన అంశం మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికిగాను కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటర్ డిజిల్, పెట్రోల్ ధరలో ఏడు రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. ఈ టాక్స్ ద్వారా 2018-19 సంవత్సరంలో 17వేల కోట్ల రూపాయలు వసూలు చేసింది. ఈ మొత్తం నిధులు కేంద్రప్రభుత్వానికే చెందుతాయి. నిబంధ



నల ప్రకారం ఈ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి కొనుగోలుదారుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన జిఎస్టీ చెల్లిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు రోడ్‌టాక్స్ చెల్లిస్తున్నారు. (రాష్ట్ర ప్రభుత్వాల టాక్స్ విషయానికి వస్తే ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలువుతోంది). తెలుగు రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేవాహన ధరను బట్టి 9శాతం, నాలుగు చక్రాల వాహనం విషయానికి వస్తే 10లక్షల లోపు ధర కలిగిన వాహనాలకు 12 శాతం, 10 లక్షలు ధర దాటిన వాహనాలకు 14 శాతం రోడ్‌టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. అంటే 10 లక్షల రూపాయల ఖరీదు చేసే వాహనం కొనుగోలు చేస్తే రోడ్ టాక్స్ నిమిత్తం లక్షకు 14వేలు వంతున లక్షా 14వేల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఒక వాహనం ఉండగా మరో వాహనం కొనుగోలు చేస్తే అదనంగా రెండు శాతం వసూలు చేస్తారు. అంటే ఇప్పటికే మనకు స్కూటర్ ఉండి, కొత్తగా కారుకొనుగోలు చేస్తే లక్షకి రెండు శాతం వంతున 20వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించే రోడ్‌టాక్స్‌ను రహదారుల నిర్మాణానికి వినియోగించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ వాహనాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతరత్రా అవసరాలకు వాడుకుంటూ టోల్‌పేరిట మరల టాక్స్ వసూలు చేస్తున్నారు. చిత్తం వచ్చినట్లు టోల్‌టాక్స్‌లు పెంచడమే కాకుండా ఫాస్ట్‌టాగ్ లేని వాహనాలకు రెట్టింపు వసూలు చేస్తున్నారు. అసలు ఫాస్ట్‌టాగ్ విధానం వెనుక కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే కుట్రదాగి ఉంది. పైగా ఫాస్ట్‌టాగ్ పేరిటఅకౌంట్లు ఎయిర్‌టెల్, జియోలతోపాటు వివిధ ప్రైవేట్ బ్యాంక్‌లలో ఓపెన్ చేసి వందల రూపాయలు డిపాజిట్ చేయాల్సి వస్తోంది. 2017 సంవత్సరంపు లెక్కల ప్రకారం భారత దేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు ఉన్నాయి. ఈ వాహన యజమానులు ఒక్కొక్కరు తమ అకౌంట్లో కనీసం 200 రూపాయలు డిపాజిట్ చేసినా ఆయాబ్యాంక్‌లు, ఎయిర్‌టెల్ వంటి సంస్థలవద్ద ఎటువంటి వడ్డీ చెల్లించాల్సి న అవసరం లేని 5060 కోట్ల రూపాయల ప్రజల డబ్బు నిల్వ ఉండిపోతోంది. కొన్ని సంస్థలు డిపాజిట్ 500 రూపాయలుగా వసూలు చేసేపక్షంలో ఎంత డబ్బు ఆయా సంస్థలకు ఆయాచితంగా లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు సమకూర్చి పెట్టడంలో భాగంగానే కేంద్రప్రభుత్వం ఫాస్ట్‌టాగ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. నిబంధనల ప్రకారం టోల్‌గేట్‌లమధ్య కనీసం 50.కి.మి దూరం ఉండాలి. కానీ దేశంలో అనేక ప్రాంతాలలో 30 లేదా 40కి.మీ దూరంలో కూడా టోల్ గేట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కారణంగా కూడా ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎస్. టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచి ఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకులు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్‌ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్‌ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి. ●

# మానవుని చేతలతో పర్యావరణ ప్రకోపం

ఐ.ప్రసాదరావు

పంచభూతాలుగా పిలువబడే నింగి, నేల, నిప్పు, గాలి, నీరునే సూక్ష్మంగా పర్యావరణం అని పేర్కొనవచ్చు. వీటి మధ్య సమతుల్యత దెబ్బతినడాన్నే పర్యావరణ కాలుష్యం అని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ అసౌమతుల్యం ఏర్పడి, ఈ భూమి మీద నివసించే మానవులతోపాటు ఇతర జీవరాశులు అన్ని పెనుప్రమాదంలోపడ్డాయి. ముఖ్యంగా కాలుష్యం పెరుగుతున్నది. రుతువులు కాలాలు గాడితప్పాయి. వర్షాకాలం ఎండాకాలంగా, ఎండాకాలం వర్షాకాలంగా మారిపోయింది అంటే అతిశయోక్తికాదు. దీనికంతటికి ప్రధాన కారణం మానవుని స్వార్థంతో ప్రకృతి వనరులు దోపిడీ చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో అడవులు కొండలు గుట్టలు ధ్వంసం చేస్తూ ప్రపంచంలోని సకల జీవుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారు. అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా, మడ అడవులు ధ్వంసం, ప్రకృతి వనరులు ఇష్టారాజ్యంగా దోచేస్తూ మానవుని మనుగడను ప్రమాదంలో పడేస్తున్నారు. జీవవైవిధ్యం కోల్పోతున్నాం. చిన్నచిన్న జీవరాశులు పిచ్చుకలు, తేనెటీగలు వంటివి కనుమరుగు అవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందడంతో మానవ నాగరికత అభివృద్ధి చెందడంతోపాటు అదే సమయంలో మనుగడకు ప్రమాద ఘంటికలు మోగుట ప్రారంభమైంది. పెరుగుట విరుగుట కొరకే అనే నానుడి నిజమే అనిపిస్తుంది. ప్రతీ మానవుని జీవితం, జీవరాశి మనుగడ ప్రకృతితో మమేకమై ఉంది. పర్యావరణం మీద ఈ భూమి మీద సమస్త జీవుల మనుగడ,



అభివృద్ధి ఆధారపడి ఉంది అని ఇకనైనా గ్రహించాలి. ఇప్పటికే అభివృద్ధి పేరుతో బ్రెజిల్‌లోని అమెజాన్ అడవులు విధ్వంసం ప్రారంభమయింది. 33 శాతం ఉండవలసిన అడవులు నేడు 21శాతం చేరుట ప్రకృతి ప్రకోపానికి కారణం అని గ్రహించాలి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం విరివిగా జరుగుతుంది. దీనికితోడు అభివృద్ధిచెందిన దేశాలు ఆధిపత్య ధోరణితో, సామ్రాజ్యవాద భావనతో ఇతర దేశాలను తమ ఆధీనంలో ఉంచుకోవటం కోసం, ప్రకృతి సంపద దోచుకునే ఉద్దేశ్యంతో తరచూ యుద్ధాలకు, దాడులకు తెగబడుతూ పర్యావరణ కాలుష్యానికి ఆజ్యంపోస్తున్నాయి. కర్బన్ ఉద్గారాలు హెచ్చు స్థాయిలో గాలిలోకలుస్తూ వాతావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది గాలి కాలుష్యంతో మరణిస్తున్నారు అని తెలిపింది. ప్రకృతి విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. భవిష్యత్తు మానవ, జీవరాశుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి ఉంది. ఇకనైనా అందరూ ఆలోచన చేయాలి. ఇక ఈ శతాబ్దంలో ఉద్భవించి, ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన, ప్లాస్టిక్ మొత్తం యావత్ ప్రపంచానికి ముఖ్యంగా పర్యావరణ కాలుష్యానికి పెను సవాల్‌గా నిలిచింది. ప్లాస్టిక్ వ్యర్థాలు, కంప్యూటర్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) మెడికల్, ఆహార వ్యర్థాలు ఈ భూగోళం అంతా విస్తృతంగా వ్యాప్తి చెందుతూ రకరకాల కాలుష్యాలకు కారణం అవుతుంది. ఇక రేడియేషన్ ప్రభావం పర్యావరణాన్ని పాడుచేస్తూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటంఆడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్నిదేశాలు పర్యావరణ, అటవీ చట్టాలు సక్రమంగా అమలు చేసి, భవిష్యత్తు తరాలకు జీవులకు మంచి వాతావరణం అందించాలి. ●

# టిడిపి మద్దతుతో రాష్ట్రానికి మేలు జరిగేనా?

సుంకవల్లి సత్తిరాజు

దేశవ్యాప్తంగా గత మార్చి 16వ తేదీన ప్రారంభమైన ఎన్నికల మహా క్రతువు జూన్4వ తేదీతో పరిసమాప్తమైనది. నరాలు తెగే ఉత్కంఠతతో ఎదురు చూసిన ఎన్నికల ఫలితాలు అభ్యర్థుల తలరాతలను మార్చేశాయి. పాలకుల పీఠాన్ని కదిలించాయి. తమకు ఎదురు లేదని శాసించిన నాయకులను శంకరగిరి మాన్యాలు పట్టించాయి. కేంద్రంలోను, రాష్ట్రాల్లోను తమకు తిరుగులేదని భావించిన నాయకుల భవితవ్యాన్ని మార్చేశాయి. తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయిస్తూ, అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ప్రపంచం చేత గుర్తించబడిన నరేంద్రమోడీ సైతం బిజెపికి తగినంత మెజారిటీ తీసుకురాలేకపోయారు. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బిజెపి దారుణంగా దెబ్బతిని, గత ఎన్నికల్లో సాధించిన 30 సీట్లను కోల్పోయి, కేవలం 37 సీట్లకే పరిమితం కావడం, అయోధ్య రాముడు కొలువైన ఫైజాబాద్ లోక్‌సభ స్థానాన్ని ప్రత్యర్థి పార్టీకి అప్పగించడం, మోడీ పోటీ చేసిన వారణాసిలో సైతం గతంలో కంటే మెజారిటీ గణనీయంగా తగ్గడం మోడీ వ్యక్తిగత ప్రతిష్టకు భంగకరంగా మారింది. ఇదే సందర్భంలో 80 సీట్లు గల ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43సీట్లు సాధించడం విశేషం. ఉత్తరప్రదేశ్‌తోపాటు, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్రల్లో కూడా బిజెపికి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీలో బిజెపి క్లీన్‌స్వీప్ చేయగా, ఢిల్లీలో ఆప్ పరాజయం కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న అభిప్రాయాన్ని తేటతెల్లం చేసింది. రాజస్థాన్, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇండియా కూటమి ప్రభావం చూపింది. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి ఖాతా తెరవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన భారతీయ రాష్ట్రసమితికి ఈఫలితాలే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారాయి. అహంకార రాజకీయాలకు ఈ ఘోర ఓటమి ఒకగుణపాఠం. గతంలో తెలంగాణలో నాలుగు స్థానాలు గెలుచుకున్న బిజెపి ఇప్పుడు 8 స్థానాలను గెలుచుకుంది. గతంలో మూడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి 8 స్థానాలు గెలుపొందింది. తెలంగాణాలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చెరో ఎనిమిది లోక్‌సభ స్థానాలను గెలుపొంది, గతంలోకంటే తమ పరిస్థితిని మెరుగుపరుచుకున్నాయి. కర్ణాటకలో గతంలో కంటే కాంగ్రెస్ ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ అధికారంలో ఉన్న కారణంగా ఈ ఫలితాలు అసంతృప్తిని కలిగించాయనడంలో సందేహం లేదు. కర్ణాటకలో బిజెపి కూడా ఆశించినంత మేర ఫలితాలు సాధించలేదు. మధ్యప్రదేశ్‌లో విజయ దుందుభి మోగించింది. ఒడిశాలో నవీన్ పట్నాయ్ నేతృత్వంలోని 24 సంవత్సరాల బిజెడి పాల నకు బిజెపి చరమగీతం పాడింది. తమిళనాడులో స్టాలిన్ ఆధ్వర్యంలోని డియంకె తన సత్తా చాటి ఇండియా కూట మికి బలిమిని చేకూర్చింది. మహారాష్ట్రలో కూడా బిజెపి ఈసారి 20సీట్లను కోల్పోయి కేవలం 21 స్థానాలకు పరిమి తమైనది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధిపత్యాన్ని మోడీ నిలువరించలేకపోయారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశంపార్టీ శాసన సభ ఎన్నికల్లో చరిత్రసృష్టించింది. ఒంటరిగానే 135అసెంబ్లీ సీట్లను, 16 లోక్‌సభ స్థానాలను గెలుచు కోవడం సాధారణ విషయం కాదు. బిజెపి, జనసేన పార్టీలతో కూడిన ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్‌లో 164అసెంబ్లీ, 21 లోక్‌సభ స్థానాలను గెలుచుకుని సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వై.సి.పి కేవలం 11 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని, ప్రతిపక్ష హోదాను కూడా సాధించలేకపోయింది. కేవలం 4లోక్‌సభ సీట్లను గెలుచుకుని తన పూర్వ వైభవంకోల్పోయింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేంద్రంలోనూ త్వరలో ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయి. 2024 ఎన్నికలకు ముందుచోటు చేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జనసేనతో కలిసి బిజెపినేతృత్వంలోని ఎన్డీయే కూటమిలోచేరి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించడం జరిగింది. 543స్థానాలు లోక్‌సభలో బిజెపి తర్వాత ఎన్డీయే కూటమిలో 16సీట్లతో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం ఆవిర్భవించింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జెడియు 12 సీట్లతో తర్వాత స్థానంలో నిలిచింది. అయితే 18వ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గతంలో మాదిరిగా స్పష్టమైన ఫలితాలను సాధించలేకపోయింది. మిత్రపక్షాల సాయంలేకుండా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేదు. ఇండియా కూటమి సాధారణ మెజారిటీ 39 సీట్ల దూరంలో ఉంది. బిజెపి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలోలేకున్నా, ఎన్డీయే మిత్రపక్షాలతో కలిసి 293 సీట్లతో మోడీ మూడవ సారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్డీయే సమావేశానికి ముందు చంద్రబాబు, నితీష్‌కుమార్‌లను ఇండియా కూటమి సంప్రదించినట్లు వార్తలు వెలువడినా ఎన్డీయేవైపే తెలుగుదేశం మొగ్గుచూపిం ది. చంద్రబాబు, నితీష్‌కుమార్‌ల తమకున్న మొత్తం 28సీట్లతో బయటకొచ్చి, ఇండిపెండెంట్లు, ఇతరులకు గల 17 సీట్లతో ఇండియా కూటమితో కలిసి కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా, చంద్రబాబు ఎన్డీయే కూటమి పట్ల మక్కువ చూపడంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చంద్రబాబుకు తప్పని సరి. ఇండియా కూటమిలోని భిన్నవైరుధ్యాలు గల తృణమూల్ కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎంకెలాంటి పార్టీల వలన భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను ముందే పసిగట్టిన చంద్రబాబు ఇండియా కూటమికి దగ్గరకాలేకపోయారనే రాజకీయ విమర్శలకు వాదన. గతంలో జరిగిన పరిణామాలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఈవిషయాన్ని గుర్తించే చంద్రబాబు ఎన్డీయేకు మద్దతునిస్తూ కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో మరోమారు కింగ్‌మేకర్‌గా అవతరించారు. కాంగ్రెస్ కూటమికూడా ప్రభుత్వ ఏర్పాటుకుదూరంగా ఉన్నట్టు ప్రకటించడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు సులభతరమైనది. గతంలో వాజ్‌పాయ్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతునిచ్చి, కేంద్ర సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన విషయం విదితమే. అయితే మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను గతపదిసంవత్సరాలుగా పట్టించుకోలేదనే విమర్శల నేపథ్యంలో ప్రస్తుతంచంద్రబాబు మద్దతుతో మరో పర్యాయం మోడీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రయోజనాలను కేంద్రం పట్టిం చుకుంటుందా? రాష్ట్ర విభజన వలన నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్‌కుప్రత్యేక హోదా లభిస్తుందా? అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం చేస్తుందా? పోలవరానికి సహకరించి న నిధులు సమకూర్చుతుందా? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకుంటుందా? అప్పుల కుప్పగా మారిన రాష్ట్రానికి నిధులు సమకూర్చుతుందా? రుణ పరిమితిని పెంచి ఆదుకుంటుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ కేంద్ర సహకారం లేకుండా రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో కేంద్రం, ఆంధ్రప్ర దేశ్ విషయంలో తగిన శ్రద్ధ చూపడం అవసరం. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్రబాబుపై ఎన్నో బాధ్యతలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడం ఆషామాషి వ్యవహారం కాదు. రాజధాని లేనిరాష్ట్రంలో రాజధాని నిర్మించడం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఎన్నికల వాగ్దానాలు నెర వేర్చడం చంద్రబాబు ముందున్న లక్ష్యాలు. ఈ లక్ష్యాలను నెరవేర్చడం కత్తిమీద సాము లాంటిది. కొత్త ముఖ్యమంత్రి ఎలా తన ముందున్న సమస్యలను అధిగమిస్తారో వేచి చూడాలి. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు



**కాకినాడ రూరల్,జూన్ 10(ప్రభాతవార్త):**
కేంద్రంలో ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన సందర్భంగా సర్పవరం జంక్షన్ లో భారతీయ జనతా పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ, 72 మంది క్యాబినెట్ మంత్రులతో బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మిఠాయిలు పంచుకుని బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మీడియాతో బిజెపి నేతలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలన లో దేశం సుభిక్షంగా ఉందని , ప్రపంచంలోనే భారతదేశాన్ని ఉన్నత స్థానంలో ప్రధాని మోడి నిలిపారని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ,జనసేన, టిడిపి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు మంచి తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. మీడియా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి నాని మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని ఆదర్శప్రాయంగా నిలబెట్టిన ఘనత మోడి కే దక్కుతుందన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పైడా భావన ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు, జిల్లా సెక్రెటరీ కాళ్ల ధనరాజు, చోడిశెట్టి రమేష్ బాబు, ఘంటసాల గోవిందరాజులు, పైడా రవీంద్ర, శ్రీదేవి ,పక్కి మణి బాల, రెడ్డి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభని కలిసిన బార్ అసోసియేషన్



**ప్రత్తిపాడు జూన్ 10 (ప్రభాతవార్త):**
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ను ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని న్యాయవాదులు ఎమ్మెల్యే ను కోరారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ విషయాలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొల్లా వీర్రాజు, సీనియర్ న్యాయవాదులు రాజాల చిట్టిబాబు, బుగత శివ, బత్తిన సింహాచలం, అవసరాల దేవి, చామర్తి మూర్తి,గెడ్డం కామేశ్వరరావు, పైల ఎర్రపాత్రుడు, శిడగం శివ,కలవలపల్లి సుజన తదితరులుపాల్గొన్నారు

# టిఫిన్స్, బిర్యానీ హెూటల్స్‌పై కొరవడిన అధికారుల నిఘా

## నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ సెంటర్ నిర్వాహకులు
## రోగాల పాలవుతున్న వినియోగదారులు

**కోనసీమ బ్యూరో( కొత్తపేట) జూన్ 10, ప్రభాతవార్త**
కొత్తపేట మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు ఈమధ్య ఎక్కువయ్యాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇష్టానుసారం హెూటల్స్ నిర్వాహకులు టిఫిన్లు, బిర్యానీలు తయారుచేసి అమ్ముతున్నారు. కల్తీ నూనెలు, రంగులు, కెమికల్స్ వేసి బిర్యానీ తయారు చేస్తున్నారు. అలాగే మటన్ బిర్యానీ కి సంబంధించి ప్రభుత్వం అనుమతి ఉన్న కబేలా నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని కాకుండా ఇతరత్రా ద్వారా సేకరించిన వాటితో బిర్యాని వండుతున్నారు. అలాగే కొన్ని రోజులపాటు ఫ్రిజ్ లలో నిలవ ఉంచిన మాంసాన్ని సైతం వాడుతున్నారు. దీంతో ఆయా ఆహార పదార్థాలను తిన్న ప్రజలకు అనేక ఉదర సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలకు లేదా ఫ్యాక్టరీల్లో వర్క్ చేసేందుకు వెళ్లడం తదితర కారణాల రీత్యా ఆహారాన్ని ఇంట్లో తయారు చేసుకునే తీరిక చాలామందికి ఉండడం లేదు. ఇలాంటి వాళ్లు బయట ఫుడ్ సెంటర్ లను



ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న హెూటళ్ల నిర్వాహకులు ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా బిర్యానీలు, టిఫిన్లను తయారు చేసి విక్రయిస్తున్నారు. టిఫిన్ సెంటర్లలో పూరీలు బజ్జీలు వేసే ఆయిల్ ఎప్పటికప్పుడు మార్చాల్సి ఉంటుంది. కానీ హెూటల్స్ నిర్వాహకులు ఆయిల్స్ మార్చకుండా పదేపదే వాడడంతో హానికర రసాయనాలు అందులో ఏర్పడతాయని సైంటిస్టులు, డాక్టర్లు చెబుతూ వస్తున్నారు.అలాగే టిఫిన్స్ తయారు చేసే మాస్టర్స్ సైతం కనీస శుభ్రత పాటించకుండా వాటిని తయారుచేస్తున్నారు. అయినా సరే ప్రజలు రుచినే చూస్తున్నారు గాని ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. కెమికల్స్ కలిసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల చిన్న వయసులోనే చాలామంది యువకులు గ్యాస్ ట్రబుల్స్ పేగు సంబంధిత క్యాన్సర్లకు గురవుతున్నారు. ఇదంతా తెలిసిన హెూటల్ నిర్వాహకులు మాత్రం శానిటేషన్, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ, పంచాయతీ,వెటర్నరీ అధికారులు గాని హెూటల్స్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హెూటల్స్ లో తనిఖీలు చేసి నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వాడపల్లికి కూటమి నేతల పాదయాత్ర



**కోనసీమ జిల్లా బ్యూరో (రావులపాలెం), జూన్ 10, (ప్రభాతవార్త) :** కొత్తపేటనియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బండారు సత్యానందరావు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా కొత్తపేట మండలం అవిడి గ్రామానికి చెందిన టీడీపీ కూటమి నాయకులు సోమవారం ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. అవిడి గ్రామానికి చెందిన రెడ్డి తాతాజీ ఆధ్వర్యంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామం నుంచి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వరకు పాదయాత్రగా తరలివెళ్లారు. కూటమి నాయకులకు రావులపాలెంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా స్వాగతం పలికారు.

# అస్సైన్డ్ చట్ట సవరణ వెంటనే రద్దు చేయాలి..

## ఎస్సీ, ఎస్టీల భూముల పరిరక్షించాలి

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 10, ప్రభాతవార్త**
ఈ నెల 12న మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కులస్థులకు నష్టం కలిగేలా గత వైసిపి ప్రభుత్వం చేసిన ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధ చట్టం 9/77 చట్ట సవరణను రద్దు చేయాలని మూడు పార్టీల నాయకులు డిమాండ్ చేసారు. ఆ మేరకు ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అయినాపురపు సూర్యనారాయణ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పిట్టా వరప్రసాద్, అమ్ ఆద్మీ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడారు. జగనన్న కాలనీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల నుండి తీసుకున్న అస్సైన్డ్ భూములకు సుమారు రెండున్నర వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన 27 ఎస్సీ, ఎస్టీ పథకాలు తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ రావు రాష్ట్రంలో 33 లక్షల 29వేల ఎకరాలు అసైన్డ్ భూమిని 19 లక్షల 21 వేల మందికి పంపిణీ చేసినట్లుగా గత ఏడాది ప్రకటించారని, వీటిలో సగానికి పైగా అసైన్డ్ భూమి అన్యాక్రాంత మయ్యిందని, ఈ భూమికి కొనుగోలు చేసిన వారికి యాజమాన్యహక్కులు వచ్చే విధంగా అసైన్డ్ చట్టాన్ని సవరించారని తెలిపారు. దీంతో లక్షలాది ఎకరాలు అన్యాక్రాంతమైన ఎస్సీ, ఎస్టీల భూములు ఇతర కులస్థుల చేతిల్లోకి వెళ్లిపోయాయని, 9/77 చట్ట ప్రకారం ఈ భూముల అన్యాక్రాంతమైనప్పటికీ తిరిగి పొందే



అవకాశం ఢీ-ఫారం పట్టాదారులకు వుందన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన సవరణ వల్ల ఈ అవకాశం పోయిందన్నారు. అదేవిధంగా దీంతో బలహీన వర్గాలు జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తెలుగుదేశం కూటమిని గెలిపించారని పేర్కొన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అసైన్డ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితుల్కెన భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు కనీసం ఎకరం భూమి ఇవ్వాలని కొత్త భూసేరణ చట్టం చెబుతుందని, జగన్ ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకోలేదన్నారు. తెలుగు దేశం కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు విషయంలో కొత్త భూసేకరణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రాజెక్టు వ్యయం లక్ష కోట్లు దాటినందున ఆ మేరకు అంచనా వేసి తిరిగి కేంద్రానికి నివేదిక పంపాలని విజ్ఞప్తి చేసారు. జగ్గంపేటలో తెలుగుదేశం ఇచ్చిన హామీ మేరకు గిరిజనుల సౌకర్యార్థం రంపచోడవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్ధరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంతో పాటు వారికి చెల్లించాల్సిన పరిహారాన్ని కూడా పెంచాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ప్రజాపక్షాన్ని నిర్మించి ప్రతిపక్ష పాత్ర పోషించాలని నిర్ణయించామని ఈ మేరకు కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని విస్తృత వేదిక నిర్మిస్తామని వారు వెల్లడిరచారు. సమావేశంలో ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నీరుకొండ ఆధ్వర్యంలో సంబరాలు



**సీతానగరం జూన్ 10 ప్రభాతవార్త.**
మండలంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో కూటమి గెలుపు సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. వెదుళ్ళపల్లి గ్రామంలో వీరన్నచౌదరి ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కత్తిరించి సంబరాలు జరిపారు. దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ మూడవ సారి అధికారంలోకి రావడం దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం ఇవన్నీ గతంలో దేశ అభివృద్ధికి, దేశ సంక్షేమానికి రాజీలేని, బలమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లనే సాధ్యమైందని అన్నారు. గత కొన్నేళ్లుగా తీసుకున్న నిర్ణయాల వల్ల దేశం ఐదవ దేశంగా అవతరించిందనీ, మూడవ సారి అధికారంలోకి రావడం ద్వారా ప్రపంచంలో తిరుగులేని శక్తిగా భారత్ అవిర్భవించబోతున్నదని అన్నారు.రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి ఇతర కూటమిలో పార్లమెంట్ సభ్యులు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసెన అధినేత పవన్ కళ్యాణ్, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఅర్ చౌదరి, మోది సత్తిబాబు, అడబాల గణపతి, బొమ్ములు సతీష్, సాంబెలపు బాలయోగి, బత్తిన ఆంజనేయులు, ఎం రజని తదితరులు పాల్గొన్నారు.

# ఓఎన్జిసి సైట్ వద్ద గ్రామస్తులు నిరసన..

## మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్..



**అంబాజీపేట, జూన్ 10, ప్రభాతవార్త...**
ఓఎన్జీసీకి చెందిన వాహనాల రాకపోకలతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఓఎన్జిసి అధికారులు ఎస్సీ పేటలలో మౌళిక వసతులు కల్పించి, తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కె.పెదపూడి ఓఎన్జీసీ సైట్ వద్ద ఎస్సీ మహిళలు, గ్రామస్తులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అంబాజీపేట మండలం కె. పెదపూడిలో ఓఎన్జీసీ సైట్ వచ్చినట్లుగాని, ఇక్కడ పనులు నిర్వహిస్తున్నట్లు గాని గ్రామ సభలు ఏర్పాటు చేసి, స్థానికులకు తెలియపరచిన దాఖలాలు లేవన్నారు. ఓఎన్బీసీ వాహనాలు తిరుగుతున్న సమయంలోను, సైట్లో పనులు జరిగుతున్నప్పుడు చుట్టు పక్కల ఇళ్లు బీటలు వారి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే రహదారిని, ఇళ్ల వద్ద మరుగుదొడ్లను, మంచినీటిని, విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తమ పేటలలో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఓఎన్ జీసీ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో విజేతలకు ఇ-పోస్ట్ ద్వారా శుభాకాంక్షల సందేశం

## - వినూత్న కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ పోస్టల్‌శాఖ శ్రీకారం

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన ప్రజాప్రతినిధులకు (ఎంపి, ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి) ఈ-పోస్ట్‌ద్వారా అభినందనలు తెలిపేందుకు ఎపి తపాలాశాఖ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ-పోస్ట్ సందేశాల ద్వారా 2024లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపే అవకాశం కల్పించటం ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని పేర్కొంది. విజయం సాధించిన ప్రతి ప్రజాప్రతినిధికి ఈ-పోస్ట్ సందేశాల ద్వారా వారి విజయానికి హృదయపూర్వక అభినందనలు, వారి రాబోయే పదవీ కాలానికి శుభాకాంక్షలు తెలియజేయటానికి ఇది బాగా ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ శాఖ పేర్కొంది. ప్రజలు, అభిమానులు కేవలం రూ.10 రుసుం (జిఎస్టీ అదనం) చెల్లించి తమ దగ్గరలోని ఏదైనా పోస్టాఫీసులో ఈ-పోస్ట్ ద్వారా తమ ప్రియతమ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు పంపవచ్చని తెలిపింది. ఇలా పంపించిన సందేశాలు నేరుగా ఆయా ప్రజాప్రతినిధుల చేతికే చేరుతాయని, తద్వారా అన్ని నియోజకవర్గాల నుంచి విజయం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపే అవకాశం పోస ్టల్ శాఖ కల్పించినట్టు పేర్కొంది. ఈ-పోస్ట్ ద్వారా ప్రజలు 1,55,000 కంటే ఎక్కువ పోస్టాఫీసుల నెట్‌వర్క్ ద్వారా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్, ఫిజికల్ డెలివరీ కలయికతో దేశంలోని ఏ చిరునామాకైనా తమ సందేశాలను పంపవచ్చని, ఇంటర్నెట్ ద్వారా ఈ-పోస్ట్ సందేశాలను సాఫ్ట్‌కాపీగా పంపుతుందని తెలిపారు. అంతేకాకుండా గమ్యస్థానంలో అది హార్డ్‌కాపీ రూపంలో చిరునామాదారునికి డెలివరీ చేయబడుతుందన్నారు.

కేవలం రూ.10కే (జిఎస్‌టి అదనం) , ఎ4 పరిమాణం గల పేజీనీ ఈ-పోస్ట్ ద్వారా పంపించవచ్చని మరిన్ని వివరాలను దగ్గరలోని పోస్టాఫీసుల్లో సంప్రదించవచ్చని గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యలమందయ్య వివరించారు.



# టిడిపి దాడులకు ప్రతి దాడులు తప్పవు

## - మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హెచ్చరిక

**జగ్గయ్యపేట, జూన్ 10, ప్రభాతవార్త :** అధికారంలోకి రావటంతోనే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని, ఇంతటితో అరాచకాలను ఆపకుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రతి దాడులకు తప్పవని మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు సమావేశ మందిరంలో సోమవారం పార్టీ ముఖ్యనాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా టిడిపి అరాచకాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. తమ పార్టీ కార్యకర్తలపై, ఆస్తులపై దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని, తాను ఎంఎల్ఏగా ఉండగా ఏనాడు దాడులను ప్రోత్సహించలేదని అన్నారు. టిడిపి వికృత చేష్టలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. తమ పార్టీ కార్యకర్తలను విచక్షణారహింగా కొట్టటం, ఇండ్లపై రాళ్ళు విసరటం, విలువైన వస్తువులను ధ్వంసం చేయటం, శిలాఫలకాలను, పార్టీ జెండా దిమ్మెలను కూల్చటం వంటి చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. టిడిపి నాయకులు తక్షణమే స్పందించి దాడులను ఆపించాలని, కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దాడులపై పోలీసులకు ఫిర్యాదుచేస్తే నిందితులకు 41ఏ నోటీసు ఇచ్చి పంపిస్తున్నారని, ఇలాగైతే శాంతిభద్రతలు ఎలా అదుపులో ఉంటాయని ప్రశ్నించారు. పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ దాడులు జరిగాయో, ఆస్తులు, శిలాఫలకాలు, జెండా దిమ్మెలు ఎలా ధ్వంసం చేశారో తెలియజేసే ఫోటోలను సమావేశంలో ప్రదర్శించారు. కాగా ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని, టిడిపి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించాలని అన్నారు. జగ్గయ్యపేట ఎంఎల్ఏగా గెలుపొందిన శ్రీరాం రాజగోపాల్‌కు అభినందనలు తెలిపారు. సమావేశంలో యార్డు ఛైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, పార్టీ నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, ఇంటూరి చిన్నా, తుమ్మల ప్రభాకర్, వేల్పుల రవికుమార్, ఆకుల బాజీ, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, జుబేర్ పాల్గొన్నారు.

# నిశ్శబ్ద సునామీలో వైఎస్సార్సీ కొట్టుకుపోయింది

## - రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలయ్య



వృద్ధురాలికి అన్నం తినిపిస్తున్న బాలయ్య

**హిందూపురం, జూన్ 10 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు నిశ్శబ్ద సునామీ సృష్టించారని అందులో వైసిపి కొట్టుకుపోయిందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభివర్ణించారు. తన జన్మదినం సందర్భంగా సోమవారం వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ ఆరోగ్య రథాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ వృద్ధులకు స్వయంగా బాలకృష్ణ అన్నం, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటన నడిపించే సమయం ఆసన్నమైందని చంద్రబాబు పాలనలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం జెవిఎస్ ప్యాలెస్‌లో వేలాది మంది అభిమానుల మధ్య ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. జై బాలయ్య నినాదాలతో ఆ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

# గుంటూరు లాం ఫారంలో ప్రారంభమైన మిరప విత్తనాలు అమ్మకం

## - ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త (హార్టీ),హెడ్ గిరిధర్ వెల్లడి

**అమరావతి, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు లాం ఫారంలో ఈనెల 13 తేదీ నుంచి ఎల్‌సిఎ-625, ఎల్‌సిఎ-643 మిరప రకాల ఫాండేషన్ విత్తనం అమ్మకాలు జరపనున్నట్టు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ తెలిపారు. వీటిలో ఎల్‌సిఎల-643 రకం కాయలు బాగా పొడవుగా, లావుగా అధిక ఘాటు, రంగు కలిగి ఎండిన కాయలు బ్యాడిగ రకం వలే ముడతలు కలిగి ఉంటుందని తెలిపారు. ఈ రకం పచ్చిమిరప మరియు ఎండు మిరపకు అనువైనదిగా తెలిపారు. ఎల్‌సిఎ-625 రకం కాయలు మధ్యస్థ పొడవుతో ఉండి, అధికమైన ఘాటుతో మంచి రంగును కలిగి ఉంటాయని తెలిపారు. కోత ఆలస్యమైనప్పటికీ కాయ రంగును కోల్పోదని తెలిపారు. కాయ నిల్వలో కూడా 2,3 నెలలు రంగును కోల్పోకుండా ఉంటుందని వివరించారు. బెట్టను తట్టుకోగల రకమని, ఎద పెట్టి నాటుకోవటానికి వీలుగా అనుకూలంగా ఉండే రకమని తెలిపారు. విత్తనాలు కొనదలిచ్చిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫాంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు విత్తనం లభ్యత ఉన్నంత వరకు పొందవచ్చని తెలిపారు. కాగా రెండో శనివారం, ప్రతి ఆదివారం శెలవుదినాలని తెలిపారు. కిలో విత్తనం ధర రూ.1,200 అని తెలిపారు. పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫారం నుంచి మాత్రమే పొందగలని పేర్కొన్నారు. కాగా అవేపేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లయితే రైతులు వాటిని ఖరీదు చేసిమోసపోవద్దని గిరిధర్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 99898 09443, 73826 33661 ఫోన్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# వైజాగ్ వెళ్లే వాహనాలను చిల్లకల్లు నుండి దారి మళ్లింపు



**జగ్గయ్యపేట, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం గన్నవరం వద్ద ఏర్పాటుచేస్తున్న సందర్భంగా వైజాక్‌కు వెళ్ళే వాహనాల దారి మళ్ళింపు ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీసులు నిర్వహిస్తున్నారు. ఈనెల 12వ తేదీ ప్రమాణ స్వీకారం ఉన్నందున హైదరాబాద్ వైపు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద విజయవాడవైపుకు వెళ్ళనీయ కుండా వత్స వాయి,

బోనకల్లు వైపుకు ట్రాఫిక్ మళ్ళించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. భారీ వాహనాల దారి మళ్ళింపు ప్ర క్రియ రెండు రోజులపాటు ఉంటుందని చిల్లకల్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

# జనసేనకు ఎన్ని?

>> దగ్గరల్లోని ఐటీపార్కు ప్రాంత మైదానంలో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభలో సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇక మంత్రివర్గంలో జిల్లాల వారికి ఎవరెవరికి అవకాశం కల్పించాలనే దానిపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేసారు. సీనియర్ నేతలతో చర్చలు ఆరంభించారు. ఇప్పటికి జెఎస్పీకి ఎన్ని మంత్రి పదవులు ఇవ్వాలి, బిజెపి నుంచి ఎందరికి అవకాశం కల్పించాలనే అంశంపై ఆయన ఆ రెండు పార్టీల నాయకులతో చర్చించి ఒక అవగాహనకు వచ్చారు. పవన్‌తో కలిపి జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. భారతీయ జనతా పార్టీకి ఒక మంత్రి పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు. జనసేనలో మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ, నాదెండ్ల మనోహర్‌లకు కచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతుంది. మిగిలిన ఒకరు ఎవ్వరో వెల్లడి కావాల్సి ఉంది, బిజెపి నుంచి యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)/ సత్యకుమార్‌లో ఒక్కరికి ఛాన్స్ లభించే అవకాశం ఉందంటున్నారు. భాగస్వామ్య వర్గాలకు మంత్రి పదవులు కేటాయించిన తరువాత టిడిపిలో 20మందికి మంత్రి పదవులు లభించే అవకాశం ఉంది. అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి ఇద్దరు ముగ్గురు సీనియర్స్‌కు తప్పించి మంత్రివర్గంలో సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవచ్చు అంటున్నారు. ఎక్కువగా యువకులకు, వారిలో కనీసం ముగ్గురు తగ్గకుండా మహిళలకు అవకాశం కల్పించాలనుకుంటున్నారంటున్నారు. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, వంగలపూడి వనితల్లో ఒకరి స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఇస్తారంటున్నారు. అయితే జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గతంలో రెండు పర్యాయాలు ఎంఎల్‌ఏగా చేసారు. ఇప్పుడు తాజాగా ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. టిడిపి రాష్ట్ర కోశాధికారిగా ఉన్న తాతయ్యకు వైశ్యసామాజిక వర్గంలో మంచిపట్టు ఉంది. ఆయనకు మంత్రి పదవి ఇస్తే సౌమ్యకు మంత్రి పదవి దక్కే అవకాశంలేదు. ఏలూరు జిల్లా నుంచి మాజీ మంత్రి పార్థసారధికి, ఎన్టీఆర్ జిల్లా నుంచి విజయవాడ తూర్పు ఎంఎల్‌ఏ గద్దెరామ్మోహనరావు/ వసంత కృష్ణప్రసాద్/ బొండా ఉమామహేశ్వరరావుల్లో ఒక్కరికి అవకాశం దక్కేవీలుంటుందంటున్నారు. కృష్ణాజిల్లాలో బందరు శాసనసభ్యుడు కొల్లు రవీంద్రకుగాని, పెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్‌గాని అవకాశం లభించే అవకాశం ఉంది. చంద్రబాబు పార్టీ పరంగా కాకుండా మంత్రివర్గంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా మంత్రి పదవులు ఇచ్చే ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, బిజెపీ, జనసేన కూటమికి మొత్తం అసెంబ్లీ స్థానాలు 175లో 164 లభించాయి, వీటిలో జనసేనకు 21 స్థానాలు, బిజెపికి 8 స్థానాలు లభించాయి. వీరి నుంచి సీఎంతో కలిపి 26 మంది మంత్రివర్గం ఏర్పాటు కావాల్సి ఉంది. మొదట మంత్రివర్గంలో పవన్ చేరతారా? అనే అంశంపై అనుమానాలు వ్యక్తమైనప్పటికి, ఆయన ఢిల్లీలో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రమంత్రి వర్గంలో చేరుతున్నట్లు స్పష్టం చేసారు. ఈ క్రమంలో పవన్‌తో పాటు బిజెపి నాయకత్వం రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం విషయంలో పూర్తి స్వేచ్ఛను చంద్రబాబుకు ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా అవసరమనుకుంటే ఒక్కటి, రెండు మంత్రి పదవులు వదులుకోవడానికి జనసేన సముఖత తెలిపింది. అటువంటి సందర్భంలో స్పీకరు/ డిప్యూటీ స్పీకరు అవకాశాలు కల్పించాలని కోరినట్లు చెబుతున్నారు. ఇక చంద్రబాబు టిడిపి నుంచి మంత్రి పదవులు ఎంఎల్‌ఏలకే ఇస్తారా!, ఎంఎల్‌సీలకు అవకాశం కల్పిస్తారా చర్చనీయాంశంగా ఉంది.

# దుర్గమ్మ సేవలో ప్రముఖులు- నిత్యాన్నదానానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, జూన్ 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను సోమవారం రాష్ట్ర దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాల వల్లవన్, ఏపి ప్రభుత్వ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి ఎం రవిచంద్ర వంటి ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి నూజివీడుకు చెందిన లీలవెంకట సత్య సుబాష్ మరియు ఆయనకుటుంబ సభ్యులు రు.1,10,116ల విరాళాన్ని సోమవారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- భక్తులను రంజింపచేసిన నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నృత్యనీరాజనం భక్తులను రంజింపచేసింది. ఈ కార్యక్రమంలో మంజుశ్రీ నృత్యాలయ కు చెందిన కె మంజుశ్రీ శిష్యబృందం నృత్య ప్రదర్శన సోమవారం భక్తులను అలరించింది.

గణేశ పంచరత్నం, అదివో అల్లదివో, రాజరాజేశ్వరి అష్టకం, కాలభైరవాష్టకం, అష్టలక్ష్మి, శివపంచాక్షరి స్తోత్రం, పలుకేబంగారుమాయెనా, కాళింగనర్తన, తిల్లానా, శివతరంగం, నవదుర్గస్తోత్రం, నారాయణీయం, ఒకపరి ఒకపరి, గజవదనా, భో శంభో వంటి ప్రముఖ కీర్తకనలకు భక్తులను అలరిస్తూ కళాకారులు నృత్య అభినయం ప్రదర్శించారు.



రవిచంద్ర దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ఊపిరి పోసుకుంటున్న అమరావతి

>> చర్యలు తీసుకుంటున్నారు. అమరావతికి వచ్చే రోడ్ల గతంలో ధ్వంసం చేశారు. వీటని తిరిగి నిర్మించేందుకు టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించారు. సగంలో నిలిచి పోయిన భవనాలను యుద్ధ ప్రాతి పదికపై పూర్తి చేయడానికి కంట్రాక్టలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో సచివాలయం, హైకోర్టు పనిచేస్తోంది. టిటిడి ఆధ్వర్యంలో నిర్మించిన వెంకటేశ్వర ఆలయం దాదాపుగా పూర్తి అయ్యింది. ఈ పనులన్నీ ఒకటి రెండు నెలల్లో పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అధికారుల బృందం అమరావతిలోనే బస చేసి పనులను పర్యవేక్షిస్తోంది. అమరావతికి శంకుస్థాపన చేసి 9 సంవత్సరాలు గడిచింది. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి ఇక్కడ పూర్తి స్థాయిలో పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. చంద్రబాబునాయుడు హయాంలో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సుమారు 28 మంది రైతుల నుంచి 34 వేల 385 ఎకరాలు సేకరించారు. అమరావతి అభివృద్ధికి ముందుకు వచ్చిన రైతులకు ఏటా ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున చెల్లించాలని, ఏటా పది శాతం ఈ మొత్తాన్ని పెంచాలని నిర్ణయించారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా రైతులకు ఎలాంటి మొత్తం చెల్లించలేదు. అదేవిధంగా ఈ భూములపై ఆధారపడ్డ కూలీల కుటుంబాలకు నెలవారీ పింఛన్ ఇవ్వాలని అంగీకరించినా వారికి కూడా డబ్బు ఇవ్వలేదు. 2015లో అక్టోబర్ 22న ప్రధాని నరేంద్రమోడీ అమరావతికి శంకుస్థాపన చేశారు. 2017 నుంచి సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. 2019 నుంచి హైకోర్టులో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల కోసం నిర్మించిన నివాసాలు 90 శాతం పూర్తయ్యాయి. కిందిస్థాయి ఉద్యోగుల కోసం నిర్మించిన నివాసగృహాలు కూడా 60 శాతం పూర్తయ్యాయి. జడ్జీల కోసం నిర్మించి కాలనీలో గృహాలు 25 శాతం పూర్తయ్యాయి. అమరావతిలో మొత్తం నిర్మించిన భవనాల్లో 30 శాతం వరకు కేవలం విద్యుత్ కనెక్షన్లు, పైప్‌లైన్లు వేస్తే సరిపోతుంది. అలాంటి స్థితిలో ఒక్కసారిగా నిర్మాణాలు ఆగిపోవడంతో అవి శిథిలావస్తకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. మరో రెండేళ్లలో పూర్తి స్థాయిలో అమరావతి ఒక రాజధానిగా రూపాంతరం పొందుతుందన్న సమయంలో జగన్ ముఖ్యమంత్రి కావడం, ఎక్కడికక్కడ పనులు నిలిపివేయడం జరిగింది. దీనితో ప్రజల ధనంతో నిర్మాణాలు చేపట్టిన సుమారు 20 వేల కోట్ల రూపాయలు వృధా కావడమే కాకుండా, అభివృద్ధికి కోసం భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. సుమారు నాలుగున్నర ఏళ్ల పాటు రైతులు రోడ్కెక్కి ఉద్యమాలు చేశారు. ఈ ఉద్యమాన్ని కూడా అడ్డుకోవడానికి అప్పటి ప్రభుత్వం ప్రయత్నించగా హైకోర్టు మద్దతుగా ఉద్యమం సాగింది. జగన్ మూడు రాజధానుల నినాదం ముందకు తీసుకువచ్చినా అయిదేళ్లలో ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదు. చివరకు హైకోర్టు జోక్యం చేసుకుని ఆరు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించినా వాటిని కూడా అమలు చేయలేదు. రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణలో అద్భుతమైన రీతిలో సచివాలయం నిర్మాణం చేసుకుని పాలన అక్కడి నుంచే ప్రారంభించగా అందుకు భిన్నమైన రీతిలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు మచ్చ ఏర్పడింది. ఎట్టకేలకు చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోనున్న తరుణంలో అమరావతి పునరుద్ధరణ పనులు ప్రారంభం అయ్యాయి.

# ఆ సీనియర్స్‌కు మళ్లీ అవే మంత్రిత్వశాఖలు..

## మరికొందరికి మారిన శాఖలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధానిమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత తన మంత్రిత్వశాఖల చేర్పులు, కూర్పులు మార్పుల్లో సీనియర్లను అలాగే కొనసాగించారు. మోడీని వెన్నంటి 2014నుంచి నిలిచిన బడా నాయకులందరికీ గత మంత్రివర్గంలో నిర్వహించిన శాఖలనే కొనసాగించారు. వీరంతా మోడీకి అత్యంత విధేయులుగా ఉంటూ ఎన్డీయేపై ఎలాంటి విమర్శలు వచ్చినా వెనువెంటనే ప్రతివిమర్శల దాడికి దిగి మోడీని అనుక్షణం కంటికి రెప్పలా చూసుకునేవారు. అందుకేనేమో ప్రధాని మోడీ ఈసారి వారి శాఖలజోలికి కూడా వెళ్లలేదు. దీనికితోడు 100 రోజుల కార్యాచరణ, విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల పెంపు, పన్నుల సరళీకరణ, ఆర్థిక వృద్ధి, రక్షణ వ్యవహారాలు అంతర్గత భద్రతతో పాటు సరిహద్దుల్లో భద్రత వంటివి కీలకం కావడంతో వీటన్నింటినీ సీనియర్లవద్దనే అలాగే కొనసాగించారు. అదే విధంగా పౌరసత్వసవరణ చట్టం, పౌరపట్టిక అమలు వంటివి కూడా ఇపుడు మోడీ ముందున్న తక్షణ బాధ్యతలు. వీటిని అమలుచేయాలి అంటే ఈశాఖల్లో పనిచేసిన పాతమంత్రుల సహకారం ఎంతైనా అవసరం. అందుకే ప్రధాని మోడీ దూరదృష్టితో ఆలోచించి పాతవారిని ఆశాఖల్లోనే కేటాయించారు. ప్రధాని మోడీ తర్వాత రెండోస్థానంలో నిలిచిన రక్షణశాఖకు మళ్లీ రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. అలాగే గత ప్రభుత్వంలో 370వ అధికరణం రద్దు, పౌరసత్వసవరణ బిల్లు, ఒకేదేశం ఒకే ఎన్నిక, జముకాశ్మీర్ లో ప్రత్యేకపాలన వంటివాటిని సమర్థంగా అమలు చేసేందుకు తోడ్పాటునిచ్చిన అమిత్‌షాను హోంమంత్రిత్వశాఖ, సహకారశాఖల్లోనే కొనసాగించారు. మహారాష్ట్రనేత నాగ్‌పూర్‌కేంద్రంగా ఎంపిగా గెలుస్తూ వస్తున్న నితిన్‌జైరామ్ గడ్కరీకి పాతప్రభుత్వంలోని శాఖలే వచ్చాయి. రోడ్డురవాణా, హైవేల శాఖమంత్రిగా కొనసాగేందుకు నిర్ణయించారు. మోడీ తొలికేబినెట్‌లో వైద్యఆరోగ్యశాఖ నిర్వహించి తర్వాత బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని నిర్వహించిన జగత్‌ప్రకాష్ నడ్డాకు ఈసారి మళ్లీ అదేశాఖ వచ్చింది. స్వర్గీయ మంత్రి అరుణ్‌జైట్లీ తర్వాత ఆశాఖను సమర్థవంతంగా నిర్వహించిన మంత్రిగా నిర్మలా సీతారామన్‌కు పేరుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీచేయకపోయినా రాజ్యసభనుంచి ఆమె మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత కేబినెట్‌లో నిర్వహించిన ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలే మళ్లీ ఆమె పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం జైశంకర్ కూడా రాజ్యసభనుంచి వచ్చినవారే. ఆయనకు యధావిధిగా విదేశీ వ్యవహారాలశాఖనే అప్పగించారు. అలాగే గత కేబినెట్‌లో పనిచేసిన పియూష్ వేద్ ప్రకాష్ గోయల్‌కు మళ్లీ అదేశాఖ వచ్చింది. వాణిజ్య మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహించారు. 2019 కేబినెట్‌లో మానవ వనరులు, విద్యా శాఖను నిర్వహించిన ధర్మేంద్రప్రధాన్‌కు మళ్లీ అదేశాఖ రాగా హర్‌దీప్‌సింగ్‌పూరీని కూడా పెట్రోలియం సహజ వాయుమంత్రిత్వశాఖలు వరించాయి. అదేవిధంగా గత కేబినెట్‌లో రైల్వేలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలు నిర్వహించిన అశ్విని వైష్ణవ్‌కు ఆశాఖలకు తోడు ఈసారి సమాచార ప్రసారమంత్రిత్వశాఖ కూడా దక్కింది. అలాగే గత కేబినెట్‌లో నిర్వహించిన శాఖలు కాకుండా ఇతరశాఖలకు వెళ్లిన మంత్రులు కూడా ఉన్నారు. గత కేబినెట్‌లో న్యాయశాఖ నిర్వహించి అనంతరం పదవినుంచి తప్పుకున్న ఈశాన్యరాష్ట్రాలమంత్రి కిరెన్ రిజిజు ఈసారి పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ వ్యవహారాల శాఖకు వచ్చారు. అలాగే గత కేబినెట్‌లో జి.కిషన్‌రెడ్డి ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి, పర్యాటకశాఖలు నిర్వహిస్తే ఈసారి బొగ్గు, గనులు శాఖకు తరలి వెళ్లారు. అలాగే మన్సుక్ మాండవీయ వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలు పర్యవేక్షించారు. ఈసారి ఆయనకు కార్మిక ఉపాధికల్పన యువజన వ్యవహారాలు, క్రీడలశాఖను అప్పగించారు. రాజస్థాన్‌నుంచి ఎన్నికైన సీనియర్‌నాయకుడు గజేంద్రసింగ్ షెకావత్ గత ప్రభుత్వంలో జలశక్తి జలవనరులశాఖను నిర్వహిస్తే ఈసారి కేవలం సాంస్కృతికశాఖ, పర్యాటకశాఖలకు నియమితులయ్యారు. అలాగే భూపేంద్రయాదవ్ కార్మిక శాఖనుంచి పర్యావరణపరిరక్షణ, అటవీశాఖ, వాతావరణ మార్పులుశాఖను చేపట్టారు. గత కేబినెట్‌లో పౌర విమానయానశాఖను నిర్వహించిన గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య ఎం సింధియా ఈసారి కమ్యూనికేషన్లు, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖను స్వీకరించారు. మోడీ 2.0లో పార్లమెంటరీ వ్యవహారాలు శాఖ పర్యవేక్షించిన ప్రహ్లాద్‌జోషికి ఈసారి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్ శాఖలు కేటాయించారు.



# పోరాడి ఓడిన బంగ్లాదేశ్, నాలుగు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా గెలుపు

**న్యూయార్క్, జూన్ 10:** టి20 ప్రపంచ కప్‌లో 21వ మ్యాచ్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లమధ్య జరిగిన ఈ మానయచ్‌లో చివరివరకూ బంగ్లాజట్టు పోరాడినా కేవలం నాలుగు పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికాను బంగ్లాదేశ్ బౌలర్లు తక్కువ స్కోరుకే కట్టడిచేయగలిగారు. ఆరు వికెట్ల నష్టానికి 113 పరుగులుచేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాదేశ్ ఏడు వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలోకేవలం 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో దక్షిణాఫ్రికా 4 పరుగుల తేడాతో విజయం సాధించినట్లయింది. టి20 టోర్నీలో ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు కట్టడిచేస్తున్న దక్షిణాఫ్రికాకు న్యూయార్క్ పిచ్‌పై షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌లో బంగ్లా బౌలర్లు సఫారీలను నిలువరించారు. తంజిమ్ హసన్ షకిబ్ 18 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు సంచలన స్పెల్ వేయడంతో దక్షిణాఫ్రికా టాప్‌గన్స్ పెవిలియన్‌కు పరుగులు తీసారు. 23 పరుగులకే దక్షిణాఫ్రికా నాలుగు కీలక వికెట్లు పడినదశలో హెన్రిచ్‌క్లాసెన్ 46, డేవిడ్ మిల్లర్29 పరుగులుచేసి అడ్డుగోడలా నిలిచారు ఐదో వికెట్‌కు 79 పరుగులుజోడించి జట్టుపరువు నిలిపారు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో దక్షిణాఫ్రికా ఆరువికెట్ల నష్టానికి 113 పరుగులుచేయగలిగింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బానయటింగ్ తీసుకుంది. బౌన్స్ అవుతున్న పిచ్‌పై బంగ్లా పేసర్లు వికెట్లవేట మొదలుపెట్టడంతో ఎక్కువసేపు ఎవ్వరూ క్రీజులో నిలవలేదు. ఓపెనర్ రీజా హెండ్రిక్స్‌ను ఎల్బీగా వెనక్కిపంపిన షకిబ్ మరో ఓపెనర్ క్వింటన్‌డీకాక్‌ను 18 పరుగులవద్ద బౌల్డ్‌చేసి సఫారీజట్టుకు పెద్దషాకిచ్చాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన సఫారీని తస్కిన్ మరో షాక్ ఇచ్చాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్‌ను నాలుగుపరుగులవద్దనే బౌల్డ్‌చేసాడు. కాసేపటికే యువకిశోరం ట్రిస్టన్‌స్టబ్స్ పైతం ఔట్‌కావడంతో సఫారీకి కష్టాలు తప్పలేదు. అప్పుడు హీరో డేవిడ్‌మిల్లర్ 29 పరుగులకు జతగా హెన్రిచ్‌క్లాసెన్ బంగ్లా బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నారు. జట్టు స్కోరు పెంచేందుకు భారీ షాట్లు ఆడి 100ను దాటించారు. తస్కిన్ అహ్మద్ ఓవర్‌లో డేంజరస్ క్లాసెన్ రిషద్‌బౌలింగ్‌లో మిల్లర్‌లు బౌల్డ్‌కావడంతో సఫారీ జట్టు మరో 30వరకూ పరుగులుచేయలేక 113కే పరిమితం అయింది. తర్వాత బ్యాట్‌చేపట్టిన బంగ్లాదేశ్ ఛేదనలో తొలివికెట్ నష్టపోయింది. ఓపెనర్ తంజిద్ హసన్ తొమ్మిదిపరుగులకే ఔట్ అయ్యాడు. దాంతో బంగ్లాకు మొదటి వికెట్‌పడింది. టార్గెట్‌చిన్నదే అయినా కెప్టెన్‌నజ్ముల్‌హుసేన్ శాంటో 9, సీనియర్ ప్లేయర్ లిట్టన్‌దాస్ 10లు ఆచితూచి ఆడుతున్నారు. దాంతో పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ వికెట్‌నష్టానికి 29 పరుగులుచేసింది. ఇంకా జట్టు విజయానికి 85 పరుగులుచేయాలి. చివరి ఓవర్‌లో ఏడు బంతులకు 11 పరుగులు అవసరమైన దశలో చివరి రెండు బంతులవద్దనే మ్యాచ్‌కీలకంగా మారింది.



# రూ.20 లక్షల విలువైన గంజాయి పట్టివేత

## ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** తెలంగాణను గంజాయి, డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గంజాయిని తుదముట్టించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా అక్రమార్కులు ఏదో విధంగా గంజాయి అక్రమ రవాణాకు సిద్ధపడుతూనే ఉన్నారు. దీంతో గంజాయి రవాణాను అడ్డుకోవడానికి ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అలుపెరుగని దీక్షతో గంజాయిని, డ్రగ్స్‌ను పట్టుకుంటూనే ఉన్నారు. తాజాగా, సోమవారం ఖమ్మం పట్టణంలో కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో దాచి ఉంచిన గంజాయిని పట్టుకున్నారు. ఖమ్మం కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో అక్రమార్కులు గంజాయిని మూడు సంచుల్లో దాచి ఉంచారనే సమాచారం అందింది. ఈ సమాచారం అందుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రమేష్ సిబ్బంది కలిసి ముళ్ల పొదల్లో ఉన్న సంచులను బయటకు తీశారు. అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. మూడు సంచుల్లో ఉన్న గంజాయిని తూకం వేయగా, 39.5 కిలోలుగా. దీని విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని సిఐ రమేశ్ తెలిపారు. ఒడిశా భువనేశ్వర్ ప్రాంతాల నుంచి ఈ గంజాయిని తీసుకునివచ్చి ఎవరికీ అనుమానం రాకుండా కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదలను ఎంచుకుని దాచి ఉంచారని పోలీసులు భావిస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు వస్తున్నారనే సమాచారంతో అక్రమ రవాణాదారులు పారిపోయినట్లు తెలియవచ్చింది. ఈ దాడిలో సిఐ రమేశ్‌తో పాటు సిబ్బంది బాబు సుధీర్, హరీష్, వెంకటేశ్, విజయ్, హన్మంతరావు, స్వరూప పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్న సిఐ, సిబ్బందిని డీసీ జనార్ధన్ రెడ్డి, ఏసీ గణేశ్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.

# నేడు ఎడ్‌సెట్-2024 ఫలితాలు విడుదల

## మే 23న నిర్వహించిన పరీక్షకు 87 శాతం హాజరు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఎడ్ కాలేజీల్లో 2 సంవత్సరాల బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2024 పరీక్ష ఫలితాలు నేడు (మంగళవారం) విడుదల కానున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 23న పరీక్షను నిర్వహించగా.. పరీక్షకి 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్‌సెట్ పరీక్షను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. పరీక్షకి రెండు రాష్ట్రాల నుంచి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 పరీక్షకి హాజరయ్యారు. ఎడ్‌సెట్-2024కి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్ సెట్-2024 పరీక్షని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించింది. ఎడ్‌సెట్ ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు.

# నేటితో ముగియనున్న ఇ సెట్-2024 కౌన్సెలింగ్ దరఖాస్తు ప్రక్రియ

## 14 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించి మొదటి విడత దరఖాస్తుల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసి స్లాట్ బుక్ చేసుకోవడం నేటితో ముగియనుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సోమవారం ప్రారంభించగా.. మొదటి రోజు 4857 మంది హాజరైనట్టు అడ్మిషన్స్ కన్వీనర్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్లను ఈ నెల 14 వరకు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 18న సీటు అలాట్ మెంట్‌ను చేపట్టనున్నారు. ఇసెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థులు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రారంభమైన పిజి ఇసెట్-2024 పరీక్షలు

## మొదటిరోజు 92శాతం హాజరు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి ఇ సెట్-2024 పరీలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షలకు 92.82 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష హైదరాబాద్‌తోపాటు వరంగల్‌లోనూ ప్రశాంతంగా జరిగినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కన్వీనర్ అరుణ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 12న జారీ చేయగా.. పరీక్షలను ఈ నెల 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. మొత్తం 19 కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. పీజీఈసెట్-2024 నోటిఫి కేషన్‌ను మార్చి 12న జారీ చేయగా.. మార్చి 16 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖా స్తులను స్వీకరించారు. పరీక్షలను హైదరా బాద్, వరంగల్‌న రీజినల్ కేంద్రాల్లో నిర్వ హించనున్నారు. మొదటి రోజు(సోమవారం) పరీ క్షలకు 12,938 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 12,077 మంది హాజరయ్యారు. పరీక్షలు ఈ నెల 13 వరకు ఆన్‌లైన్‌లో కొనసాగనున్నాయి.

# నేడు ఎస్‌ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు పూర్తి

## 13తో ముగియనున్న పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. ఈ నెల 13తో పరీక్షలన్నీ పూర్తి కానున్నాయి. గత సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం కాగా ఆరో రోజున బయలాజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకి 84.69 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలో బయలాజికల్ సైన్స్ పరీక్షకి 22,911 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 19,403 మంది పరీక్షకి హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు. పరీక్షలు ఈ నెల 13తో ముగియనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించగా.. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యధావిధిగా నిర్వహించగా.. సైన్స్ పరీక్షను మాత్రం రెండు రోజులపాటు నిర్వహించారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించగా .. సోమవారం పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. నేడు(మంగళవారం) సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది.

# నకిలీ మందుల తయారీని అణచివేస్తాం

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు నియామకపత్రాలు అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నకిలీ మందుల తయారీని ఉక్కు పాదంతో అణచివేయడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నకిలీ మందులను నియంత్రించడానికి నిరంతర పర్యవేక్షణ కోసం నూతనంగా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల నియామకాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మెరిట్ ఆధారంగా ఎంపికైన 17 మంది డ్రగ్ ఇన్స్‌పెక్టర్లకు మంత్రి దామోదర నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో నకిలీ మందుల తయారీని అరికట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. నూతనంగా ఎంపికైన 17 మంది డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు శాఖ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నకిలీ మందుల నివారణకు నిరంతర పర్యవేక్షణ కోసం నూతన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల నియామకాన్ని చేపట్టామన్నారు. ఎంతో బాధ్యతగా సమాజ హితం కోసం ఉద్యోగ విధులను నిర్వహించాలని నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఇంచార్జి డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ఆర్‌వి కర్ణన్, జేడీ రామ్‌దాన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంతో ఎంపి బలరాంనాయక్ భేటీ



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మర్యాదపూర్వంకగా కలిశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచిన బలరాం నాయక్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# కౌలు రైతులకు వానకాలం నుంచే రైతుభరోసా అమలుచేయాలి

## సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకి ఈ వానాకాలం నుంచే రైతు భరోసాని అమలు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సోమవారం జరిగిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం తీర్మానం చేసినట్టు పార్టీ తెలిపింది. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కౌలు రైతులు 30 శాతానికి పైగా వ్యవసాయం చేస్తున్నారని తెలిపింది. రైతుల ఆత్మహత్యల్లో సగం మంది కౌలు రైతులేనని గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో పంటల బీమా సౌకర్యం లేదని నాయకులు తెలిపారు. ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించే విధంగా పంటల బీమా అమలు చేయాలని కోరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల వరు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని, రుణమాఫీ వెంటనే అమలు చేయగలిగితే వానాకాలం సాగు పెట్టుబడికి రైతులకు ఉపయోగం జరుగుతుందన్నారు. లేకపోతే మళ్లీ రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, గత బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సీపీఎం.. వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

# సింగరేణి డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** సింగరేణి వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వేల మంది కార్మికుల పిల్లలు వేచి చూస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. త్వరలోనే సింగరేణి ఉద్యోగుల వయోపరిమితి పెంపు కల నెరవేరనుంది. అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల 35 నుంచి 40 ఏళ్ల వయో పరిమితి పెంపు సమస్యలను అనేక సార్లు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్య పరిష్కారమయ్యేలా ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ కృషి చేశారు. దీనివల్ల వేలాది మంది కార్మికుల పిల్లలు లబ్ది పొందే అవకాశం ఉంది. కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ కేవలం ఐఎన్‌టీయూసీనేనని మరోసారి రుజువైందని ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ పేర్కొన్నారు.

# వర్ష ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,నజూన్ 10, ప్రభాతవార్త:** రానున్న వర్షాలు, వరదలు పరిస్థితిపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో వర్షాకాలంలో ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయని ముందస్తుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసూకవాలన్నారు. మిషన్ భగీరథలో భాగంగా కొత్త కనెక్షన్‌లు, పాత కనెక్షన్‌లపై సమీక్షించారు. పురాతన భవనాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదలపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుని చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల పారిశుధ్యం పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని, కలుషిత నీటి వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అవసరమైన చోట చర్యలు తీసుకోవాలన్నారు. హోటళ్లు, మార్కెట్‌లు, దుకాణాలలో నిల్వ ఉంచే వస్తువులపై నిఘా ఉంచాలన్నారు. వ్యాధుల ప్రబలే అవకాశం ఉంటే వాటిని తాత్కాలికంగా నిషేదించాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారుల సహకారంలో ఓఆర్ఎస్ ప్యాకెంట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మహిళాశక్తి పథకం కింద పాఠశాల యూనిఫాం కట్టుడం దాదాపు పూర్తయిందని పాఠశాలలు ప్రారంభంలోనే విద్యార్థులకు యూనిఫాం అందించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శితో పాటు కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గోదావరిలో మునిగి ఇద్దరు మృతి

## అశ్వారావుపేటలో విషాదం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 10, ప్రభాతవార్త:** అశ్వారావుపేట వాసులు గోదావరిలో స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు మునిగి మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్‌కు చెందిన 15 మంది ఎపిలోని వేలేరుపాడు మండలం కట్కూరు గ్రామంలో గల శివాలయం దర్శనానికి వెళ్ళారు. ఈ క్రమంలో ఆలయం వద్ద గల గోదావరి నదిలోకి స్నానానికి వెళ్ళిన క్రమంలో ప్రమాదవశాత్తు అల్లంశెటి ట నాగమణి(45), అల్లంశెట్టి తేజ శ్రీనివాసరావు(23)లు నీటిలో గల్లంతయ్యారు. గమనించిన తోటివారు గగ్గోలు పెట్టగా గజ ఈతగాళ్ళు వారి కోసం గాలించారు. కొంత సేపు తరువాత ఇరువురిని విగత జీవులుగా గట్టుపైకి తీసుకువచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకు మరణించడంతో కుటుం బంలో విషాదం అలముకుంది. నాగమణి అశ్వారావుపేటలో బత్తాయి జ్యూస్ వ్యాపారం చేస్తుండగా, శ్రీనివాసరావు కిరాణా దుకాణంలో పనిచేస్తున్నారు.

# విద్యుత్ అక్రమాలపై విచారణ వేగవంతం

## కమిషన్ ముందుకు ప్రభాకర్‌రావు, అర్విండ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల అక్రమాలపై కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ముందు బిఆర్ఎస్ హయంలో కీలకంగా వ్యవహరించిన ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి డి ప్రభాకర్‌రావు. అప్పటి విద్యుత్ శాఖ ముఖ్య కార్యాదర్శిగా (ప్రస్తుతం ఇరువురు మాజీలు) పనిచేసిన అర్విండ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందం, ఇతర అంశాలపై వారి నుండి విచారణ కమిషన్ పలు వివరాలను సేకరించింది.

కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసే విషయమై ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర విద్యుత్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. అలాగే అదే సమయంలో రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల విషయంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ అవినీతి, అవకతవకలపై విచారణకు ప్రత్యేకంగా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో నిజ నిర్ధారణ కోసం ఇప్పటికే కమిషన్ బహిరంగంగా ప్రజాభి ప్రాయాన్ని సేకరించింది. అలాగే ఈ అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులు, విద్యుత్ రంగ నిపుణులు, సంస్థల నుండి సూచలు, ఇతర సమాచారాన్ని తీసుకుంది.

# గాయత్రీ సహకార బ్యాంక్‌లో యాదగిరి బ్యాంక్ విలీనం

## తెలుగు రాష్ట్రాల్లో 39 బ్రాంచీల ద్వారా సేవలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెండు సహకార అర్బన్ బ్యాంకులు విలీనం అయ్యాయి. తెలంగాణలోని భువనగిరి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కోపరేటివ్ అర్బన్ బ్యాంను జగిత్యాలలోని గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో విలీనం చేస్తూ రెండు బ్యాంకుల పాలకవర్గాలు నిర్ణాయం తీసుకున్నాయి.

ఈ మేరకు సహకార శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విలీనం తదుపరి తక్షణం అంటే సోమవారం నుండి అమల్లోకి వస్తుందని గాయత్రీ బ్యాంకు సిఇఒ బి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 వ తేదీ నుండి లక్ష్మీ నరసింహస్వామి సహకార అర్బన్ బ్యాంక్ 6 బ్రాంచీలు గాయత్రి బ్యాంకు బ్రాంచీలుగా పనిచేయాలని వివరిం చారు. గాయత్రీ బ్యాంక్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 39 బ్రాంచీలతో ఖాతాదారులకు సేవలు అందిస్తోందన్నారు.

యాదగిరి అర్బన్ బ్యాంక్ గ్రాయత్రీలో విలీనం కావడంతో తమ బ్యాంకు బ్రాంచీలు 45కు చేరుకున్నాయని తెలిపారు. ఈ విలీనం తర్వాత 1,635.86 కోట్ల రూపాయల డిపాజిట్లు, 1,177.82 కోట్ల రుణాలతో 2,813,68 కోట్ల రూపాయల మేర వ్యాపారానికి చేరుకున్నట్లు వెల్లడించారు. గాయత్రి బ్యాంకు 7.49 లక్షల మంది ఖాతాదారులతో దక్షిణాది రాష్ట్రాల్లోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు సంస్థాగత మార్పులు

## ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు సంస్థాగత మార్పులు చేపట్టినట్లు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) సిఎండి కె వరుణ్‌రెడ్డి తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్ లో సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు తగ్గించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరూ విధిగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం, నాసిరకం పరికరాలు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం తదితర వాటితో విద్యుత్ ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని వివరించారు. వీటిని నివారించేందుకు అన్ని రకాల సంస్థాగత మార్పులతో పాటు, సర్కిళ్ల వారీగా డిఇలను నోడల్ సేఫ్టీ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు. ఎన్పీడీసీఎల్‌లో జీరో విద్యుత్ ప్రమాదాల సంస్థగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నెహ్రూకు, మోడీకి ఏవిధంగా పోలిక?

## టిపిసిసి ఇంటలెక్చువల్ సెల్ చైర్మన్ అనంతుల శ్యామ్‌మోహన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని నెహ్రూకి, ప్రధాని మోడికి ఏవిధంగా పోలిక ఉందని టిపిసిసి ఇంటలెక్చవల్ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను ఓడించాలని చూశారన్నారు. అందుకే సీట్లు తగ్గాయని లేకపోతే పెరిగేవి అన్నారు. ఇండియా కూటమికి 100 సీట్లు కూడా రావని అని సర్వేలు చెప్పాయన్నారు. కానీ ప్రజలు 230 సీట్లలో గెలిపించారన్నారు. కాంగ్రెస్‌కు 100 సీట్లు వచ్చాయన్నారు. రాహుల్‌గాంధీ పాద యా త్ర వల్ల ఇన్ని సీట్లు సాధ్యమయ్యాయన్నారు. అనేక సంక్షేమ పథకాలు నెహ్రూ తీసుకుని వచ్చారని, పదేళ్లలో మోడీ ఏమి చేశారంటూ ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్, కొండలు, గుట్టలకు రైతుబంధు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్, కొండలు, గుట్టలకు రైతు బంధు ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా రైతు బంధు ఇవ్వదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రుణమాఫీ ఆగస్టు 15వ తేదిలోగా చేసి తీరుతామన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు స్పీకర్ ఫార్మట్‌లో రాజీనామా లేఖను సిద్దం చేసుకోవాలన్నారు. హరీష్‌రావు ఇచ్చిన ఛాలెం జ్‌కు కట్టుబడి ఉండాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుతులకు అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అన్నా రు. ఇప్పటి వరకు 68 మంది లక్షల మంది రైతులకు ఏడువేల ఆరువందల 25కోట్ల రైతు బంధు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2022-23లో వాళ్లు ఇచ్చిన తేది కంటే ముందు కాంగ్రెస్ నప్రభుత్వం అకౌంట్‌లో వేసిందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్టు తప్పదన్నారు. రైతు భరోసాకు విధి విదానాలు రూపొంది స్తున్నామన్నారు. ఆరుగ్యారంటీల అమలు చేయ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హరీశ్‌రావు తన ఉనికి కాపాడుకోవడానికి ప్రయ త్నం చేస్తున్నారన్నారు.

# మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్ వెలికితీత

## ఓఎస్డీ సాయిమనోహర్, ఎఎస్పీ పరితోష్ పంకజ్

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీట్రాప్స్‌ను పోలీసులు వెలికి తీసారు. మండంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతం, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల ప్రాంతాలలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం స్పెషల్ పార్టీ ఛత్తీస్‌ఘడ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సోమవారం ఏరియా డామినేషన్ చేపట్టారు. ఏరియా డామినేషన్ ఆపరేషన్‌లో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీలు వారికి సంబంధించిన జంతువులు సంచరించే ప్రదేశాలలో అమర్చిన 70 బూబీట్రాప్స్‌ను గుర్తించారు. మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, ఆదివాసీలకు మంచి చేస్తున్నామని చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయిమనోహర్ భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్తంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీలు, బూబీట్రాప్స్ వలన ఇప్పటికే చాలా మంది ప్రాణాలను కోల్పోవడం, తీవ్రంగా గాయాల పాలవ్వడం జరుగుతుందని అన్నారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం ఏరియాలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మరణించడం జరిగిందని, ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు వ్యవసాయ రీతా అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని అన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ సారధ్యంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.



# అందరివాడు బండారుకి మంత్రి పదవి ఇవ్వాలి..



**కోనసీమ బ్యూరో ( కొత్తపేట) జూన్ 10, ప్రభాతవార్త**

నియోజకవర్గంలోనే కాకుండా కోనసీమ వాసుల మన్ననలు పొందిన బండారు సత్యానంద రావు కి మంత్రి పదవి ఇవ్వాలని కొత్తపేట నియోజకవర్గ ప్రజానీకమే కాకుండా కోనసీమ జిల్లా వాసులు బలంగా కోరుతున్నారు..వివాద రహితుడు సున్నిత మనస్కుడు అయినా సత్యానందరావు అందరివాడిగా పేరుగాంచారు.జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ సాధించారు. ప్రత్యర్థులను సైతం గౌరవిస్తూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సత్యానందరావు సంక్షేమ పథకాలు అందించడంలో ఎన్నడూ ఎవరి పట్ల వివక్ష చూపలేదు.అభివృద్ధిని అడ్డుకోలేదు. కుల మతాల సమతుల్యం పాటించారు.అటువంటి మంచి మనస్తత్వం కలిగిన బండారు కు మంత్రి పదవి లభిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అందరూ భావిస్తున్నారు.సీనియర్ నాయకుడుగా ఆయనకు ఉన్నటువంటి అపార అనుభవం దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ఆయనకు మంత్రిపదవి వరించాలని ప్రాంతాలవారీగా దేవుని ఆశీస్సులు కోరుతూ పాదయాత్రలు చేస్తున్న కార్యకర్తలు అభీష్టం కనుగుణంగా జిల్లా వాసుల అభ్యర్థన మేరకు ఆయనకున్న ప్రజాధరణను గుర్తించి మంత్రి పదవి ఇవ్వవలసినదిగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి బీర ఇస్సాక్ జిల్లా సాధికారిక టిడిపి గౌడ అధ్యక్షులు మిద్దె ఆదినారాయణ మాజీ ఎంపీటీసీ కముజు గంగాధర్ సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి తదితరులు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ని కోరుచున్నారు.

# అప్పనపల్లిలో పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మామిడికుదురు.జూన్10 ప్రభాతవార్త.**

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధానమంత్రి గా నరేంద్రమోదీ మూడవ సారి హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా కూటమి నేతలు అప్పనపల్లి లో విజయోత్సవాలు జరుపుకున్నారు.జనసేన నేత తులా బ్రహ్మాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ విజయోత్సవాల్లో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్ పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం గ్రామంలో ని అరుంధతీ పేటకు చెందిన పేదలకు దుప్పట్లు,చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాసంశెట్టి వెంకటరమణ,మేడేపల్లి చిన సత్యనారాయణ,కంకిపాటి నరసింహారావు,బీజేపీ నాయకులు మెండా ఆదినారాయణ,కంకిపాటి సుబ్బారావు,నక్కా త్రిలోచనరావు, నుదురుమాటి సత్య మాణిక్యం టీడీపీ నేతలు సుందరనీడి చిన్ని,బొలిశెట్టి శివ,పాటి గోవింద్,పాటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గేష్‌ని కలిసిన తుమ్మలపల్లి



**కిర్లంపూడి/గండేపల్లి జూన్ 10 (ప్రభాతవార్త):**

నిడదవోలు ఎమ్మెల్యేగా గెలుపొందిన తూర్పుగోదావరి జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ ని జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేక వీరబాబు,మాదారపు వీరబాబు,కాయల మణికంత,గోకేడా ప్రసాద్,పత్తి బాబి,తోట మణికంఠ నాయుడు పాల్గొన్నారు.

# అగ్ని బాధితురాలకు ఉచిత మందులు నగదు అందజేత



**కోనసీమ జిల్లా బ్యూరో (రావులపాలెం ), జూన్ 10, ప్రభాతవార్త**

కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని ఆలమూరు గ్రామ శివారు వెలమల వీధిలో ప్రమాదవశాస్తు పూరిల్లు దగ్గమైంది ,విషయం తెలుసుకున్న కొత్తపేట కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి రౌతు ఈశ్వరరావు బాధితులను పరామర్శించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు, బాధితురాలు మట్ట సత్యవతి సత్యనారాయణకు సోమవారం వెయ్యి రూపాయలు నగదును అందించినట్లు రౌతు తెలిపారు కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వం కూడా బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని ఆయన కోరారు.

# తొలకరికి వరి నాట్లు ప్రారంభం అవుతున్న రైతాంగం..

## ప్రధాన పంట కాలవలు పూడిక, చెత్తాచెదారంతో నిండిన వైనం.. పట్టించుకోని ఉన్నత అధికారులు..

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో(కడియం) జూన్ 10, ప్రభాతవార్త**



వివరాల్లోకెళ్తే కడియం మండలం లోని వివిధ గ్రామాలకు వ్యవసాయ భూములకు అవసరమైన ప్రధాన పంట కాలువ మడికి నుండి దుళ్ళ మీదుగా ఏడద వరకు ఉన్న ఈ కాలవ గత కొన్ని సంవత్సరాలుగా మట్టి చెత్త చెదారాలతో నిండిపోయి దర్శినిస్తున్నాయని, ఈ కాలువ మీద ఆధారపడి అనేక వందల మంది వరి సాగు చేయడం జరుగుతుందని గతంలో అనేకసార్లు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన రైతులు పట్టించుకోని క్రింది స్థాయి అధికారులు, ఇకనైనా ఉన్నత అధికారులు పట్టించుకుని తక్షణమే కాలువ పూడిక తీసి తొలకరి వరి సాగుకు నీరు అందేలా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# గర్భిణీలు పోషక విలువలు గల ఆహారం స్వీకరించాలి

### డాక్టర్ రాజీవ్



**శంకవరం జూన్ 10 ప్రభాతవార్త**

గర్భిణీలు పోషక విలువలు గల ఆహారం స్వీకరించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు మండల కేంద్రమైన శంకవరంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారి డా. ఆర్ వి వి.సత్యనారాయణ ఆధ్వర్యం ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి, పీహెచ్ లో డెలివరీ మీద అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో 20 మంది గర్భిణీ స్త్రీలకు డా..శ్రీ రామ్ రాజీవ్ కుమార్ వైద్య పరీక్షలు చేసి 4 హై రిస్క్ ప్రెగ్నెన్సీ గా గుర్తించారు. గర్భిణీ స్త్రీలు తెలుసుకోవలసిన పౌష్టిక మరియు రక్త హీనత లేకుండా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని నిత్యం ఆకు కూర పప్పు దినుసులు పోషక విలువలు ఉండే ఆహారం స్వీకరించాలని దీని ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని ఆయన సూచించారు ంఈ కార్యక్రమం సి హెచ్ ఓ మేరీమణి పీహెచ్ ఎన్ మరీ, వెంకట లక్ష్మి ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..

# ముగిసిన కంప్యూటర్ శిక్షణ తరగతులు



**కోనసీమ జిల్లా బ్యూరో, (రావులపాలెం), జూన్ 10, (ప్రభాతవార్త) :**

రావులపాలెం శ్రీ సత్యసాయి సేవాకేంద్రంలో సుమారు రెండు నెలల పాటు నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి అన్నారు. ఏప్రియల్ 15వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు కంప్యూటర్ (డిసిఏ) శిక్షణ పొందిన 130 మందికి సోమవారం సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంప్యూటర్ ఆవశ్యకతను వివరించి పుట్టపర్తి,శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, స్థానిక సేవాసంస్థలు చేస్తున్న సేవలను కొనియాడారు. కంప్యూటర్ ట్రైనర్ చి.కర్రి సురేందర్ రెడ్డిని దుశ్శాలువా కప్పి అభినందించారు. జూలై నెలాఖరు వరకు జరిగే కంప్యూటర్ (డిసిఏ) కోర్సు కొత్త బ్యాచ్ కు సుమారు 50 మంది పిల్లలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొవ్వూరి వివేకానంద రెడ్డి, సమితి కన్వీనర్ కొవ్వూరి బ్రహ్మారెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, ఎస్.వి.ఎస్.రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, మన్యం పర్వతవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# కందుల చిట్టిబాబు టిడిపికి కొండంత అండ

**గండేపల్లి జూన్ 10 (ప్రభాతవార్త):**

స్వర్గీయ కందుల కొండయ్య దొర సోదరుడు జెడ్ రాగంపేట గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు తెలుగుదేశం పార్టీకి మండలానికి కొండంత అండ అని నీలాద్రిరావుపేట తెదేపా నాయకులు కార్యకర్తలు అన్నారు.సోమవారం గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట సగర సంఘ సభ్యులు కందుల చిట్టిబాబును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కందుల చిట్టిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం హయంలో ప్రతి గ్రామం సంక్షేమ అభివృద్ధిలో పయనిస్తుందని దానికి మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. నిలాద్రిరావుపేట గ్రామంలో తెదేపాకు ఎప్పుడు లేనంత మెజార్టీ రావడంలో కృషి చేసిన సగర సంఘ సభ్యులకు నా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సగర సంఘ సభ్యులు కందుల చిట్టిబాబుకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘ సభ్యులు అప్పారావు, కృష్ణ, శ్రీను, నక్కా వెంకన్న వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ ఎంతో కీలకమైనది..



**అంబాజీపేట, జూన్ 10, ప్రభాతవార్త..**

విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని,ఉపాధ్యాయులు, పెద్దలు చెప్పే ప్రతీ విషయాన్ని విని నేర్చుకోవడం విద్యార్థులకు ఉండాల్సిన ఉత్తమ లక్షణమని ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు,మోకా ప్రకాష్,ఎస్సై కె.చిరంజీవి అన్నారు.అంబాజీపేట శాఖా గ్రంథాలయంలో గత నెల రోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ ముంగిపు కార్యక్రమం గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం, యవ్వనంలోనే నేర్చుకొని, చదువుకునే అవకాశం లభిస్తుందని, సద్వినియోగం చేసుకున్నప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతామన్నారు.చెడు అలవాట్లకు లోనుకాకుండా, చదువును నిర్లక్ష్యం చేయకుండా మంచి ప్రణాళికతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణా శిబిరానికి వచ్చిన 25 మంది విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు, మెడల్ను అందజేశారు. అనంతరం ఎంఈఓలను, ఎస్సైని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యోగా గురువు యోగా శ్రీనివాస్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సమిష్టిగా మరెన్నో విజయాలు సాధించాలి..

### ఎమ్మెల్యే సుభాష్ కు అభినందనలు తెలిపిన కూటమి శ్రేణులు..



**అంబాజీపేట, జూన్ 10, ప్రభాతవార్త..**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన, బిజెపిల సమిష్టి కృషితోనే ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఘన విజయం సాధించారని టిడిపి, జనసేన నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ కు అమలాపురంలో ఆయన స్వగృహం వద్ద పలువురు నాయకులు సోమవారం అభినందనలు తెలిపారు. దుశ్శాలువా, పూలబొకెతో ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించేందుకు కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపతి వీర రాఘవులు,బొంతు గంగాధర రావు, కొర్లపాటి గోపి,మైపాల తాతాజీ,దొమ్మేటి రామారావు, అరిగెల బలరామ్మూర్తి,గుత్తుల సూర్యనారాయణ, సుంకర పేరయ్య నాయుడు,మంచాల నోకేష్, ఎర్ర శ్రీను, కామిశెట్టి పండు, అరిగెల రామకృష్ణ, బందన రంగ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు





**గండేపల్లి జూన్ 10 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లిలో ఘనంగా సినీనటుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద గండేపల్లి నందమూరి యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి భారీ బాణాసంచా పేలుళ్ల మధ్య కేక్ కటింగ్ చేసుకుని జై బాలయ్య జై జై బాలయ్య అంటూ నినాదాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదినం వేడుకలకు గ్రామ పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి, ఇప్పిర్ల బాబి,ఇప్పిర్ల సురేష్, చాగంటి సత్యనారాయణ, వెంపాటి రాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ రెడ్డి సుబ్బారావు,సుంకవల్లి రమేష్,పెద్దలు యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మేని ఛాయ కోసం పంచదార!



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.
మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....**
సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు



పెదువులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..**
చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

వృద్ధాప్య ఛాయలు రానీయకుండా...
చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం. వంటి లక్షణాలు ద్వారానే వయసు పైబుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల



చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించకుండా చేస్తుంది.
దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...**
చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. □

# తనలా బాల్యంలేని వాళ్లకు అండగా..



**'శూర్పణఖలా ముక్కూచెవులూ కోసి పంపిస్తాం.. వివస్త్రను చేసి ఊరంతా ఊరేగిస్తాం.. ముక్కలు ముక్కలుగా నరికి నీ ఆనవాళ్లే కనిపించకుండా చేస్తా'.. ఇలాంటి బెదిరింపులే కాదు, ఎన్నో దాడులకూ గురయ్యారు డాక్టర్ కృతి భారతి. కానీ ఆవేమీ ఆమె యజ్ఞాన్ని ఆపలేకపోయాయి. కాబట్టే వేలమంది చిన్నారులు బాల్యవివాహాల నుంచీ, మరెంతో మంది నరకప్రాయమైన జీవితం నుంచీ బయటపడ్డారు.**

అర్ధరాత్రి.. తలుపునెవరో దబదబా బాదుతున్నారు. ఎవరని అడిగితే సమాధానం లేదు. రెట్టించి అడిగితే ఎక్కిళ్లతో కూడిన ఏడుపు. కంగారుపడిన కృతి తలుపు తీస్తే.. పదహారేళ్లమాయి. లోపలికి తీసుకెళ్లి, ఆమె దుఃఖం ఆగేవరకూ అలాగే పొదివి పట్టుకున్నారామె. తేరుకున్నాక నెమ్మదిగా తన గురించి చెప్పిందా అమ్మాయి. ఏడాది వయసులో పెళ్లైందామెకు. పదహారేళ్లు వచ్చాయని తల్లిదండ్రులు ఆమెను అత్తారింటికి పంపాలనుకున్నారు. కట్టుకున్న వాడికి 69 ఏళ్లు. నేను వెళ్లను, చదువుకుంటాననంటే బెదిరించి మరీ పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. కృతి గురించి తెలుసుకున్న ఆ చిన్నారి అర్ధరాత్రి ఇంటి నుంచి పారిపోయింది. చిమ్మ చీకటిలో ఎడారిలో కాలినడకన ప్రయాణించి కృతిని చేరుకుంది. ఆమె కథనంతా విన్న కృతి చలించిపోయారు. ఆమె తరపున పోరాడి, ఆ వివాహం రద్దయ్యేలా చేశారు. ఆపై చదువు చెప్పించి, జీవితంలో స్థిరపడే వరకూ తోడు నిలిచారు. ఇలా ఒక్కరూ ఇద్దరూ కాదు. ఎంతోమంది బాల్యవివాహాలు రద్దవ్వడానికి కారణమయ్యారీమె ఇంత చేస్తున్న కృతిదీ విషాదగాథే !

**పక్షవాతానికి గురై....** కృతిది రాజస్థాన్ బోధ్‌పూర్. కడుపులో పడగానే వాళ్లమ్మను నాన్న వదిలేశారు. అబార్షన్ చేయించుకొని మరో పెళ్లి చేసుకోమని ఎంతోమంది సలహా లిచ్చినా తల్లి వినలేదు. దీనికితోడు అనారోగ్యం తలెత్తి కృతికి ఏడో నెలలోనే జన్మనిచ్చారు. పుట్టకముందే తండ్రి దూరమయ్యాడు. తల్లి అనారోగ్యానికీ కారణమైందని ఆమెను అంతా నష్టజాతకురాలని పిలిచేవారు. కనిపిస్తే చీదరించుకునేవారు. ఆకారణంగా కొట్టేవారు. చాలదన్నట్టు నాలుగో తరగతిలో ఉండగా కృతికి పక్షవాతం వచ్చింది. వైద్యులు ఎవరో విషమిచ్చారన్నారు. అంతా బతకదన్నా వాళ్లమ్మ మాత్రం చిన్నారి కృతికి చేయించని వైద్యం లేదు. అలా బతికి బయటపడ్డారు కృతి. తనలా అందమైనబాల్యం లేనివాళ్లకు అండగా నిలవాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నారు. చదువుపై దృష్టిపెట్టి, సైకాలజీలో పిజి, పిహెచ్‌డి చేశారు. ఎన్‌జిఒలతో కలిసి కౌన్సెలింగ్ కూడా చేసేవారు. తొలికేసు రేప్‌కి గురైన 9 ఏళ్లమ్మాయిది. ఆ ట్రామా నుంచి బయటపడేస్తే సరిపోదు, న్యాయం అందించాలనుకున్నారామె. బెదిరింపులకు తలొగ్గకుండా నిలిచారు కూడా. తరవాత 2011లో 'సారథి ట్రస్ట్' ప్రారంభించి బాలకార్మికులు, రేప్‌కి గురైనవారు ఇలా ఎందరి తరపునో పోరాడుతున్నప్పుడు ఆ చిన్నారి పెళ్లికూతురు ఈమె తలుపు తట్టింది.


**అవగాహన కలిగిస్తూ..** పెళ్లిళ్ల రద్దు చేయడం కాదు.. వాటిని జరగకుండా ఆపాలనుకున్నారామె. వలంటీర్లను ఏర్పాటు చేసుకొని వీటిపై పోరాడటం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ముక్కు, చెవులు కోసేస్తాం, చంపేస్తాం, గ్యాంగ్ రేప్ చేస్తామంటూ బెలోడు బెదిరింపులు, కొన్నిసార్లు దాడులూ జరిగాయి. అయినా ఒక చిన్నారి జీవితం కంటే అవేమీ పెద్దవి కాదు అంటారామె. అయితే పెళ్లి ఆపడంతోనే సమస్య తీరదు అని గ్రహించారు కృతి. ఆ అమ్మాయిని నష్టజాతకురాలు. పెళ్లి ఆగిపోయిందని హింసించేవారు. వెలేసేవారు కూడా. ఆ అమ్మాయిలకు కౌన్సెలింగ్ చేసి, చదువు, ఒకేషనల్ ట్రెనింగ్ వంటివి ఇస్తున్నాం. వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేలా చేస్తున్నాం. మేమెళ్లి ఆపడం కాదు, తల్లిదండ్రులకే ఆ స్పృహ రావాలని అవగాహన కార్యక్రమాలతో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నాం. ఓ హెల్ప్‌లైన్‌నీ ఏర్పాటు చేసుకున్నాం. ఈ క్రమంలో చావు అంచుల వరకూ వెళ్లినా కొనసాగుతున్నా అంటారు 37 ఏళ్ల కృతి. వీధిబాలలు, దివ్యాంగులు, హెచ్‌ఐవి బాధిత చిన్నారులు, వ్యసనాలకు అలవాటుపడ్డ వారిని చేరదీసి, చదువు చెప్పించడం, మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు వంటివెన్నో చేస్తున్నారు. తన సంపాదన దీనికే కేటాయిస్తున్నారామె. 2020లో సిబిఎస్‌ఈ ఈవిడ కథను పాఠంగా చేర్చింది. జెనీవా సెంటర్ ఫర్ హ్యూమన్ రైట్స్ నుంచి గ్లోబల్ యూత్ హ్యూమన్ రైట్స్ ఛాంపియన్ సహా మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. జాతీ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కృతి స్పీకర్ కూడా. □



**చెలి చిట్కా**
డైనింగ్ టేబుల్ మధ్యలో పుదీనా ఆకును ఉంచితే ఆ వాసనకు ఈగలు, దోమలు దగ్గరకు రావు. □

# వెండి వస్తువులు కొత్తగా..

**వర్షాకాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ. ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే.** ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పో తుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించ వచ్చుంటున్నారు నిపుణులు.



**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తువులపై బాగా మురికి పేరుకు పోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత పొడిగా ఉన్న మొత్తని వస్త్రంతో తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్లు తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి. □

# ప్రధాని ప్రమాణ స్వీకారానికి హాజరు..

**అవకాశం ఇస్తే చాలు..** మగువలు తమని తాము నిరూపించుకోవడమే కాదు చరిత్రనూ లిఖించగలుగుతారు. ఇందుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి లోకోపైలట్లుగా వ్యవహరిస్తున్న ఐశ్వర్య ఎస్.మీనన్, సురేఖాయాదవ్‌లే ఉదాహరణ. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్ట నున్న వేళ ప్రమాణ స్వీకారమహోత్స వానికి వీరి ద్దరికీ ఆహ్వానం లభించింది.





వీరిలో ఐశ్వర్య దక్షిణ చెన్నై డివిజన్ సీనియర్ అసిస్టెంట్ లోకో పైలట్. ఆమె ప్రస్తుతం వందే భారత్ రైలుని నడుపుతున్నారు. కచ్చితత్వం, చురుకుదనంతోపాటు రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థపై లోతైన పరిజ్ఞానంతో అధికారుల మన్ననలెన్నో అందుకున్నారు. వందేభారత్‌లో పాటు జనశతాబ్ది వంటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను నడిపి రెండు లక్షలకు పైగా ఫుట్‌ప్లేట్ గంటలను పూర్తిచేసి రికార్డు సాధించారు. ఈమెతో పాటు ఆసియాలోనే తొలి మహిళా పైలట్‌గా గుర్తింపు పొందిన సురేఖాయాదవ్‌ది మహారాష్ట్రలోని సతారా. 1988లో భారతదేశపు తొలి మహిళా రైలు డ్రైవర్‌గా చరిత్ర సృష్టించిన ఆమె తన కెరియర్‌లో ఎన్నో అవార్డులూ, రివార్డులూ అందుకున్నారు. సెమీ హైస్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి మొదటి మహిళా లోకో పైలట్ కూడా. ఈ ఘనతలే వీరిద్దరికీ ప్రత్యేక ఆహ్వానాన్ని అందించాయి. □





# వాముతో ఆరోగ్యం..

**ఒంట్లో కాస్త నలతగా అనిపిస్తే చాలు వెంటనే డాక్టరు. మెడికల్ షాప్ అంటూ పరుగులు పెడుతుంటాం. నిజానికి మన వంటిల్లే ఔషధాల గని అని మీకు తెలుసా! డబ్బాలో ఉండే వాము అనేక అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.** వామును తీసుకపోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు అందడంతో పాటు బరువూ తగ్గుతారు.



◆ ఎండల్లో మాంసాహారం తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతకి బయట ఉష్ణోగ్రత తోడై డయేరియా, మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే. గ్లాసు నీటిలో చెంచా వామువేసి సగం అయ్యేవరకు మరిగించి గోరువెచ్చగా తాగితే అజీర్తి తగ్గుతుంది.

◆ నెలసరి సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి మూడు పూటలా వామునీటిని తాగితే ఫలితం ఉంటుంది.

◆ బరువు తగ్గడానికి గ్లాసు నీళ్లలో చెంచా వాము రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తేనె కలిపి పరగడుపున తాగితే సరి. □

# పూజ పునస్కారాలు



చిన్న పిల్లలకు అంటే 5 ఏండ్ల నుంచి 10 ఏండ్ల లోపు వారికి స్నానం చేసి, దేవుని ముందు నిలబడి సరస్వతీ నమస్తుభ్యం అను శ్లోకాన్నీ 'తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్' అను పద్యాన్ని చెప్పు, నీకు బాగా విద్య వస్తుంది అని చెబుతాం. వారు ఇంకొంత పెద్దవారై పై తరగతులకు వెళితే త్వరగా ప్రార్థన ముగించి, పుస్తకాలు తీసుకొని హోం వర్క్ చేసి, చదువుకో అంటాం. వారు ఇంకా పై తరగతులకు పోతే దైవాన్ని స్మరించి వారు చదవాల్సిన దానికి, రాయాల్సిన దానికి సమయాన్ని వినియోగిస్తారు. విద్యను ఆర్జిస్తారు. అంతే గానీ ఇంకా శ్లోకాలు, పద్యాలు వల్లించుకొంటూ కూర్చుంటే ఆ శ్లోకాలు, పద్యాలు కంఠస్థం రావచ్చేమో గానీ విద్యరాదు అలాగే బాలనయంలో 'లక్ష్మీ! క్షీర సముద్ర రాజ తనయా' అని చెప్పుకొంటూ ఉంటే పర్వాలేదు, కానీ పెద్దవడైనా లక్ష్మీదేవిపై స్తోత్రాలు చేసుకొంటూ పూజాగదికి పరిమితమైతే బంగారు నాణేల వర్షకురవదు. వాడు శ్రమించి ఏదో ఒక పని చేయాలి. అలాగే ఆధానయత్మిక పథంలో ప్రారంభదశలోపూజలు, పునస్కారాలు, కీర్తనలు, సంధ్యావందనాలు ఉంటే తప్పులేదు. కానీ వయసు పెరుగుతున్న కొద్దీ ఆ పూజ పునస్కారాల, కీర్తనల–సంధానయవందనాదులు తరత్వాన్నీ గ్రహించి ముందుకు వెళ్ళాలిగానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు వాటిలోనేచిక్కుకొని అక్కడే నిలబడరాదు. ఒకసారి మునిపు వేళ అయింది. కొందరు భక్తులు శ్రీ రామకృష్ణులతో బహుశ మీరిప్పుడు సంధ్యవార్చుకుంటారేమో! అన్నారు. అప్పుడు శ్రీ రామకృష్ణులు వారితో లేదు అలాంటిది ఏమీ లేదు. అవన్నీ ప్రాథమిక దశలో కాస్తో కూస్తో చేయవలసి ఉంటుంది. అటు పిమ్మట పంచపాత్ర ఉద్ధరిణి పుచ్చుకొని సంధ్యావందనాది కర్మలు, నియమనిష్టలు పాటించవలసి అవసరం లేదు అన్నారు. (పుట 232 శ్రీరామకృష్ణ కథామృతం–01)

**- రాచమడుగు శ్రీనివాస్**

ఆధ్యాత్మికం

# చేపల ఫ్రై రుచిగా..

● ముందుగా చేప ముక్కలను 20 నిమిషాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. ● చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది. ● ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్లు అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు. ● ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. 4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు. ● నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి.



●. ఎక్కువ మోతాదులో చేయాల్సివస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేసేనత నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు. ●. చేపముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. □

# పెద్దవారిని పలకరిస్తున్నారా !

**ఇంట్లో నానమ్మను ఉపయోగపడని సామానుగా పోలుస్తూ.. పిల్లలు హేళన చేస్తుంటారు. అలాగే భావిస్తూ వాళ్లకు పలకరింపు కరవైతే ఇంటిల్లిపాదీ మధ్య ఉంటూనే వృద్ధులు ఒంటరితనాన్ని అనుభవిస్తారు. గతకాలానికి సంబంధించిన వివేసాలను మనకు అందించే వారధుల్లాంటి పెద్ద వాళ్లను సంరక్షించాలి. అప్పుడే మరింత కాలం వాళ్లు సంతోషంగా జీవిస్తారు.**
ఏదైనా ప్రత్యేకదినం లేదా నూతన సంవత్సరం అంటూ జీవితంలో తీర్మానాల పట్టిక తయారు చేస్తుంటాం. కెరియర్, ఆరోగ్యం కోసం ఇకపై ఎలా ఉండాలో ప్రణాళికలు వేసుకుంటాం. అలాగే ఇంట్లో వృద్ధుల సంరక్షణ కోసంకూడా మనకు మనం కొన్ని తీర్మానాలు చేసుకోవాలి. ఇంటిల్లిపాది ఉండగా, ఎవరో ఒకరే కాకుండా ప్రతి ఒక్కరూ



వాళ్లతో ఆత్మీయంగా ఉండాలి. ముఖకవళికలను బట్టి వారి మనసులో ఏముందో గుర్తించడం పిల్లలకూ నేర్పించాలి. శారీరక, మానసికారోగ్యానికి సంబంధించి వారిలో కలిగే చిన్న మార్పును కూడా కనిపెట్టాలి. రోజులో వాళ్ల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తీర్మానం చేసుకుంటే, ఆ సంభాషణలో వారి మనసు అర్థమవుతుంది. పలకరించి కాసేపు మాట్లాడితే చాలు. వారి మనసులో గూడుకట్టుకున్న ఒంటరితనం క్షణాల్లో దూరమవుతుంది.

**అనుభవాలను చెప్పిస్తే..** రోజు వారి నుంచి ఒక జీవితానుభవాన్ని అడిగి తెలుసుకోవాని మనకు మనమే తీర్మానం చేసుకోవాలి. కనీసం వారికి తెలిసిన వ్యక్తుల గురించి వాట్లాడమనడం లేదా ఏదైనా పౌరాణికగాథను చెప్పమనడం.. వంటివన్నీ వారిని మానసికంగా ఉత్తేజితులను చేస్తాయి. ఉత్సాహంగా గతకాలాన్ని నెమరువేసుకుంటారు. అప్పటి అనుభవాలను పంచుకుంటారు. అది వారిని సంతోషంగా ఉంచి ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**కాసేపు నడిస్తే...** ఇంటి వరండా లేదా గార్డెన్‌లో పది నిమిషాలు వారిని నడిపించాలనే తీర్మానం తీసుకోవడం కూడా మంచిది. అది వారికి వ్యాయామం అవుతుంది. చెట్ల మధ్య నడిచేటప్పుడు వాళ్ల మనసంతా తేలికగా మారుతుంది. గతంలో వారు చేపట్టిన బాధ్యతలు, పిల్లల పెంపకంలో వాళ్లు తీసుకున్న జాగ్రత్తలను ప్రశంసిస్తూ, ప్రస్తుతకాలంలో వారు గుర్తించిన మార్పులను చెప్పమనాలి. ఇప్పటి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు సలహాలు, సూచనలూ తీసుకోవాలి. ఇవన్నీ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి. తామెందుకూ పనికిరావడంలేనే ఆత్మన్యూనత ఉంటే దాన్నుంచి బయటపడతారు.

**స్నేహం చేయాలి..** వాళ్ళను స్నూహితులుగా స్వీకరించాలి. ప్రేమించాలి. కెరియర్ లేదా నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను వారితో పంచుకోవచ్చు. సమస్య వివరించి పరిష్కారాన్ని చెప్పమంటే చాలు. అనుభవంతో వాళ్లందించే సలహాలూ ఎంతో ఉపయోగపడతాయి. జీవితంలో లక్ష్యాలను చేరుకునేలా చేస్తాయి. వారిని అనుభవాలు పాఠాలై ముందుకు నడిపిస్తాయి. వారి నుంచి దొరికే నిస్వార్థమైన ప్రేమతో మనకూ కష్టం వస్తే చెప్పడానికి ఒకరున్నారనే భరోసావస్తుంది. □




# ఘనంగా ఎల్ఎల్‌పి ప్రొడక్షన్ నం.1 ప్రారంభం



యువ కథానాయకుడు అవినాష్ తిరువీధుల, సిమ్రాన్‌చౌదరి జంటగా సిల్వర్‌స్క్రీన్ సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా స్క్రిప్ట్ సూపర్‌విజన్ డైలాగ్స్‌తో కార్తి దర్శకత్వంలో శాంత నూపతి, ఆలపాటి రాజా, అవినాష్ బుయాని, అంకిత్‌రెడ్డి నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నం.1' చిత్రం హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ కెమెరా స్విచాన్ చేయగా, ప్రముఖ దర్శకుడు బాబీ ఫస్ట్‌షాట్‌కు దర్శకత్వం వహించారు. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరెడ్డి క్లాప్ కొట్టారు.

అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాతల్లో ఒకరైన శాంత నూపతి మాట్లాడుతూ.. మంచి సినిమా తీయాలనే కోరికతో అమెరికా నుంచి వచ్చాము. దాదాపు నాలుగు సంవత్స రాలకుపైగా ప్రయత్నం చేస్తున్నాం. మధ్యలో కరోనా వల్ల చాలాటైం వేస్ట్ అయ్యింది. దాదాపు 30 కథలు దాకా విన్నాము. మా రైటర్ విశ్వజిత్ చెప్పిన ఈ లైన్ బాగా నచ్చింది. దీనికి తోడు సాయిమాధవ్ బుర్రా గారు మా సినిమాకు డైలాగ్స్ రాయడం మరింత ప్లస్ అవుతుంది. మంచి హిట్ సినిమాకు కావాల్సినవి అన్నీ ఇందులో ఉన్నాయి. మంచి టెక్నీషియన్స్ కుదిరారని అన్నారు.

దర్శకుడు మాట్లాడుతూ.. ఇది నాకు తొలి సినిమానే అయినా మంచి కథ, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు దొరకడం వల్ల చాలా నమ్మకంగా ఉన్నాను. ఫస్ట్ సినిమాకే టాప్ టెక్నీషియన్స్ సెట్ కావడం నా లక్‌గా భావిస్తున్నా. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఇది ట్రీట్ లాంటిది. 10వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుంది. మొత్తం మూడు షెడ్యూల్స్ ఉంటాయి. నన్ను నమ్మి ఇంత మంచి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థ్యాంక్స్ అన్నారు.

హీరో అవినాష్ మాట్లాడుతూ.. సినిమాలంటే నాకు చాలా పిచ్చి. నేను చదువుకు కేటాయించే సమయం కన్నా.. సినిమాల్లో గడిపిన సమయమే ఎక్కువ. నిర్మాతలు నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మంచి కథ సెట్ అవడం, దానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తుండటం మా యూనిట్ అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా హిట్ ఫిల్మ్ ఇస్తామని అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ.. మరో మంచి సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. నా క్యారెక్టర్‌కు నటనకు మంచి స్కోప్ ఉందన్నారు. రచయిత విశ్వజిత్ మాట్లాడుతూ.. ఈ లైన్ ఒకే అవ్వగానే సినిమా స్టార్ట్ చేయలేదు. రియాల్టీ చెక్ కోసం ఆరు జిల్లాల నుంచి వివిధవర్గాలకు చెందిన దాదాపు 150 మందిని సెలక్ట్‌చేసి, వారికి కథ చెప్పగా అందరూ చాలా బావుందని ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. ఆ తర్వాత పలు వర్క్‌షాపులు నిర్వహించి కాన్ఫిడెంట్‌గా షూటింగ్‌కు వెళ్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమానికి నిర్మాతలు అంబిక కృష్ణ, దామోదర ప్రసాద్, తుమ్మలపల్లి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ నాయుడులతో పాటు పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. అవినాష్, సిమ్రాన్ చౌదరి, నందు, శివాజీరాజా, సత్య, హర్షవర్ధన్, టార్జాన్, హర్ష, భాషా, ఆమని, ఈటివి ప్రభాకర్, సమ్మెట గాంధీ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.

స్క్రిప్ట్ సూపర్‌విజన్, డైలాగ్స్: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: ఎ.విశ్వనాథ్, కథ, స్క్రీన్‌ప్లే : విశ్వజిత్ పూరేటి, సంగీతం: వివేక్‌సాగర్, ఎడిటర్ : చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : తోలేటి యువ కృష్ణ, ప్రొడక్షన్ డిజైనర్ : నాగేంద్ర తంగళ్ల, ఆర్ట్ : కె.వి.రమణ, అడిషనల్ డైలాగ్స్: నిఖిల్ టాగూర్, ధర్మా (ఎస్‌డిటి), పిఆర్‌ఒ : సురేష్ కొండేటి, నిర్మాతలు: శాంత నూపతి, ఆలపాటి రాజా, అవినాష్ బుయాని, అంకిత్‌రెడ్డి, దర్శకత్వం : కార్తీ.

# అమల అక్కినేని చేతుల మీదుగా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' టీజర్ లాంచ్



చైతన్యరావ్, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. ఈ చిత్రాన్ని న్యూ రీల్ ఇండియా బ్యానర్‌పై కెకెఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకగా ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ఈ నెల 21న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతుంది. ఈ నేథ్యంలో టీజర్‌ను అమల అక్కినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా అమల మాట్లాడుతూ యాక్టింగ్, స్క్రీన్‌ప్లే రైటింగ్‌లో ప్రొఫెసర్‌గాబాల అమెరికాలో చాలా కాలం పనిచేశారు. అమెరికాలో ఉన్న ఆయనకు ఏదో ఒక రోజు తెలుగు సినిమాకు దర్శకత్వం వహించాలని ఉండేది. ఆయనక కల ఈ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాతో నెరవేరినందుకు సంతోషంగా ఉంది. మా అన్నపూర్ణ కాలేజ్ ఫాకల్టీలు, స్టాఫ్, స్టూడెంట్స్‌ను ఈ మూవీ టీమ్‌లోకి తీసుకున్నందకు సంతోషంగా ఉంది. సినిమా టీజర్ ఫన్నీగా, రొమాంటిక్‌గా ఉందన్నారు.

దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ చాలాకాలం అమెకాలో ఉన్న నన్ను అమలగారు, నాగార్జున గారు ఇండియా తీసుకొచ్చారు. అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు డీన్‌గా బాధ్యతలు అప్పగించారు. వాళ్ల ప్రోత్సాహంతో దర్శకుడిగా నాఫస్ట్ మూవీ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించాను. అక్కినేని కుటుంబం నుంచి లభిస్తున్న సపోర్ట్‌కు హనీమూన్ ఎక్స్‌ప్రెస్ మూవీ టిమ్ తరఫున నా కృతజ్ఞతలు. మంచి రొమాంటిక్ కామెమీ మూవీగా హనిమూన్ ఎక్స్‌ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు జూన్ 21న థియేటర్స్‌లో రిలీజ్ అవుతుంది. ఈ సినిమాలో చతన్యరావు, హెబ్బాపటేల్, తనికెళ్ల భరణి, సుహాసిని, అరవింద్ కృష్ణ, అలీ తదితరులు నటిస్తున్నారు.

# మరోసారి రానున్న ఉపేంద్ర 'ఎ'



ఉపేంద్ర సినిమాల్లో 'ఎ' ఒక సంచలనం. 1998లో విడుదలైన ఆ సినిమా అప్పట్లో ఘన విజయాన్ని అందుకుంది. ఉపేంద్ర నటన, ఆయన దర్శకత్వం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. చందు ఎంటర్‌టైన్‌మెంట్, ఉప్పి క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాయి. నిర్మాత లింగం యాదవ్ మాట్లాడుతూ 26 ఏళ్ల కిందట ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం అప్పట్లోనే 20 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం విజయం సాధించింది. కన్నడ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ట్రెండ్‌ను సెట్‌చేసిన ఈ సినిమా, ఇటీవలే మరోసారి విడుదలై మంచి స్పందనని సొంతం చేసుకుంది. తెలుగు ప్రేక్షకుల్నీ అదే స్థాయిలో అలరిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు.



ఉషా పరిణయం చిత్రం నుంచి

# 'ఆకాశానికే జాబిలి అందం..' లిరికల్ సాంగ్ విడుదల

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె. విజయభాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వే కావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషాపరిణయం బ్యూటిఫుల్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటీఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్‌భాస్కర్ క్రాప్‌ట ప్రొడక్షన్స్ పతాకంపై కె. విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతునన ఈ చిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగు అమ్మాయి హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. తాజాగా ఈ చిత్రం నుంచి ఆకాశానికే జాబిలి అందం.. భూగోళానికే నాచెలి అందం అంటూ కొనసాగే ఓ ప్రేమ గీతాన్ని ఈ చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్‌గా విడుదల చేశారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ పాటకు అలరాజు సాహిత్యం అందించారు. ఆర్.ఆర్. ధ్రువన్ ఈ ప్రేమ గీతాన్ని ఆలపించారు. ఈ సదర్భంగా దర్శక, నిర్మాత విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం ప్రేమకు నేనిచ్చే డెఫినిషన్. ఇదొక మంచి లవ్‌స్టోరి, సినామా లవర్స్‌కు విందుభోజనంలా వుంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో వున్నాయి. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు అన్నారు. ఈ చిత్రంలో శ్రీకమల్, తాన్వి ఆకాంక్ష, సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెల కిషోర్, శివాజీ రాజా, ఆమని, తదితరులు నటించారు.

# యువరాణిలా మృణాల్.. ఎందరి మనసులు దోచిందో!



హీరోయిన్ మృణాల్ ఠాకూర్.. సీతారామం మూవీతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన విషయం తెలిసిందే. హను రాఘవపూడవిఇ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం.. 2022లో రిలీజ్ అయ్యి బ్లాక్‌బస్టర్ హిట్ అయింది. ఈ మూవీతోనే టాలీవుడ్ ఆడియన్స్‌కు పరిచయం అయిన మృణాల్.. తొలి సినిమాలో తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది. సీతామహాలక్ష్మిగా అందరి మనసుల్లో నిలిచిపోయింది. తెలుగులో ఫస్ట్ మూవీతో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇడస్ట్రీలో ఓ రేంజ్‌లో క్రేజ్ కూడా దక్కించుకుంది. వరుస అవకాశాలు వచ్చినా.. ఆచితూచి అడుగులు వేసింది. సీతారామం తర్వాత.. నేచురల్ స్టార్ నానీతో కలిసి హాయ్ నాన్నాలో యాక్ట్ చేసింది. ఆ సినిమాతో మరోహిట్ తన ఖాతాలో వేసుకుని.. తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. ఇక రీసెంట్‌గా ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# బాలకృష్ణ 'ఎన్‌బిహెచ్ 109' సినిమా

నందమూరి బాలకృష్ణ సినిమా వస్తుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. 'న్యాచురల్ బోర్న్ కింగ్'గా, 'గాడ్ ఆఫ్ మాసెస్' గా తెలుగునాట తిరుగులేని ఫాలోయింగ్ ఆయన సొంతం. ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్నో చిత్రాలను, పాత్రలను బాలకృష్ణ అందించారు. ముఖ్యంగా మాస్‌ని మెప్పించే సినిమాలను అందించడంలో ఆయన దిట్ట. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకృష్ణ, తన 109వ చిత్రం 'ఎన్‌బికె109'తో మాస్‌ని అలరించడానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు.

తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది. జూన్ 10వ తేదీ బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని 'అసురుడు' అంటూ పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంది.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 8న 'ఎన్‌బికె 109' నుండి ఇప్పటికే చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయగా విశేష స్పందన లభించింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ మరింత ఆకర్షణగా ఉంది.

సంచలన స్వరకర్త ఎస్.థమన్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, విజయ్‌కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. గ్లింప్స్‌లో వారి పనితనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయ్ కార్తీక్ విజువల్స్ కట్టిపడేస్తున్నాయి. ఎస్.థమన్ నేపథ్య సంగీతం గ్లింప్స్‌ని మరోస్థాయిని నిలబెట్టింది. నిరంజన్ ఎడింగ్, అవినాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీడియోల్ ఈ చిత్రానికి ప్రతినాయక పాత్రలో నటిస్తున్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.




# తెలంగాణ ఒగ్గుకథ కల్చర్ హైలైట్‌గా 'యేవమ్'

ఈ పాశ్చాత్య పోకడలో తెలుగదనం వున్న సినిమాలు, తెలుగువారి సంప్రదాయాలు చూపించే సినిమాలు చాలా అరుదుగా వస్తున్నాయి. సహజత్వంతో కూడిన ఈ అంశాలను హైలైట్ చేస్తూ చూపించే సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. తాజాగా యేవమ్ చిత్రంలో తెలంగాణ ఒగ్గు కథ కల్చర్‌ని హైలైట్ చేస్తూ, తెలంగాణ సంస్కృతిలోని ముఖ్యమైన అంశమైన ఒగ్గు కథను ఈ చిత్రంలో చూపించారు యేవమ్ చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఈ_రరంలో ఓ కీలక సన్నివేశం వచ్చేటప్పుడు ఆ సన్నివేశంలోని గాఢతను తెలంగాణ ఒగ్గుకథతో చెబుతున్నారు. ఈ కథలోని హిందూ సంప్రదాయంలోని గ్రామ దైవాల గొప్పగదనాన్ని ఒగ్గు కథలో కూడా ఈ చిత్రంలో చూపించారు. ఒగుగనన కథను సినిమాలో ముఖ్యాంశంగా చేర్చిన కమర్షియల్ సినిమా అనిచెప్పొచ్చు. ఈ ఒగ్గు కథను కూడా రియల్‌గా ఒగ్గుకథలను పాడే ఒగ్గు కథ కళాకారుల చేతనే చెప్పించడం విశేషం. దర్శకుడు మాట్లాడుతూ ఈ ఒగ్గుకథతో కథలోని గాఢతను, సన్నివేశంలోని సారాంశంను చెప్పించడంతో ప్రేక్షకులు కథలో ఇన్‌వాల్వ్ అవ్వడమే కాకుండా వారికి కొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కు మంచి స్పందన వస్తుంది. ఈ నెల 14న విడుదల కాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం నాకుందన్నారు. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో చాందిని చౌదరి, దిని చైదరి, వశిష్ట సింహా, భరత్ రాజ్, ఆషు రెడ్డి ముఖ్యతారలు. ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు.



# శ్రీలక్ష్మీమూవీస్‌లో విలన్‌గా విద్యుత్ జమ్వాల్



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్ గ్రాండ్‌గా రూపొందుతున్న ఈ మూవీలో ట్యాలెంటెడ్ యాక్టర్ విద్యుత్ జమ్వాల్ పవర్‌ఫుల్ విలన్ రోల్ పోషిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో విద్యుత్ జమ్వాల్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో విద్యుత్ జమ్వాల్ గన్ షూట్ చేస్తూ కనిపించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. దర్శకుడు ఏఆర్ మురగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తారు.

# మోడీ మూడో సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు



**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఆదివారం ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్రమంత్రులు ఉన్నారు. వీరిలో ఏడుగురు మహిళలు. గతంలో ఆర్థిక, రక్షణ శాఖలు నిర్వహించిన రాజ్యసభ సభ్యురాలైన నిర్మలాసీతారామన్‌తోపాటు జార్ఖండ్‌లోని కోడెర్మా ఎంపిగా రెండుసార్లు గెలిచిన అన్నపూర్ణాదేవి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో అన్నపూర్ణాదేవి విద్యాశాఖ సహాయమంత్రిగా ఉన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి మిత్రపక్షమైన అప్నాదళ్ (సోనేవాల్) అధినేత్రి అనుప్రియా పటేల్ కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మోడీ తొలి ప్రభుత్వంలో ఆరోగ్యయ కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రిగా ఆమె పనిచేశారు. మోడీ రెండో ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయమంత్రిగా ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ గెలిచిన ఎంపి స్థానాల సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోయింది. మరోవైపు 30 యేళ్ల రక్షాఖడ్సే మరో కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజకీయ నేత ఏక్‌నాథ్ ఖడ్సే కోడలైన ఆమె రేవర్ నుంచి మూడుసార్లు ఎంపిగా గెలిచారు. గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఆమె పనిచేశారు.

కర్ణాటక నుంచి రెండుసార్లు బిజెపి ఎంపిగా విజయం సాధించిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయం మంత్రిగా ఆమె ఉన్నారు.కాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపి స్థానం నుంచి రెండుసార్లు ఎంపిగా గెలిచిన సావిత్రి ఠాకూర్ ఆదివారం కేంద్ర సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. మోడీ మూడో ప్రభుత్వంలో తొలిసారి మంత్రి పదవిని ఆమె చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపిగా గెలిచిన 57 యేళ్ల నిముబెన్ భంబనియా కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మాజీ ఉపాధ్యాయురాలైన ఆమె గతంలో భావ్‌నగర్ మేయర్‌తోపాటు స్థానిక బిజెపిలో పలు పదవులు చేపట్టారు. మరోవైపు మోడీ మూడో ప్రభుత్వంలో కేంద్రమంత్రులుగా ఏడుగురు మహిళలు ఉండగా, గత ప్రభుత్వం పది మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఈ యేడాది లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపిలుగా గెలిచారు. అయితే 2019లో ఎన్నికైన 78మందితో పోలిస్తే ఈసారి మహిళా ఎంపిల సంఖ్య స్వల్పంగా తగ్గింది.

# ఫ్రాన్స్ పార్లమెంట్ రద్దు

## ఎన్నికలు ప్రకటించిన అధ్యక్షుడు మేక్రాన్



**పారిస్, జూన్ 10:** రానున్న 20 రోజుల్లో ఫ్రాన్స్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్షుడు మేక్రాన్ స్నాప్ ఎలక్షన్స్‌కు పిలుపు నివ్వడమే అందుకు కారణం. పార్లమెంట్ రద్దు చేస్తూ స్నాప్ ఎలక్షన్స్‌కు పిలుపు నిచ్చారు. తాజాగా జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికల్లో విపక్ష పార్టీ నేషనల్ ర్యాలీకి సానుకూలత వ్యక్తమైన తరుణంలో మేక్రాన్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. గడువు ప్రకారం కాకుండా ముందుగానే నిర్వహించే ఎన్నికలనే స్నాప్ ఎలక్షన్స్ అంటారు. ముందస్తు ప్రకటన లేకుండా, పూర్తి స్థాయి పదవీకాలం ముగియకముందే వీటిని నిర్వహించే వీలు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పలు అధికార పార్టీలు ఉన్న పరిస్థితుల నుంచి లబ్ధిపొందేందుకు, ఏదైనా ప్రతిష్టంభన నెలకొన్నప్పుడు దాని పరిష్కారం కోసం ఈ దిశగా అడుగులు వేస్తుంటాయి. ప్రస్తుతం మేక్రాన్ ప్రకటనకు గతవారం జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికలు కారణం. ఆ ఎన్నికల ఫలితాలు విపక్షపార్టీ నేషనల్ ర్యాలీకి అనుకూలంగా ఉంటాయని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి. మేక్రాన్ పార్టీ మాత్రం 32 నుంచి 33 శాతం మధ్య ఓట్లు వస్తాయిని అంచనా వేశాయి. నేషనల్ ర్యాలీ పుంజుకుంటుందన్న గుబులే ఈ ముందుస్తు ఎన్నికల పిలుపుకు దోహదం చేసింది. 2027లో తన పదవీకాలం ముగిసే వరకు వేచి చూస్తే.. ఆ పార్టీ మరింత పట్టు సాధిస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2022లో మేక్రాన్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీ నేషనల్ ర్యాలీ ప్రతిపక్షంగా ఉంది.ఈ పార్టీ అధ్యక్షుడు జోర్డాన్ బార్డెల్లా. ప్రస్తుతం ఆయన వయసు 28 ఏళ్లే కావడం గమనార్హం. ఫ్రెంచ్ ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని ఎన్నికల ప్రకటనలపై ఆయన వ్యాఖ్యానించారు. ఇక, ఈ నిర్ణయంతో వచ్చే 20 రోజుల్లో అంటే జూన్ 30న తొలిదశ ఓటింగ్ జరగనుంది. రెండో దఫా జులై 7న ఉండనుంది.

# మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనుకోని అతిథి!

**న్యూఢిల్లీ, జూన్10:** దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన తోపాటు 71మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన దేశ, విదేశాలకు చెందిన రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అత్యంత కట్టుదిట్టమైనభద్రతావలయంలో జరిగిన ఈ వేడుకలో అనుకోని అతిథి ప్రత్యక్షమైంది. ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుండగా ఓ జంతువు స్టేజీ వెనుక భాగంలో కనిపించింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రధాని సహా పలువురు కీలక మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తయ్యాక ఈ ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన దుర్గాదాస్ ఉయికె ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రపతి ముర్ముకు ధన్యవాదాలు తెలియజేస్తున్న సమయంలో ఓ జంతువు అటుగా వెళ్లడం కనిపించింది. ప్రమాణ స్వీకారవేదికకు కాస్త దూరంలోనే సంచరించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోషల్‌మీడియా వేదికగా దీనికి సంబంధించిన వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. తొలుత ఫేక్ వీడియో లేదా ఏఐ జనరేటెడ్ వీడియోని కొట్టిపారేశారు. తర్వాత ప్రధాన మంత్రి కార్యాలయం నిన్న షేర్ చేసిన యూట్యూబ్ లైవ్ ఫీడ్‌ను పరిశీలించినప్పుడు .. ఓ జంతువు సంచరించడం నిజమేనని తేలింది. నడుస్తున్న టీవిని బట్టి అది పులి అని కొందరు పిల్లి అయ్యంటుందని కొందరు కామెంట్లు పెడుతున్నారు. దీనిపై రాష్ట్రపతి భవన్‌నుంచి ఎలాంటి అధికార ప్రకటన వెలువడలేదు.

## ఎన్నికల్లో ఓడినా.. పార్లమెంట్ సభ్యుడు కాకపోయినా

# కేంద్రమంత్రిగా రవనీత్ సింగ్ బిట్టు ప్రమాణం



**న్యూఢిల్లీ, జూన్ 10:** లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం పాలైన రాజ్యసభ సభ్యుడిగా లేకపోయినా.. పంజాబ్ నేత రవనీత్ సింగ్ బిట్టు కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని మోడీ ఆయనకు ప్రాముఖ్యత ఎందుకు ఇచ్చారంటే? వ్యవసాయ చట్టాలకు నిరనగా 2020లో శిరోమణి ఆకాలీదళ్ ఎన్డీయే నుంచి బయటకు వెళ్లిపోవడంతో ఈ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా బరిలోకి దిగింది. కమలం పార్టీ నుంచి బరిలోకి దిగిన రవనీత్‌ను కాంగ్రెస్ చీఫ్ అమరేందర్ సింగ్ రాజా ఓడించారు. ఈ ఓటమి తర్వాత కూడా ఆయనపై అగ్రనాయకత్వం విశ్వాసం ఉంచింది. పంజాబ్ ప్రభావశీల నేత అని భావిస్తోంది. అంతే కాకుండా ఆయన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడు. పంజాబ్ వేర్పాటు వాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బియాంత్ సీఎంగా ఉన్న సమయంలోనే హత్యకు గురయ్యారు. ఆ కుటుంబ వారసుడు కావడం కూడా రవనీత్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి కారణమైందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోపక్క ఖలిస్థానీ సానుభూతి పరులు అమృత్‌పాల్ సింగ్, సరబ్‌జిత్ సింగ్ ఖల్సా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. అమృత్‌పాల్ సింగ్ ప్రస్తుతం జైల్లో ఉండగా.. ఖల్సానేమో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హంతకుడి కుమారుడు కావడం గమనార్హం. ఈ పరిణామల మధ్య బిట్టూకు ప్రాధాన్యం దక్కింది. ఆయన మోడీ సమావేశానికి వచ్చిన తరుణంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ప్రధాని నివాసానికి వస్తుండగా.. ఆయన కారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దాంతో ఆలస్యంగా వెళ్లకూడదని భావించి.. వాహనం దిగి, పరిగెత్తుకుంటూ సమావేశ వేదిక వద్దకు చేరుకోవడం గమనార్హం. దానికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మరోపక్క కేరళ నుంచి జార్జ్ కురియన్ కూడా పార్లమెంట్ సభ్యుడు కాకపోయిన సహాయమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈసారి మంత్రివర్గంలో ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న రెండో నేత ఆయన. క్రైస్తవ వర్గానికి చేరువ అయ్యేందుకు బీజేపీ వేసిన ఓ అడుగుగా దీనిని పరిగణిస్తున్నారు.

# 24వరకు ప్రజ్వల్ రేవణ్ణకు జ్యుడీషియల్ కస్టడీ



**బెంగళూరు, జూన్ 10:** మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపుల ఆరోపణలతో అరెస్టయిన జనతాదళ్ (సెక్యులర్) నేత, హసన్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ నెల 24 వరకు కస్టడీ విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సోమవారం ఉదయం స్పాట్ విచారణను పూర్తి చేయడంతో తదుపరి కస్టడీని కోరలేదు. మరో వైపు ఈ కేసులో ఆధారాల సేకరణపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దృష్టి సారిం చింది. ఈ మేరకు శనివారం హోలో నర్సి పూర్‌లో ఉన్న ప్రజ్వల్ ఇంట్లో సిట్‌అధికారులు పలు ఆధారాలు సేకరించారు. ఆ సమయంలో సిట్ అధికారుల వెంట ప్రజ్వల్ కూడా ఉన్నారు. కాగా, సొంత ఊరికి ప్రజ్వల్‌ను తీసుకెళ్లిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియాను సైతం అనుమ తించలేదు.

# మణిపూర్ సిఎం కాన్వాయ్‌పై దాడి



**ఇంఫాల్,జూన్ 10:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ కాన్వాయ్‌పై సోమవారం అనుమానిత మిలిటెంట్లు దాడి చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలో జాతీయ రహదారి 37 వద్ద సోమవారం ఉదయం సాయుధ ఈ ఆకస్మికంగా దాడ జరిగింది. ఈ ఘటనలో సీఎం భద్రతా సిబ్బందికి చెందిన ఓ వ్యక్తి గాయపడ్డారు. కాగా జూన్ 6న జిరిబామ్‌కు చెందిన ఓ రైతు హత్యతో అక్కడ ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. గత కొన్ని రోజులుగా ఉద్రిక్తంగా మారిన ఇక్కడ పరిస్థితులను సీఓఎం బీరెన్ సింగ్ సందర్శించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే నేడు సీఓం కాన్వాయ్ ఇంఫాల్ నుంచి జిరిబమ్ జిల్లాకు వెళ్తున్న సమయంలో దాడి జరిగింది. సెక్యూరిటీ దళాలపై మిలిటెంట్లు పలుమార్లు ఫైరింగ్ జరిపారు. అయితే ఆ దాడిని భద్రతా బలగాలు తిప్పి కొట్టాయి. అయితే దాడి సమయంలో సీఓం సంఘటన ప్రాంతంలో లేనట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా జిరిబామ్ లో వ్యక్తిహత్యతో కొందరు ఆరాచకవాదులు రెండు పోలీస్ అవుట్ పోస్టులు, ఫారెస్టు బీట్ కార్యాలయంతోపాటు మేతీ, కుకీ తెగల వారికి చెందిన దాదాపు 70 ఇళ్లను తగలబెట్టారు. ఈ ఘటన అనంతరం మైతీవర్గానికి చెందిన వందలాది మందిపౌరులు ఆ ప్రాంతం విడిచి వెళ్లిపోయారు.

# ముంబై, చెన్నై విమానాశ్రయాల్లో భారీగా బంగారం పట్టివేత




**న్యూఢిల్లీ, జూన్ 10:** దేశంలో భారీగా బంగారం పట్టుబడింది. రెండు వేర్వేరు విమానాశ్రయాల్లో నిర్వహించిన తనిఖీల్లో రూ. 27 కోట్ల విలువైన 45 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. ఈ మేరకు రెండు ఘటనల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ముందుగా చెన్నై ఎయిర్ పోర్టులో 13 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు డిపార్చర్ గేట్ వద్ద సోదాలు నిర్వహించి కస్టమ్స్ అధికారులు.. ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో కస్టమర్ సపోర్టు స్టాఫ్‌గా పనిచేస్తున్న మహ్మద్ బర్కతుల్లా వద్ద 13 కేజీల బంగారాన్ని గుర్తించారు. అతని వద్ద నుంచి పేస్ట్ రూపంలో ఉన్న 36 పౌచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ. 8.04 కోట్లుగా అంచనా వేశారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు, విమానాశ్రయ సిబ్బంది, ట్రాన్సిట్ ప్యాసింజర్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ బర్కతుల్లా కొలంబో వెళ్లే ప్రయాణికుల నుంచి పౌచ్‌లను సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు విదేశీ మహిళా ప్రయాణికుల నుంచి 32.79 కిలోల బంగారం పట్టుబడింది. లోదుస్తులు, బ్యాగుల్లో దాచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తించిన కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ. 19.15 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు ప్రయాణికులను అరెస్టు చేసినట్లు ముంబై కస్టమ్స్ అధికారులు తెలిపారు.

# రైసీ ఉగ్రదాడిలో ముగ్గురు విదేశీ ఉగ్రవాదులు

## అమెరికా తయారీ మిలిటరీ తుపాకుల వినియోగం

## జమ్ములోయలో గాలింపు ముమ్మరం



**న్యూఢిల్లీ, జూన్ 10:** జమ్ములోని రైసీ ఘాట్‌రోడ్డులో యాత్రీకుల బస్సుపై జరిపిన కాల్పుల్లో ముగ్గురు విదేశీ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు గుర్తించారు. ఆదివారం రాత్రి జమ్ములోయలోని రైసీ ప్రాంతంలో వైష్ణవీమాతను సందర్శించుకున్న యాత్రీకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బస్సు లోయలోకి పడిపోయి తొమ్మిదిమంది చనిపోగా 33 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులందరినీ జమ్ము వైద్యకళాశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితేఈ దాడిలో ఉగ్రవాదులు ఎం4 కార్బైన్లు, అమెరికా తయారీ అసాల్ట్ రైఫిల్స్ వాడినట్లు తేలింది. 1980లో తయారుచేసిన ఈ తుపాకులు ప్రపంచ వ్యాప్తంగా కేవలం మిలిటరీల్లో మాత్రమే వాడుతున్నారు. అందులోనూ పాకిస్థాన్ స్పెషల్ ఫోర్సెస్, స్పెషల్ సెక్యూరిటీ సింధ్ యూనిట్‌లో కూడా వాడుతున్నట్లు గుర్తించారు. ఓపక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం జరుగుతున్న రోజే ఈ సంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా మాట్లాడుతూ అత్యంత దారుణమని నిందితులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని అన్నారు. ఇలాంటి దాడులు పిరికిపందల చర్యలని మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించి ఇప్పటికే జాయింట్ ఆపరేషన్ జరుగుతున్నదని అన్నారు. బస్సులో 53 మంది ప్రయాణీకులు ఉన్నారు. శివ్‌ఖోర్ కేవ్ దేవాలయానికి వెళుతున్న తరుణంలో ఈప్రమాదం జరిగింది. కాల్పులు మొదటిసారి జరిగిన వెంటనే బస్సు లోయలోకి పడిపో యింది. తెరియాత్ గ్రామంవద్ద ఈసంఘటన జరిగింది. కాల్పులు జరుగుతున్నసమయంలోనే బస్సులోని ప్రయాణీకులు కిందకు వంగి కూర్చుండిపోయారు. ఎలాంటి శబ్దాలుచేయకుండా ఉండటంతో చనిపోయారనుకుని ఉగ్రవాదులు పరారయ్యారని బస్సులోని యాత్రీకులు చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమిత్‌షా లు సైతం సంఘటనపై తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించకతప్పదని హెచ్చరించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఇది పిరికి పందల దాడి అని అన్నారు. ఎంతో సిగ్గుచేటైన విషయమని జమ్ముకాశ్మీర్‌లో శాంతి భద్రతలను తేటతెల్లం చేస్తోందని ప్రియాంక గాంధీ అన్నారు.



# షేక్ హసీనాను కలిసిన సోనియా కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 10:** బంగ్లాదేశ్‌ప్రధాన మంత్రి షేక్ హసీనా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలుసుకున్నారు. డిల్లీలో ఆమె బసచేసిన నివాసానికి వెళ్లిన సోనియా ఆమెను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అక్కడే ఉన్న ఎఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్‌గాంధీ, సోనియా కుమార్తె ఎఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీలు కూడా హసీనాకు నమస్కరించి ఆలింగనం చేసుకున్నారు. నేతలమధ్య సుదీర్ఘసమయం ఇండో బంగ్లాదేశ్ బంధంపై చర్చలు జరిగాయి. పరస్పర నమ్మకం, సహకారం, పరస్పర అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలు వారిమధ్య చర్చకు వచ్చాయి. ఎన్డీయే నాయకునిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసిన వేడుకకు బంగ్లాప్రధాని తన ప్రతినిధిబృందంతో హాజరయ్యారు. 76 ఏళ్ల షేక్ హసీనా ఈ ఏడాది జనవరిలోనే ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు.

కొత్తప్రభుత్వం కలిసి పని చేస్తామని రెండు దేశాలమధ్య అభివృద్ధి పరస్పర సహకారం మరింత పటిష్టంచేసుకునే విధంగా భారత్ బంగ్లా స్నేహబంధం కొనసాగుతుందని ఆదేశ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్ వెల్లడించారు. ప్రమాణస్వీకారం తర్వాత ప్రధాని మోడీని తమ దేశానికి రావాలని హసీనా ఆహ్వానించారు. అం తకుముందు భారతరత్న పురస్కార గ్రహీత పార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కె అద్వానిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

# మోడీ కేబినెట్‌లోనే కొనసాగుతా

## నాపై అసత్యప్రచారం జరిగింది: ఎంపి సురేష్‌గోపి




**తిరువనంతపురం, జూన్ 10:** ప్రధాని మోడీ కేబినెట్‌లో సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన కేరళ త్రిశూర్ ఎంపి సురేష్‌గోపి తాను మంత్రి పదవిని వీడాలని ఎక్కడా ప్రకటించలేదని, కనీసం ఆలోచన కూడా లేదని తనపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని స్పష్టం చేసారు. ముందు రోజు మోడీ కేబినెట్‌లో సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. కేరళ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకే తనను కేబినెట్‌లోకి తీసుకుని మోడీజీ గౌరవించారని ఆయన అన్నారు. తాను ఎక్కువగా చలన చిత్రాలు నటించాల్సి ఉందని, అందువల్ల ఈ మంత్రిపదవినుంచి వైదొలిగి చలనచిత్రాల షూటింగ్‌లో ఎక్కువ పాల్గొనదలిచినట్లు వార్తలు వెలువడ్డాయి. తాను కేబినెట్‌నుంచి రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఫేస్‌బుక్ పోస్టులో ప్రధానిమోడీతో తానున్న ఫోటోను ఆయన జతచేసారు. ప్రధాని మోడీజీ నాయకత్వంలో కేరళ అభ్యున్నతికి మరింత కృషిచేస్తానన్నారు. అంతకుముందు కేరళ కాంగ్రెస్‌యూనిట్ ఎక్స్ ఖాతాలో గోపిపై వచ్చిన వార్తలను పోస్టుచేసింది. తన చలన చిత్రాల కమిట్‌మెంట్స్‌పై సురేష్‌గోపి మాట్లాడినట్లు తానేమీ డిమాండ్‌చేయలేదని, నేను వారికి చెప్పానని, నేను ఇదికోరుకోవడంలేదని, తనను వెంటనే రిలీవ్‌చేస్తే మంచిదని చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. త్రిశూర్‌ఎంపిగా అక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేదని, తాను చలనచిత్రాల్లో కూడా పనిచేసానతనని చెప్పారు. కేరళలో ఎయిమ్స్ స్థాపనకు కృషిచేస్తానని, ఇతర మంత్రులతోకలిసి ఎంపిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు. సహాయ మంత్రిపదవి ఇచ్చిన తనను కించపరిచారని భావిస్తున్నట్లు వచ్చిన వార్తలపై కేరళ బిజెపి చీఫ్ సురేంద్రన్‌కూడా స్పందించారు. ఇవన్నీ బోగస్ వార్తలని అన్నారు. వీటిపై కాంగ్రెస్ తన పోస్టులో త్రిశూర్‌ఎంపి ముందు తనకు ఏదికావాలో నిర్ణయించుకోమని బిజెపి వివరణ కోరడం మంచిదని, ఎంపి కావాలా లేక చలనచిత్రాలు కావాలా అన్నది తేల్చాలని రాజ్యాంగం, దేవునిపై ప్రమాణంచేసి స్పష్టంచేయాలని డిమాండ్ చేసింది.

# సిక్కిం ముఖ్యమంత్రిగా తమాంగ్ ప్రమాణస్వీకారం



**గ్యాంగ్‌టెక్, జూన్ 10:** సిక్కిం రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ సోమవారంప్రమాణం చేసారు. రాజధాని గాంగ్‌టక్‌లోని పల్జోర్ స్టేడియంలోజరిగిన కార్యక్రమంలో తమాంగ్‌చేత రాష్ట్ర గవర్నర్ లక్ష్మణప్రసాద్ ఆచార్య ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. దీనితో తమాంగ్ వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసినట్లయింది. గత ఏప్రిల్ 19వ తేదీ 32 స్థానాలున్న సిక్కిం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ప్రేమ్‌సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చా ఏకంగా 31 స్థానాలు కైవసంచేసుకుంది. రాష్ట్రాన్ని గత 25 ఏళ్లుగా సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్ ఎస్డీఎఫ్ పాలిస్తూ వచ్చింది. కానీ 2019 ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క సీటుకు పరిమితం కాగా సిక్కిం క్రాంతికారి మోర్చా పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో రాష్ట్ర సీఎంగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా జరిగిన ఎన్నికల్లోసైతం సిక్కిం ఓటర్లు తమాంగ్ పార్టీకే పట్టం కట్టారు. దాంతో ఆయన మళ్లీముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సీఎం ప్రమాణ స్వీకారానికి పార్టీ ఎమ్మెల్యేలతో పాటుపలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆదిత్య ఎల్1తో అందమైన చిత్రాలు



**శ్రీహరికోట (తడ), జూన్ 10 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత ఏడాది ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం సూర్యుని అందమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. ఈ చిత్రాలు విభిన్న రంగులలో కనిపిస్తున్నాయి. పిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. ఈ ఉపగ్రహం భూమి, సూర్యుని మధ్య ఒక కక్ష్యను ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి విభిన్న కోణాలలో సూర్యునిపై పరిశోధన మొదలుపెట్టింది. ప్రస్తుతం ఈ ఉపగ్రహం పంపించిన చిత్రాలలో సూర్యుని ఉపరితలంపైన ఉండే క్రోమో స్పియర్ పొరను విభిన్న కోణాల నుంచి చిత్రీకరించింది. ఇస్రో ఎక్స్‌లో విడుదల చేసిన ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.

# రేపు రాయ్‌బరేలీకి రాహుల్, ప్రియాంక గాంధీ

**అమేథీ, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి కాంగ్రెస్ పార్టీ గట్టిపోటీ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాల్లో విజయం సాధించింది. ఇక మహారాష్ట్రలోని సంగ్లి నుంచి గెలుపొందిన విశాల్ పాటిల్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో తీర్థం పెచుకున్నారు. దీంతో లోక్‌సభ ఆ పార్టీ సభ్యుల సంఖ్య 100కి చేరింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా దక్కింది. ఈ నేపథ్యంలో సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టాలంటూ పార్టీలో డిమాండ్ రోజు రోజుకు తీవ్రమవుతున్నది. ఇక ఈ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ తొలుత కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా రెండోసారి బరిలో నిలిచారు. అనంతరం రాయ్‌బరేలి నుంచి సైతం ఆయన పోటీ చేశారు. ఈ రెండు స్థానాల్లో రాహుల్ భారీ ఆధిక్యతతో గెలుపొందారు. ఈ నేప థ్యంలో రాయ్‌బరేలీ ఓటర్లకు గాంధీ కుటుంబం కృతజ్ఞతలు తెలపాలని నిర్ణయించింది. అం దుకోసం జూన్ 11న రాయ్‌బరేలీలోని భూమౌ అతిథిగృహంలో ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ నియోజకవర్గ ఓటర్లకు కృతజ'తలు తెలియచేయనున్నారు. ఈ కార్యక్రమంలో అమేథీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెఎల్.శర్మ సైతం పాల్గొననున్నారు. ఈ మేరకు అమేథీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాలు వెల్లడించారు. అయితే ఈ కృతజ్ఞతలు మొదట అమేథీ ప్రజలకు చెప్పాలని రాహుల్, ప్రియాంక గాంధీలు భావించారని, కానీ ఆ తర్వాత ఈ కార్యక్రమం రాయ్‌బరేలీకి మారిందని ప్రదీప్ వివరించారు. అమేథీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కెఎల్‌శర్మను గాంధీ కుటుంబం బరిలోకి దింపింది. ఆయన తన ప్రత్యర్థి బిజెపి నాయకురాలు స్మృతి ఇరానీపై గెలుపొందారు.

అమేథీ సైతం గాంధీ కుటుంబానికి మరో కంచుకోట అన్న విషయం విదితమే. గత ఎన్నికల్లో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓటమి చవిచూశారు.

# దాయాదుల పోరులో భారత్‌దే ఆధిక్యత




## ఇప్పటి వరకూ పాక్‌తో 8 సార్లు ఢీ
## 6 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం
## ఒకే ఒక్కసారి పాక్ గెలుపు
## డ్రాగా మరొక మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో దాయాదుల పోరులో భారత్‌దే పైచేయిగా అవుతూ వస్తోంది. చిరకాల శత్రువు పాకిస్థాన్‌ను టీమిండియా మట్టి కరిపిస్తోంది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్, 9వ ఎడిషన్‌లో భాగంగా న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం పాక్‌తో జరిగిన ఉత్కంఠ సమరంలో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. వరుణుడు ఆటంకాల నడుమ ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో భారత్ చేసింది 119 పరుగులే. బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్ అయినా సరే ఈ మాత్రం స్కోరును కాపాడుకోవడం కష్టంగానే అనిపించింది. 120 పరుగుల స్వల్ప ఛేదనతో బరిలోకి దిగిన పాక్‌కు లక్ష్యం ఎదురుగా కనిపిస్తుండగా నెమ్మదిగా అడుగులు వేసింది. 12 ఓవర్లు ముగిసే సరికి బంతికో పరుగు చొప్పున 72 పరుగులు వచ్చేశాయి. మిగిలిన 48 బంతుల్లో, చేతిలో 8 వికెట్లు ఉండగా, చేయాల్సింది 48 పరుగులే. కానీ అప్పుడే ఒక్కసారిగా మ్యాచ్ మలుపు తిరిగింది. పాండ్యా, బూమ్రా బౌలింగ్ దెబ్బకు పాక్ పరుగు తీయడమే గగనంగా మారిపోయింది. ఒక్కో పరుగు కోసం శ్రమించిన పాక్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోయింది. అద్భుతమైన ఆటతో ఒత్తిడి పెంచిన భారత్ చివరి వరకూ దానిని కొనసాగించింది. ఫలితంగా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. దీంతో ఇప్పటి వరకూ పాక్‌తో జరిగిన పోరులో టీమిండియా ఏకంగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించినట్లయింది. కాగా టీ 20 ప్రపంచ కప్ ప్రారంభమైన 2007 నుండి ప్రస్తుత 2024 టోర్నీ వరకూ మొత్తం 9 ఎడిషన్లు జరిగాయి. ఇందులో భారత్, పాక్ జట్లు 8 సార్లు తలపడ్డాయి. పాకిస్థాన్ కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒక మ్యాచ్ డ్రా ముగిసింది. ప్రారంభ టి20 వరల్డ్ కప్-2007లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ డ్రా అవ్వగా, ఇందులో బాల్‌ఔవుట్‌తో 3-0తో ఇండియా గెలిపింది. తొలి టీ ప్రపంచ కప్6-2007లో భారత్ పాకిస్థాన్‌తో రెండు సార్లు తలపడింది. మొదటి మ్యాచ్ టై అయింది. బౌల్ ఔట్ ద్వారా భారతన మ్యాచ్‌ను గెలుచుకుంది. తర్వాత ఫైనల్స్‌లో పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల తేడాతే విజయం సాధించి తొలిసారి వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలిచింది. అలాగే 2012లో శ్రీలంకలో జరిగిన టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ సూపర్ 8 స్టేజ్‌లో పాకిస్తాన్‌ను ఢీ కొట్టింది. ఇందులో టిమిండియా 8 వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. 2014లో జరిగిన వరల్డ్ కప్ టోర్నీలో సూపర్ 8లో భారత్, పాక్ మధ్య పోరు జరిగింది. మరో సారి పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో టీమిండియా ఈజీ విక్టరీ అందుకుంది. 2016లో టి20 ప్రపంచ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇంచ్చింది. గ్రూప్ స్టేజ్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో పాక్, భారత్ పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో మరోసారి ఇండియా ఆధిపత్యం ప్రదర్శించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2021 వరల్డ్ కప్‌లో ఎట్టకేలకు మొదటి సారిగా పాకిస్థాన్ భారత్‌పై గెలుపొందింది. బాబర్ అజామ్ కెప్టెన్సీలోని పాక్ జట్టు ఇండియాపై 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఇక టి20 వరల్డ్ కప్-2022లో భారత్, పాక్ మధ్య ఉత్కంఠ పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 159 పరుగులు చేసింది. ఛేజింగ్‌కి దిగిన భారత్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే కోహ్లీ, పాండ్యా పార్టనర్‌షిప్ భారత్‌ను తిరిగి ఆటలోకి తీసుకువచ్చింది. 18 బంతుల్లో 48 పరుగులు చేయాల్సి ఉండగా, చివరిబాల్‌కు సిక్స్‌కొట్టిన కోహ్లీ టీమిండియాకు ఘన విజయం అందించాడు.



## ఛాంపియన్‌షిప్ సాధించిన
# తొలి భారతీయ ఫైటర్‌గా పూజా

**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ పూజా తోమర్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన తొలి భారతీయ ఫైటర్‌గా సరికొత్త రికార్డు సాధించింది. అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఎఎఫ్‌సి)లో బౌట్ గెలిచి చరిత్ర సృష్టించింది. లూయిస్‌విల్లే వేదికగా జరిగిన ఈ గేమ్‌లో బ్రెజిల్ ఫైటర్ రేయాన్నే అమండా డోస్ శాంటోస్‌ను 30-27, 27-30, 29-28 తేడాతో ఓడించి పూజా విజేతగా నిలిచింది. తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై పూజా పైచేయి సాధించగా, రెండో రౌండ్‌లో మాత్రం అమండా డోస్ శాంటోస్ అద్భుతమైన కమ్ బ్యాక్ ఇచ్చింది. ఇక ఫలితాన్ని తేల్చే మూడో రౌండ్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. అయితే ఫైనల్ బెల్ మ్రోగే సమయానికి పూజా వరుస కిక్‌లతో అమండా డోస్ శాంటోస్‌ను వెనక్కి నెట్టింది.

కాగా 28 ఏళ్ల పూజా ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్ లోని బుధానా గ్రామంలో జన్మించింది. పూజా వుషు (చైనీస్ యుద్ధ కళ)తో తన పోరాట క్రీడా ప్రయాణాన్ని పూజా తోమర్ ప్రారంభించింది. వుషుగేమ్‌లో పూజ పలు జాతీయ టైటిళ్లను సొంతంచేసుకుంది. ఆ తర్వాత 2012లో సూపర్ ఫైట్ లీగ్‌తో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎంట్రీ ఇచ్చింది.

# నార్వే చెస్ టోర్నీ విజేత కారల్ సన్
## మూడో స్థానంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద




**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నీల భారత్ టీనేజ్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద మూడో స్థానంలో నిలిచాడు. నార్వేలోని స్టావెంజర్‌లో జరిగిన నార్వే చెస్ టోర్నీలో ఆఖరిదైన 10వ రౌండ్‌లో అమెరికా గ్రాండ్ మాస్టర్ హికరు నకమురాతో క్లాసికల్ గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రాగా ముగించాడు. అయితే ఆర్మ్‌గెడాన్‌లో నకమురాపై ప్రజ్ఞానంద గెలిచాడు. మొత్తం 14.5 పాయింట్లతో ప్రజ్ఞానంద తృతీయ స్థానం దక్కించుకున్నాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సన్ 17.5 పాయింట్లతో విజేతగా నిలిచాడు. అలాగే నకమురా 15.5 పాయింట్లలో రెండో స్థానం సంపాదించుకున్నాడు. కాగా మహిళల విభాగంలో భారత్ స్టార్లు వైశాలి 12.5 పాయిట్లు, కోనేరు హంపి 10 పాయింట్లతో వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. 19 పాయింట్లతో చైనా గ్రాండ్ మాస్టర్ జు వెన్ టైటిల్‌ను అందుకుంది.

## వరల్డ్ పారా అథ్లెట్‌లో సౌరభ్‌కు రెండు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలో భారత్‌కు రెండు స్వర్ణాలు లభించాయి. భారత్ యువ పారా అథ్లెట్ సౌరభ్ శర్మ సత్తా చాటి ప్రత్యర్థుల్లో దడ పుట్టించాడు. స్విట్జర్లాండ్‌లోని నోట్విల్ వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలోని టీ 12 విభాగం (దృష్టి లోపం)లో 155 మీటర్లు, 5000 మీటర్ల రేసులలో పసిడి పరుగులు తీశాడు. స్వర్ణ పతకాన్ని ముద్దాలన్న పట్టుదల, కసితో ఉన్న ఈ అథ్లెట్ అలవోకగా ఈ రెండు రేసుల్లో విజయం సాధించి బంగారు పతకాలు సాధించాడు.

# ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ విజేత అలోక్‌రాజ్



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్ చేరిన తొలిసారే స్పెయిన్ స్టార్ అలోక్‌రాజ్ ఛాంపియన్‌గా రికార్డు సాధించాడు. ఆద్యంతం పట్టుదల కోల్పోకుండా ఆడిన స్పెయిన్ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్‌కరాజ్ కెరీర్‌లో మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను దగ్గించుకున్నాడు. పారిస్‌లో ముగిసిన టెన్నిస్ సీజన్ రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 21ఏళ్ల అల్‌కరాజ్ చాంపియన్‌గా అవతరిం చాడు. 4 గంటల 19 నిముషాల పాటు జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంక్ అల్‌కరాజ్ 6-3, 2-6, 5-7, 6-1, 6-2తో ప్రపంచ నాలుగోర్యాంకర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై విజయం సాధించాడు. విజేతగా నిలిచిన అల్‌కరాజ్‌కు 24 లక్షల యూరోలు (21 కోట్ల 71 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్‌లోచేరిన ఇద్దరు స్టార్ ఆటగాళ్ల మధ్య జరిగిన సమరం హోరాహోరీగా సాగింది. తొలి సెట్‌లో అలకరాజ్ పై చేయి సాధించగా, రెండో సెట్‌లో జ్వెరెవ్ పుంజుకున్నాడు మూడో సెట్‌లో ఒక దశలో జ్వెరెవ్ 2-5తో వెనుబడ్డాడు. అయితే జ్వెరెవ్ సంయమనం కోల్పోకుండా ఆడి వరుసగా ఐదు గేమ్‌లు గెలిసి సెట్‌ను 7-5తో సొంతం చేసుకుని టైటిల్ దిశగా అడుగులు వేశాడు. నిర్ణాయక ఐదో సెట్‌లోనూ అల్‌కరాజ్ తన జోరు కొనసాగించాడు. రెండు సార్లు జ్వెరెవ్ సర్వీస్‌ను బ్రేక్‌చేసి తనసర్వీస్‌లను నిలబెట్టుకొని ఈ స్పెయిన్ స్టార్‌నచివరకు విజయకేతనం ఎగురవేశాడు.

# ఉద్యోగులకు స్టార్టప్‌లు బెస్ట్

**ముంబై, జూన్ 10:** పలు దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు గత మూడేళ్లుగా ఉద్యోగులకు లేఆఫ్స్ చెబుతున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా సిబ్బంది సంఖ్యలో కోతలు విధిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. గతంలో కరోనా వల్ల ఇబ్బందులు తలెత్తి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అయినా సరే అదే పంథాను అనుసరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రెషర్స్‌కు ఉద్యోగాలు అందని ద్రాక్షగా మారాయి. కానీ విచిత్రంగా దిగ్గజ కంపెనీలకు ప్రస్తుతం స్టార్టప్స్ రిప్లేస్ చేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన కొత్త వారిని రిక్రూట్ చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఫౌండిట్ సర్వే ప్రకారం గత యేడాది కాలంలో స్టార్టప్‌ల సంఖ్య 37శాతం పెరిగింది. దీంతో ఉద్యోగాల కల్పన కూడా 14శాతం వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు అన్ని స్టార్టప్‌లు సగానికిపైగా ఫ్రెషర్స్‌ని రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఐటి రంగం లోనూ ఫ్రెషర్స్ నియామకాల్లో 23శాతం మేర వృద్ధి కనిపించింది.




ఇక ఎడ్‌టెక్, ఫిన్ టెక్, మీడియా రంగాల్లో నియామకాలు పెరుగుతూ పోతున్నాయి. వీటితో పాటు ఆర్థిక సేవలు, బీమా రంగాల్లోనూ కొన్ని కంపెనీలకు పెద్దపీట వేస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోతిలాల్ ఓస్వాల్ దాదాపు 5వందలమందిని ఇదేవిధంగా క్యాంపస్ నుంచి రిక్రూట్ చేసుకుంది. ఈస్థాయిలో ఫ్రెషర్స్‌కు స్టార్టప్స్ అవకాశాలు కల్పించడానికి కారణాలులేకపోలేదు. అంకుర సంస్థలన్నీ పెద్ద మొత్తంలో వెచ్చించి ఉద్యోగులను నియమించుకునే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం మంచి బూమ్‌లో ఉన్న టెక్నాలజీలకు సంబంధించిన నిపుణుల కోసం భారీగా ప్యాకేజీలు ఆఫర్‌చేయాల్సి ఉంటుంది. కానీ ఫ్రెషర్స్‌కి అంత ఇవ్వాల్సిన అసవరం ఉండదు.

# విప్రో చేతికి భారీ ప్రాజెక్ట్!

**ముంబై, జూన్ 10:** వరుస అనిశ్చితుల వల్ల ఖర్చులు తగ్గించుకునేందుకు పలు దేశాలు మార్గాలను వెతుకుతున్నాయి. దీంతో అవి ఐటి సేవలపై వెచ్చించే మొత్తంలో భారీ క్షీణత ఏర్పడింది. ఈ నిర్ణయం ఐటి కంపెనీల ఆదాయాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే పాశ్చాత్య దేశాల్లోని దిగ్గజ సంస్థలతో పోలిస్తే భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని చెప్పవచ్చు. దేశీయ ఐటి మేజర్ విప్రో అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. వేలాది కోట్ల విలువైన భారీ ప్రాజెక్టును చేజిక్కించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లేఆఫ్స్ కొనసాగుతున్న వేళ, సంస్థ ఉద్యోగులకు ఈ న్యూస్ మంచి భరోసా ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




అమెరికాకు చెందిన ఓ ప్రముఖ కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్ నుంచి ఈ డీల్ చ్చినట్లు విప్రో పేర్కొంది. ఆ సంస్థ ఉత్పత్తుల డెవలప్‌మెంట్‌తో పాటు నిర్వహణ సేవలు కూడా అందించనున్నట్లు చెప్పింది. కాగా ఈ భారీ ఒప్పందం విలువ 4,175 కోట్లు అని వెల్లడించింది. 5 యేళ్ల పాటు సదరు కంపెనీకి తాము సర్వీస్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సంస్థను వేగంగా వృద్ధిపథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విప్రో కొత్త సిఇఒ శ్రీనివాస్ పలియా ఇటీవల ప్రకటించారు. ఇందులో భాగంగా ఇప్పుడు భారీ డీల్ సొంతం చేసుకుంది. ఇది కంపెనీ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# వాణిజ్యం

## ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జూన్ 10:** పన్ను చెల్లింపుదారులందరూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐటిఆర్ అంటే ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. అటువంటి పరిస్థితిలో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చివరి తేదీని ఆదాయపుపన్ను ఫారమ్‌లను విడుదల చేసింది. ఆడిట్ చేయని వారి కోసం ఐటిఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ 31 జులై 2024. గడువు తేదీకి ముందు అంటే 31 జులై 2024లోపు రిటర్న్‌ను ఫైల్ చేస్తే, మీరు చాలా ప్రయోజనాలను పొందుతారు. మొదటి ప్రయోజనం ఏమిటంటే మీరు దీనికి ఎటువంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. మీరు సాధారణంగా టిడిఎస్‌ని కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. మీరు ఆదాయం గురించి పూర్తి




సమాచారాన్ని సమర్పించవచ్చు. కానీ ఏదైనా సమాచారం లేకపోయినప్పటికీ, ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్‌ను సమరించడానికి మీకు డిసెంబర్ 31, 2024 వరకు సమయం ఉంటుంది. ఐటిఆర్ ఫైల్ చేయడానికి అవసరమైన కొన్ని పత్రాలను కలిగి ఉండడం చాలా ముఖ్యం. ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఆదాయ రుజువు అవసరం. డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది అనే పూర్తి వివరాలు మీ దగ్గర ఉండాలి. ఇది కాకుండా, మీరు ఏదైనా బీమా, వైద్య బీమా, గృహ రుణం, పెన్షన్ పథకంలో డిపాజిట్లు, భూమి అమ్మకం, ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయం వంటి ఏవైనా తగ్గింపులను ఎక్కువ చేశారు వంటి మొత్తం సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖలకు సమర్పించడం ముఖ్యం. ఏఐఎస్ అంటే ఆదాయపు పన్ను శాఖ వార్షిక సమాచార ప్రకటన ఉంది. అందులో మీ వద్ద ఉన్న సమాచారం ఆదాయపు పన్ను శాఖ వద్ద కూడా ఉంది. అందుకే క్రాస్ చెక్ చేయడం ముఖ్యం.

# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ!




**న్యూఢిల్లీ, జూన్ 10:** బజాజ్ ఫైనాన్స్ అనుబంధ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఐపిఒ కోసం సెబీకి దరఖాస్తు చేసుకుంది. రూ.7వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఇందులో రూ.4వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజా షేర్లుగా జారీ చేయనుంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన రూ.3వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. అప్పర్ లేయర్ కలిగిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 నాటికి స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవ్వాలని ఆర్‌బిఐ నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బజాజ్ హౌసింగ్ ఐపిఒకు సిద్ధమవుతోం ది. సమీకరించిన నిధులను భవిష్యత్తు మూలధన అవసరాలకు కంపెనీ వెచ్చించనుంది. ఇప్పటికే ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్ ఫైనాన్స్ స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్టయ్యాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఇల్లు, కమర్షియల్ ప్రాపర్టీ ఆస్తుల కొనుగోలు, నిర్మాణానికి ఈ సంస్థ రుణాలను అందిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,731 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించింది. కోటాక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

# ఆర్‌బిఐ నివేదికలో అన్‌క్లెయిమ్ డిపాజిట్స్

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం పెరుగుతోంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు వార్షిక నివేదికలో ఈ సమాచారం అందించింది. భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగింది. 78,213 కోట్లు బ్యాంకుల్లో ఉన్నాయి. ఎవరూ దానిని క్లెయిమ్‌చేయలేదు. మార్చి 2023 వరకు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌లో రూ.62,225 కోట్లు జమ అయ్యాయి. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.32,934 కోట్లుగా ఉన్నాయి. కానీ దానితో పోలిస్తే 2023 మార్చి చివరి నాటికి ఈ మొత్తం రూ.42,272 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో 28శాతం వృద్ధి నమోదైంది. ఈ సారి ఆర్‌బిఐ వార్షిక నివేదికలో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరుకుంది. అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్లు అంటే వివిధ బ్యాంకులు వార్షిక ప్రాతిపదికన ఖాతాలను సమీక్షిస్తాయి. ఏ బ్యాంకు ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు లేవు. గత 10 సంవత్సరాల్లో ఏ డిపాజిటర్ కూడా ఏదైనా ఫండ్‌ను డిపాజిట్ చేయనట్లైతే లేదా ఏదైనా ఖాతా నుంచి ఏదైనా మొత్తాన్ని విత్‌డ్రా చేయకపోతే, ఈ కాలంలో ఖాతాలో ఉన్న మొత్తాన్ని అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇది కాకుండా, బ్యాంకులు ఈ మొత్తానికి సంబంధించి కస్టమర్లను సంప్రదించడానికి కూడా ప్రయత్నిస్తాయి. క్లెయిమ్ చేయని ఖాతాలను బ్యాంకులు ఆర్‌బిఐకి నివేదిస్తాయి. ఈ మొత్తం అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కు జమ చేయబడుతుంది. మీమొత్తం బ్యాంకులో క్లెయిమ్ చేయకుండా పడి ఉంటే, మీరు ఆర్‌బిఐ యుడిజిఎఎం పోర్టల్ దారా క్లెయిమ్ చేయవచ్చు. ఈ పోర్టల్‌కి వెళ్లి డిపాజిట్ చేసిన మొత్తాన్ని సులభంగా క్లెయిమ్ చేసుకోవచ్చు. యుడిజిఎఎం పోర్టల్‌లో మీ రిజిస్ట్రేషన్ తర్వాత, మీరు లాగిన చేయడం ద్వారా క్లెయిమ్ చేయని మొత్తాన్ని తనిఖీ చేయవచ్చు. మీరు క్లెయిమ్‌ను కూడా ఫైల్ చేయవచ్చు. లేదా సంబంధిత బ్యాంక్‌ని సంప్రదించవచ్చు.




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కీలక నిర్ణయం..

**ముంబై, జూన్ 10:** ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి తన కస్టమర్లకు సేవలందిస్తోంది. తాజాగా ఇటీవల ఓ కీలక ప్రకటన చేసింది. దీని వల్ల ఎంతో మంది ప్రభావితం కానున్నారు. తనకు కొంత మార్జిన్ తగ్గినా వినియోగదారులకు బెనిఫిట్ అందించాలని చూస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారికి ఈ న్యూస్ ఊరటనిస్తుంది. ఎందుకంటే కొత్తగా రుణాలు తీసుకుంటున్న, ఇప్పటికే లోన్ పొందిన వారిపై కొంత భారాన్ని తగ్గించాలని బ్యాంకు భావిస్తోంది. రుణాలపై వడ్డీరేట్లను సవరించాలని చూస్తోంది. ఎంసిఎల్ఆర్ దిగిరావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఎంసిఎల్ఆర్ రేట్లు 8.95శాతం నుంచి 9.5శాతం మధ్య కొనసాగుతున్నాయి. అయితే రెండేళ్ల కాలానికి లెండింగ్ రేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. కాగా ఇతర రుణ రేట్లు మాత్రం యధాతథంగా కొనసాగుతాయని పేర్కొంది. బ్యాంకులు ఎంసిఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీకి రుణావుల ఇవ్వవు. కాబట్టి దాన్ని కనీస వడ్డీ రేటుగా భావించవచ్చు. హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాలు పొందిన వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భారీ మొత్తంలో చెల్లించాల్సిన ఇఎంఐ భారం కొంత తగ్గుతుంది. తద్వారా అదికాస్తా తొందరగా పూర్తి అవుతుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.